
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
5-4-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 64 పేజీలు : 10+4 వెల : 6.50



పెళ్లికానుకలో హోమ్‌థియేటర్ బాంబు..
వరుడు సహా ఇద్దరు మృతి
5లో


ఇంగ్లీషు మాట్లాడితే
రూ.89 లక్షల జరిమానా!

# ఉద్యోగాలు పోతాయ్



## టెన్త్ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే సిబ్బందికి మంత్రి సబిత తీవ్ర హెచ్చరిక

### ప్రశ్నపత్రాలు లీక్ కాలేదు..

### విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనపడొద్దు

### మరిన్ని గట్టి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణలో అక్రమాలకు పాల్పడే ఉద్యోగులను ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగించనున్నట్లు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎస్ఎస్‌సీ పరీక్షా పత్రాలు లీక్ కాలేదని.. ఈ విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్పీలతో మంత్రి మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన, పోలీసు శాఖ ఐజీలు షాన్‌వాజ్ కాసీం, చంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు. పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. పరీక్షల విషయంలో తమ స్వార్థ ప్రయోజనాలకై విద్యార్థుల భవష్యత్‌తో ఆడుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఇంకా మిగిలిన 4పరీక్షల నిర్వహణలో మరింత కఠిన చర్యలు చేపట్టాలని కలెక్టర్లు, ఎస్పీలను మంత్రి ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో దాదాపు55వేల మందిసిబ్బంది, అధికారులు పాల్గొం టున్నారని ఎట్టిపరిస్థితుల్లోనూ సెల్‌ఫోన్‌లు,ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించ వద్దని.. విధి నిర్వ హణలో ఉన్న అధికారులు, సిబ్బందికి కూడా ఈ నిబంధన వర్తిస్తుందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని..ఈ విషయంలో ఏవిధమైన అపోహలు, అనుమానాలకు తావేలేదన్నారు. పరీక్షా పేపర్ల రవాణా విషయం మరింత భద్రతా చర్యలు

≫2



బండి సంజయ్

# అరెస్టు

### అర్ధరాత్రి కరీంనగర్‌లో అదుపులోకి తీసుకున్న పోలీసులు

### సంజయ్ ఇంటి వద్ద ఉద్రిక్తత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్4:** 10వ తరగతి పరీక్షలకు సంబంధించి వరంగల్ జిల్లాలో హిందీ పేపర్ లీక్ వ్యవహారంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్ట్ అయ్యారు. మంగళవారం రాత్రి పొద్దుపోయాక కరీంనగర్‌లోని జ్యోతి నగర్‌లోని నివాసానికి బండి సంజయ్ రాగానే భారీ ఎత్తున పోలీసులు చేరుకుని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఇంటి వద్ద ఉద్రిక్తత ఏర్పడింది. కార్యకర్తలు, బంధువులు ఆయన అరెస్ట్‌ను అడ్డుకునేందుకు యత్నించారు. మంగళవారం అర్ధరాత్రి సంజయ్ ఇంటికి చేరుకోగానే పోలీసులు అరెస్టుచేసి హైదరాబాద్‌కుతరలించే ప్రయత్నం చేశారు.

14న అంబేద్కర్

# విగ్రహావిష్కరణ

### 125 అడుగుల మహా విగ్రహం ఏర్పాటు

### అనంతరం భారీ బహిరంగసభ

### ముఖ్యఅతిథిగా ప్రకాష్ అంబేద్కర్‌కు ఆహ్వానం

### బౌద్ధభిక్షువులతో సంప్రదాయరీతిలో కార్యక్రమం

### ఏర్పాట్లు సమీక్షించిన ముఖ్యమంత్రి కెసిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్4:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ మహాశయుడు కనబరిచిన దార్శనికతతోనే దళిత గిరిజన బహుజన వర్గాలతో పాటు సకల జనులందరికీ ఆర్థిక,సామాజిక న్యాయం, అన్ని రంగాల్లో సమాన న్యాయం అమల్లోకి వచ్చిందని,ఇందుకోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కొనియాడారు. తన దూరదృష్టితో అనేక చర్చల అనంతరం, ప్రత్యేక రాష్ట్రాల కోసం,ఆర్టికల్ 3ని రాజ్యాంగంలో ప్రత్యేక శ్రద్ధతో రూపొందించి పొందుపరిచారని సిఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాకారం కావడానికి మార్గం సుగమం చేసినం తెలంగాణ బాంధవుడు, అందరివాడు డాక్టర్ బిఆర్ ఆంబేద్కర్ అని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. పక్కనే సచివాలయం,ఎదురుగా తన ఆరాధ్యుడు బుద్ధిని విగ్రహం, మరోదిక్కు త్యాగాలు చేసిన అమరవీరుల స్మారక స్థూపం... వీటి నడుమ శిఖరమంత ఎత్తున నిలిచిన అంబేద్కర్ మహానుభావుడు మనలను నిత్యం చైతన్యపరుస్తూ పాలక వ్యవస్థకు నిత్య స్ఫూర్తివంతమైన దారి చూపుతాడని సిఎం తెలిపారు. 125 అడుగుల ఎత్తులో నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహా విగ్రహాన్ని,శోభాయమానంగా.. తెలంగాణసమాజంతో పాటు యావత్ దేశ ప్రజలు సంబురపడేలా గొప్పగా ఆవిష్కరించుకుందామని సిఎం కెసిఆర్ అన్నారు. దేశం గర్వించదగ్గ స్థాయిలో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటున్న సందర్భంలో ఆవిష్కరణ సభ కూడా అంతే ఉన్నత స్థాయిలో అంబేద్కర్ ఔన్నత్యాన్ని మరింతగొప్పగా ప్రపంచానికి చాటి చెప్పేలా ఉండాలని సిఎం కెసిఆర్ మంత్రులకు, అధికారులకు స్పష్టం చేశారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ పుట్టినరోజు సందర్భంగా జరుపతలపెట్టిన

≫2



మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన భూటాన్ రాజు వాంగ్చుక్

## భారత్-భూటాన్ మధ్య పరస్పర ఆర్థిక సహకారం

### ప్రధాని మోడీతో వాంగ్చుక్ భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** భారత్‌లోరెండురోజుల పర్యటనకు వచ్చిన భూటాన్‌రాజు జిగ్మేఖేసర్ నాంగ్యాల్ వాంగ్చుక్ ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చలుజరిపారు. విభిన్న రంగాల్లో ఆర్థిక పరస్పర సహకారం కూడా పెంపొందించుకునేందుకు ఈ భేటీలో చర్చలుజరిగాయి. థింపుప్రాంతంలో చైనా తన పరిధిని విస్తరించుకోవడంపై భారత్ ఆందోళన వ్యక్తంచేసిన నేపథ్యంలో భూటాన్‌రాజు రెండురోజుల భారత్‌పర్యటన ఇపుడు ప్రాధాన్యతను సంతరించుకుంది. లోటే త్సేరింగ్ ఇటీవల డోక్లామ్ ట్రైజంక్షన్‌పై చేసిన వ్యాఖ్యలు కొంత వివాదాస్పదంగా మారినసంగతి తెలిసిందే.

≫2

# కమలాపూర్‌లో హిందీ పేపర్ ఔట్

### విద్యార్థితో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు

### మైనర్ బాలుడు కీలకపాత్ర

### 9.45 గంటలకు బయటకు వచ్చిన పేపర్

### మాజీ విలేకరి కుట్రతో వ్యవహారించాడు: సిపి రంగనాథ్

### బండి సంజయ్‌కి కూడా పేపర్ పోస్ట్ చేశారు



మంగళవారం వరంగల్‌లో మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న సిపి రంగనాథ్

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్:** పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మొదటి రోజు తెలుగు పేపర్ వికారాబాద్ జిల్లాలో బయటపడగా తాజాగా వరంగల్ జిల్లాలో హిందీ పేపర్ పరీక్ష ప్రారంభమైన వెంటనే వాట్సప్ గ్రూప్‌లలో దర్శనం ఇచ్చింది. ముందుగా పేపర్ బయటకు రాలేదని అధికారులు పేర్కొన్నప్పటికీ పోలీసుల దర్యాప్తులో అనేక విషయాలు వెలుగు చూశాయి. అయితే పరీక్ష నిర్వహించేందుకు ముందే పేపర్ బయటకు వస్తే లీకేజీ అంటారని, పరీక్ష ప్రారంభమైన తరువాత విద్యార్థుల్లో పరీక్షాగదుల్లో పరీక్షలు రాస్తున్న సమయంలో బయటకు వస్తే దానిని కాపీయింగ్ అంటారని అధికారులతో పాటు వరంగల్ పోలీసు కమిషనర్ ఎ.వి.రంగనాథ్ వివరణ ఇచ్చారు.ఈ వ్యవహారంలో మైనర్ బాలుడు, విదార్థితో పాటు మాజీ విలేఖరిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. వీరిపై సెక్షన్ 5 ప్రకారం కేసులు నమోదు చేసినట్లు సిపి తెలిపారు. పేపర్ బయటకు రావడానికి ప్రధాన కారకుడిగా ఉన్న మైనర్ బాలుడిని జువెనల్ హోంలో ప్రవేశపెడతామని ఆయన వివరించారు. కాగా విద్యాశాఖ కూడా ఈ ఘటనపై సీరియస్‌గానే స్పందించింది. పేపర్ బయటకు రావడానికి సహకరించిన విద్యార్థిని ఐదు సంవత్సరాల పాటు పదవ తరగతి పరీక్షలు రాయకుండా సస్పెండ్ చేశారు. చీఫ్‌సూపరింటెండెంట్ సబియా మదహత్‌ను సర్వీసు నుంచి తొలగించారు. చీఫ్ సూపరింటెండెంట్ ఎం.శివ ప్రసాద్, డిపార్ట్‌మెంటల్ అధికారి టి.శ్రీధర్‌ను సస్పెండ్ చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా పేపర్ లీకేజీకి సంబంధించిన వివరాలను వరంగల్ సిపీ రంగనాథ్ మీడియా సమావేశంలో వివరించారు. ప్రశ్నపత్రం లీకేజీ వెనుక కుట్రకోణం దాగి ఉందన్న అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా కమలాపూర్

≫7



# ట్రంప్ అరెస్టు

### పోర్న్‌స్టార్‌కు చెల్లింపుల కేసులో చిక్కుకున్న అమెరికా మాజీ అధ్యక్షుడు

### న్యూయార్క్ కోర్టు ఆవరణలోనే అదుపులోనికి తీసుకున్న పోలీసులు

**న్యూయార్క్, ఏప్రిల్ 4:** దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌జేమ్స్‌ట్రంప్ మంగళవారం వ్యూహాత్మకంగా కోర్టులో లొంగిపోయారు. పోర్న్‌స్టార్‌కేసులో లంచం ఇచ్చి ఎన్నికల్లో తనకు ప్రతికూల ప్రచారంలేకుండా చేసుకోవడంతో పాటు 1.30 లక్షల డాలర్లు ఇవ్వడంపై అభియోగాలను ఎదుర్కొన్న ట్రంప్ చివరకు న్యూయార్క్ సిటీకోర్టులో లొంగిపోయారు. ముందు తన నివాసంనుంచి కోర్టువరకూ వచ్చిన ట్రంప్‌ను పోలీసులు అరెస్టుచేసినట్లుప్రకటించారు. ట్రంప్‌టవర్ ఫ్లోరిడానుంచి న్యూయార్క్ సిటీ కోర్టువరకూ పెద్ద ర్యాలీగా వచ్చినట్రంప్ చివరకు కోర్టులో లొంగిపోవడంతో జడ్జి ఆదేశాలమేరకు ట్రంప్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 2016 ఎన్నికల సందర్భంగా ఒక పోర్న్‌స్టార్‌తో లైంగిక వాంఛలు తీర్చుకున్నారని, ఆసందర్భంగా బయటికి పొక్కకుండా ఉండేందుకుగాను 1.30 లక్షల డాలర్లు మధ్యవర్తులద్వారా చెల్లించినట్లు కూడా బయటికి వచ్చింది. ఈ సమాచారం మొత్తం

≫2



మల్యాలలో సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్న దృశ్యం

# మల్యాలలో 'సిట్'

### గ్రూప్స్ ప్రశ్నపత్రాలు లీకేజిపై ఆరా

### పరీక్ష రాసిన అభ్యర్థులను ప్రశ్నిస్తున్న అధికారులు

**మల్యాల (జగిత్యాల జిల్లా), ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం చెలరేగిన టిఎస్‌పిఎస్‌సి గ్రూప్స్ పరీక్ష పత్రాల లీకేజీ ఘటనలో దర్యాప్తు జరుపుతున్న సిట్‌బృందం మంగళవారం మల్యాలకు చేరుకుంది. గ్రూప్స్ పేపర్ల లీకేజీలో ఏ 2 నిందితుడిగా ఉన్న రాజశేఖర్ రెడ్డిగ్రామం కూడా ఇదే మండలంలోని తాటిపల్లి కావడం, మల్యాల మండలంలో గ్రూప్ వన్ పరీక్ష రాసిన వారికి

≫2

# బిఆర్ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు కల్ల



### నేను పిసిసి అధ్యక్షుడిగా ఉన్నంత దాకా కెసిఆర్ పార్టీతో పొత్తు అసాధ్యం

### ఈసారి కాంగ్రెస్‌కు 80 సీట్లు ఖాయం..

### బిఆర్ఎస్‌కు 25 దాటవు: రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్4:** రాష్ట్రంలో కాంగ్రెస్,బిఆర్ఎస్ పొత్తుపై పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను పిసిసి అధ్యక్షుడిగా ఉన్నంత వరకు తెలంగాణలో బిఆర్ఎస్‌తో పొత్తులు ఉండవని తేల్చి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బిఆర్ఎస్‌తో పొత్తు ఉండదని వెల్లడించారు. కెసిఆర్‌ను దరిదాపుల్లోకి కూడా రానిచ్చేది లేదని పార్టీ అధిష్ఠానం స్పష్టంగా చెప్పిందని బిఆర్ఎస్ పార్టీ నేతలతో ఎలాంటి సంప్రదింపులు జరిపినా సహించేది లేదని రాహుల్‌గాంధీ తేల్చి చెప్పారని తెలిపారు. కెసిఆర్‌ది మాఫీయా మోడల్ అని, మాఫియాతో కాంగ్రెస్ ఎప్పటికీ చేతులు కలపదని, అలాంటి విధానాన్ని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకోదని స్పష్టం చేశారు. తెలంగాణలో ధృతరాష్ట్ర కౌగిలికి తాము సిద్ధంగా లేమని స్పష్టం చేశారు.ఈసారి జరిగే ఎన్నికల్లో తెలంగాణలో ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు ఈసారి ప్రజలు 80 సీట్లు కట్టబెడతారని చెప్పారు. ఈసారి కెసిఆర్ పార్టీకి 25 కంటే ఎక్కువ సీట్లు రావని జోస్యం చెప్పారు. అటు బిజెపి సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందన్నారు. బిజెపి,బిఆర్ఎస్, ఎంఐఎం మధ్య ట్రయాంగిల్ లవ్ నడుస్తోందన్నారు.
ఈ క్రమంలోనే బిజెపి-బిఆర్ఎస్‌ల మధ్య సంబంధాలు ఉన్నాయని ఆరోపించిన రేవంత్‌రెడ్డి.... బిజెపి ఇచ్చిన టాస్క్‌నే కెసిఆర్ అమలు చేస్తున్నారన్నారు. కెసిఆర్ కుటుంబ ఆస్తి ఇప్పుడు రూ.లక్ష కోట్లు అయిందని ఆరోపించిన ఆయన... ఈ రెండు పార్టీల మధ్య సంబంధం లేకపోతే కెసిఆర్ ఆస్తులపై ఎందుకు విచారణ చేయట్లేదని ప్రశ్నించారు. కెసిఆర్ అవినీతిపై తానే కనీసం 50 ఫిర్యాదులు చేశానని, ఒక్కదాని మీద కూడా ఇప్పటి వరకు చర్యలు లేవన్నారు. కెసిఆర్ కల్పించిన భ్రమల్లో నుంచి తెలంగాణ ప్రజలు బయటికి వచ్చారని

≫2



లీక్ టీచర్లు బందెప్ప, సమ్మప్ప

# పరిగి జైలుకు ఇద్దరు టీచర్లు

### టెన్త్ పేపరు లీక్ కేసు

**తాండూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** పదవ తరగత ప్రశ్నాపత్రం వాట్సాప్‌లో లీకేజీ వ్యవహారంలో ఇద్దరు ఉపాధ్యాయులను 14 రోజులు రిమాండ్‌కు తరలించినట్లు తాండూరు పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు. వారిని పరిగి జైలుకు తరలించారు. ఇందుకు సంబంధించి సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు

≫2

# అప్పుడు డీజిల్ లేని కెసిఆర్.. ఇప్పుడు విపక్షాలకు ఫైనాన్సా!

### ఇది అక్రమ సంపాదనకు నిదర్శనం

### 8న ప్రధాని పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

### మీడియాతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** ఒకప్పుడు ఉద్యమకారులు డీజిల్ పోయిస్తే తిరిగిన సిఎం కెసిఆర్, ఇప్పుడు విపక్ష పార్టీలకు ఫైనాన్స్ చేసేంత డబ్బు ఎలా సంపాదించారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో అభివృద్ధి పేరుతో తెచ్చిన అప్పుల్లో ఇతర పార్టీలను కొనేందుకు ఫైనాన్స్ చేసేందుకు ఎంతో పోగేశారని ఆయన మండిపడ్డారు. అక్రమంగా దోచుకున్న డబ్బుతో పార్టీలను కొని, నరేంద్రమోడి ప్రభుత్వాన్ని కూలదోయాలని చూస్తున్నారన్నారు. ఉట్టి కేగలేనమ్మ, ఆకాశానికి ఎగురడమేనని ఎద్దేవా

≫2

# వైద్యవిద్యార్థిని ఆత్మహత్య

**హైదరాబాద్ (హయత్‌నగర్), ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** నీది తక్కువ కులం... నీకు ఉన్నత చదువులు అవసరమా అన్న తోటి విద్యార్థినిల మాటలతో మానసిక వేదనకు గురై ఎంబీబీఎస్ విద్యార్థిని భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, మృతురాలి తండ్రి ప్రభాకర్‌రావు కథనం ప్రకారం వివరాలు.. భద్రాద్రి కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన పెనుమాల ప్రభాకర్‌రావు ప్రైవేటు టీచర్‌గా పనిచేస్తున్నాడు. అతని కుమార్తె విద్యా ప్రియాంక(18)నగర శివారు హయత్‌నగర్‌లోని దవావో ఇంటర్నేషనల్ మెడికల్

≫2

# షర్మిల వర్సెస్ తమ్మినేని

### వామపక్షాలు బిఆర్ఎస్ బిటీమ్: షర్మిల

### మా ఆఫీసుకు వచ్చి మమ్మల్నే అంటారా అని తమ్మినేని ఆగ్రహం

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** నిరుద్యోగుల సమస్యలపై ఐక్యంగా పోరాటానికి కలిసి రావాలని కోరడానికి సీపీఎం పార్టీ ఆఫీసుకు వెళ్లిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వామపక్షాలపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక

≫2



మంగళవారం తమ్మినేనితో షర్మిల



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన భూటాన్ రాజు వాంగ్చుక్

# పరస్పర ఆర్థిక సహకారం

హిమాలయ దేశంగా చెపుతున్న భూటాన్ ఇపుడు చైనాకు చేరువ అవుతున్నట్లుగా ఈ వ్యాఖ్యలు ఉన్నాయి. అయితే పైకి మాత్రం సరిహద్దు వివాదంపై తమ వైఖరి మార్చేప్రశ్నేలేదని చెపుతూ వస్తోంది. భూటాన్ రాజు, ప్రధానిమోడీ మధ్య ఇపుడు ద్వైపాక్షిక సంబంధాల పటిష్టతపైనే చర్చలుజరిగాయని విదేశాంగశాఖ వెల్లడించింది. కేంద్ర మంత్రి జైశంకర్ ఢిల్లీ ఎయిర్‌పోర్టులో భూటాన్‌రాజుకు స్వాగతం పలికి తోడ్కొని వెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూటాన్ భారత్‌కు వ్యూహాత్మక మిత్రదేశమని రక్షణ, భద్రత సంబంధాల్లో రెండుదేశాలమధ్య మరింతశక్తివంతమైన సహకారం కొనసాగుతోందని, గడచిన కొన్నేళ్లలో రెండుదేశాలు ఈదిశగానే పనిచేస్తున్నట్లు తెలిపారు. 2017లో డోక్లాం ట్రైజంక్షన్‌లో 73 రోజులపాటు జరిగిన సైనిక ప్రతిష్టంభనే ఇందుకు కారణంగా తెలుస్తోంది. డోక్లాం పీఠభూమి భారత్‌కు ఇపుడు చైనా ప్రవేశించకుండా అడ్డుపడటం అత్యంత కీలకమైన అంశంగా భావిస్తోంది. భూటాన్‌ప్రాదేశిక ప్రాంతంలో చైనా రోడ్డు నిర్మాణానికి ప్రయత్నించింది. 2017లో ఇందుకోసమే డోక్లాం ట్రైజంక్షన్‌లో రెండుదేశా లసైనిక స్థావరాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భద్రతాపరంగా ఈ రోడ్డు ఎంతో ముప్పు తెస్తుందనిభారత్ ఇప్పటికే తమ అభ్యంతరాన్ని వ్యక్తంచేసింది. 2021లో భూటాన్‌చైనా మూడంచెల సంప్రదింపులతో ఒక ఒప్పందానికి వచ్చింది. సుదీర్ఘకాలంగా ఉన్న తమ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోవాలనినిర్ణయించింది.

# పరిగి జైలుకు ఇద్దరు టీచర్లు

పట్టణంలోని ప్రభుత్వ నెం.1 పాఠశాలలో సోమవారం పతవ తరగతి తెలుగు ప్రశ్నాపత్రం వాట్సాప్‌లో ఫోటోలు తీసి పెట్టారని అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బందెప్ప, చెంగోల్ జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఎన్ సమ్మప్పలపై తాండూరు మండల విద్యాధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సెక్షన్ 409 ఐపిసి, సెక్షన్ 5/10 తెలంగాణ పబ్లిక్ ఎగ్జామినేషన్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో ఉపాధ్యాయులు బందెప్ప, సమ్మప్ప ఇద్దరు స్నేహితులు కావడంతో 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో వారికి తెలిసిన విద్యార్థులకు ప్రశ్నాపత్రంలోని జవాబులను చిట్టీల రూపంలో అందించాలనే ఉద్దేశంతో సమ్మప్పకు ఇన్విజిలేషన్ లేకపోవడంతో తన స్నేహితుడు నెం1 పాఠశాలలో పరీక్ష కేంద్రంలో రిలీవర్‌గా ఉన్న బందెప్ప తన ఫోన్ నుండి గైర్హాజరైన విద్యార్థి ప్రశ్నాపత్రాన్ని ఫోటో తీసి ఉపాధ్యాయుడు సమ్మప్పకు పంపించడం జరిగిందని వివరించారు. అయితే, వాట్సాప్‌లో ప్రశ్నా పత్రాన్ని పంపిస్తున్న బందెప్ప తొందరపాటులో బిగ్‌న్యూస్ గ్రూప్‌లో కూడ షేర్ చేసి వెంటనే డిలీట్ చేశారని, వాట్సాప్ గ్రూప్‌లో రావడంతో పరిశీలించగా బందెప్ప ఫోన్ నుండి ప్రశ్నాపత్రం పేపరు ఫోటోలు వచ్చినట్లు తెలిసిందని తెలిపారు. అయితే, సమ్మప్ప పరీక్ష పేపర్ సంబంధించి ప్రశ్నలకు సంబంధించి సమాధానాలను విజిఎస్ గైడ్‌ను ఉపయోగించి పేపర్లను చింపి పట్టణంలోని విద్య బుక్‌సెంటర్‌అండ్ జిరాక్స్ షాపు నిర్వహిస్తున్న శివ అనే వ్యక్తి వద్ద మైక్రో జిరాక్స్ చేయించుకుంటుండగా నెం1 పాఠశాలలో పేపర్ లీక్ అయ్యిందని వైరల్ కావడంతో సమ్మప్ప అక్కడి నుండి వెళ్లి పోయాడని వివరించారు. శివ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడని, ఉపాధ్యాయులు బందెప్ప, సమ్మప్పలను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపర్చడం జరిగిందని సిఐ వెల్లడించారు.

## మల్యాలలో 'సిట్'

అధిక మార్కులు వచ్చాయని విపక్షాలు విమర్శల దాడులు చేసిన నేపథ్యంలో సిట్ అధికారులు క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేసేందుకు మరో అడుగు ముందుకు వేసినట్లు తెలిసింది. ఇందులో భాగంగానే సిట్ అధికారులు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పరీక్ష రాసిన అభ్యర్థుల డేటా సేకరించేందుకు సిట్ బృందం విచారణ ఆరంభించింది. ఈ మేరకు మల్యాల మండలంలో గ్రూప్ వన్ పరీక్ష రాసిన పలువురు అభ్యర్థులకు ఫోన్ చేసి వారిని పిలిపించుకుని విచారణ చేసినట్లు తెలిసింది. అభ్యర్థులు ఎక్కడ విద్యాభ్యాసం చేసింది, కోచింగ్ సెంటర్, ఫోన్ నంబర్, ఇతర వ్యక్తుల పరిచయాల పై ఆరా తీసినట్లు తెలిసింది. అయితే మండలంలో పలువురు అభ్యర్థులు అధికారులు పిలవగానే వచ్చి వివరణ ఇవ్వగా కొందరు అందుబాటులో లేకుంటే వారిని వీడియో కాల్ ద్వారా ప్రశ్నించినట్లు తెలిసింది. కాగా సిట్ అధికారులు ఇప్పటి వరకు సుమారు 30 మందికి పైగానే అభ్యర్థులను వ్యక్తిగతంగా కలిసి మరికొందరిని పిలిపించి వారి వాంగ్మూలం తీసుకుంటున్నట్లు తెలిసింది. సిట్ అధికారులు మరో రెండు రోజులు విచారణ జరుగుతుందని తెలిసింది. విచారణకు వచ్చిన సిట్ బృందంతో ఇన్స్పెక్టర్ తో పాటు మరో ఇద్దరు ఎస్ఐలు ఉన్నారు.

## షర్మిల వర్సెస్ తమ్మినేని

విధానాలపై పోరాటంలో కలిసి రావాలని తనను ఎప్పుడు వామపక్షాలు కోరలేదని.. తనకు కనీసం ఫోన్ కూడా చేయకుండా తమ పార్టీని బీజేపీకి బీ టీమ్ అని ఎలా అంటారని మండిపడ్డారు. వామపక్షాలే మునుగోడులో బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చి బీఆర్ఎస్‌కు బీ టీమ్‌గా వ్యవహారించాయన్నారు. దీంతో పక్కనే ఉన్న సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పందిస్తూ వైఎస్ షర్మిల రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలపై ఆల్ పార్టీస్ కలిసి కార్యక్రమాలు చేయాలనే దానిపై అభ్యంతరం లేకపోయినప్పటికీ బీజేపీతో కలిసి పని చేయడంపై తమకు అభ్యంతరం ఉందని తెలిపారు. అయితే తాము టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై ఇప్పటికే తమ పార్టీ పరంగా కార్యక్రమాలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అయితే నిరుద్యోగుల సమస్యలపై పోరాటంకు సంబంధించి షర్మిల ప్రతిపాదనలను పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అలాగే వామపక్షాలపై షర్మిల చేసిన వ్యాఖ్యలను తమ్మినేని తీవ్రంగా ఖండించారు. షర్మిల లాగా తాము మాట్లాడలేమని.. తమకు విజ్ఞతఉందని తెలిపారు. మునుగోడులో తాము బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వడంపై బహిరంగగానే ప్రకటించి మద్దతు ఇచ్చామని తెలిపారు. తమ నిర్ణయం సాటుగా తీసుకోలేదని తమ్మినేని స్పష్టం చేశారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:04/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 957285
2nd Prize Rs.7000/- 34293
3rd Prize Rs.3500/-
38598 41607 43146 43220 44443
58607 63926 83766 91999 93209
4th Prize Rs.200/-
4815 4882 5040 5529 6031 6915 7656
7971 8827 9371
5th Prize Rs.100/-
0112 1547 2411 4255 4374 4535 4823
5497 8028 9479
6th Prize Rs.50/-
0001 1750 3164 4821 6339 7571 8996
0064 1774 3165 4886 6638 7572 9166
0245 1952 3179 5002 6699 7647 9264
0353 2115 3285 5188 6709 7708 9276
0358 2224 3322 5310 6761 7804 9283
0731 2496 3680 5413 7013 7836 9377
0816 2550 3759 5769 7025 7967 9419
0887 2709 3889 5860 7085 7988 9755
1107 2910 3933 5877 7209 8004 9869
1210 2940 4122 5935 7311 8100 9932
1324 2945 4357 6030 7334 8113
1549 3066 4532 6108 7457 8500
1664 3137 4562 6151 7484 8567
1708 3157 4588 6212 7508 8755
1747 3159 4797 6229 7540 8816

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 174239
2nd Prize Rs.7000/- 42302
3rd Prize Rs.3500/-
12058 24511 27930 60204 65197
78363 87736 88439 92177 94594
4th Prize Rs.200/-
0695 1702 2751 3813 4698 4875 6407
8473 9283 9706
5th Prize Rs.100/-
0496 1190 2189 2868 6049 6869 7745
8722 8947 9610
6th Prize Rs.50/-
0049 1653 2704 4055 5101 7148 8927
0107 1689 2787 4100 5126 7352 8950
0285 1840 2817 4138 5235 7614 9139
0293 1888 2842 4193 5381 7809 9193
0572 2047 2895 4205 5558 7882 9195
0638 2103 3019 4208 5731 7931 9249
0641 2225 3148 4310 5738 7957 9516
0754 2234 3358 4401 5917 7986 9651
1113 2255 3377 4502 5940 8307 9862
1129 2307 3592 4542 6009 8539 9930
1150 2313 3614 4547 6321 8558
1176 2327 3642 4556 6815 8757
1245 2450 3666 4659 6872 8793
1488 2614 3696 4661 6943 8878
1559 2648 3763 4727 7147 8893

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:04/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 315728
2nd Prize Rs.7000/- 79052
3rd Prize Rs.3500/-
02964 26543 40851 42626 48738
50619 65741 71622 96500 99752
4th Prize Rs.200/-
0092 1560 1733 1967 4638 5246 5310
6094 8201 9012
5th Prize Rs.100/-
1832 2712 3937 4398 4792 4851 5143
8341 9822 9996
6th Prize Rs.50/-
0200 1664 2197 3750 5847 7418 8922
0210 1678 2223 3798 5912 7509 9028
0295 1784 2529 4078 5958 7548 9029
0463 1786 2599 4285 6021 7632 9113
0529 1791 2777 4343 6023 7799 9137
0693 1823 2900 4419 6306 7839 9400
0764 1824 2933 4429 6410 7858 9457
0772 1872 2976 4452 6485 7947 9780
0796 1880 3178 4460 6561 7949 9789
0883 1950 3258 4747 6816 8032 9871
1041 1971 3309 4863 6990 8235
1206 2076 3331 5174 7107 8283
1435 2107 3407 5548 7129 8569
1492 2119 3469 5643 7174 8650
1589 2189 3719 5730 7357 8890

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 243494
2nd Prize Rs.7000/- 34849
3rd Prize Rs.3500/-
03088 25283 28144 32269 48882
61522 68525 70772 73168 73665
4th Prize Rs.200/-
1314 1622 2815 3921 4132 4466 6699
7004 7941 8031
5th Prize Rs.100/-
0334 1910 2563 3892 4249 8371 8589
8846 9111 9908
6th Prize Rs.50/-
0027 1683 3336 4901 6276 7237 8506
0054 1759 3478 4930 6331 7425 8509
0094 2161 3536 4932 6460 7500 8673
0173 2256 3600 5228 6527 7666 9064
0366 2375 3602 5235 6620 7671 9379
0377 2457 3645 5269 6631 7673 9419
0677 2536 3732 5281 6757 7801 9439
0804 2783 3807 5601 6769 8014 9489
0892 2786 3826 5618 6886 8093 9593
0919 2803 3860 5661 7015 8191 9657
0965 2973 4312 5889 7089 8201
1041 3068 4342 5920 7162 8254
1412 3108 4548 6138 7223 8307
1466 3154 4683 6165 7233 8400
1487 3219 4791 6169 7236 8454

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:04/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 426137
2nd Prize Rs.7000/- 22235
3rd Prize Rs.3500/-
03229 07363 10479 13254 51348
51413 54512 73995 76359 77342
4th Prize Rs.200/-
1833 2608 3980 4852 4876 7094 7368
8248 8629 8902
5th Prize Rs.100/-
0722 2033 2059 2559 2715 4258 4348
6624 8843 9600
6th Prize Rs.50/-
0101 1531 3149 4477 5938 7266 8424
0146 1593 3161 4619 6039 7270 8510
0151 1698 3249 4702 6054 7283 8635
0368 1720 3305 4884 6178 7566 8719
0386 1744 3571 4945 6608 7581 8908
0400 1875 3785 5079 6681 7585 8996
0768 2315 3805 5080 6763 7668 9114
0782 2322 3893 5094 6766 7718 9262
0878 2353 3944 5212 6811 7750 9278
0911 2492 3976 5235 6954 7845 9345
0969 2503 4092 5368 6983 7918
0984 2522 4206 5731 7156 8026
1118 2795 4265 5761 7165 8237
1177 2893 4280 5838 7185 8240
1391 2966 4333 5894 7224 8333

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 375874
2nd Prize Rs.7000/- 18453
3rd Prize Rs.3500/-
03367 13718 30013 35137 51013
52027 60942 67749 73089 77126
4th Prize Rs.200/-
0689 0865 1213 4136 5429 5999 6126
6646 9253 9641
5th Prize Rs.100/-
0236 0763 1783 2208 2663 3044 4335
4510 5602 6807
6th Prize Rs.50/-
0131 1624 2954 4528 5761 7408 8829
0138 1822 3090 4613 5782 7423 8865
0151 1923 3118 4674 5820 7495 9196
0505 2005 3157 4801 5917 7595 9367
0527 2032 3230 4840 6099 7607 9490
0571 2050 3465 4901 6128 7704 9506
0584 2052 3526 5050 6164 7754 9647
0734 2068 3586 5095 6202 7916 9708
0885 2093 3847 5110 6585 7946 9984
0918 2106 3902 5153 6769 7957 9990
0953 2384 4002 5269 6987 8002
0976 2532 4150 5280 7236 8120
0993 2580 4157 5303 7263 8169
1094 2645 4390 5518 7278 8408
1124 2652 4507 5718 7336 8413

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:04/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 687369
2nd Prize Rs.7000/- 28928
3rd Prize Rs.3500/-
01101 05739 27683 36245 48135
56819 66113 71635 85579 92589
4th Prize Rs.200/-
0066 0130 2109 3036 3824 4366 4622
5406 8063 8632
5th Prize Rs.100/-
0024 0238 0534 1780 1847 2260 6460
7166 7277 8261
6th Prize Rs.50/-
0033 1604 2364 4165 6094 7081 8644
0075 1618 2390 4171 6161 7379 8850
0099 1727 2412 4194 6179 7461 8955
0106 1730 2999 4278 6295 7732 9196
0120 1953 3146 4581 6301 7745 9409
0290 1975 3160 4645 6372 7943 9521
0842 2055 3175 5112 6458 8002 9594
0856 2107 3194 5247 6595 8091 9616
0892 2118 3333 5275 6715 8214 9620
0920 2126 3507 5491 6718 8337 9834
1267 2167 3539 5681 6720 8406
1334 2174 3682 5743 6803 8517
1367 2189 3686 5879 6991 8570
1379 2282 3851 5933 7004 8602
1508 2326 4007 6066 7011 8628

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 381592
2nd Prize Rs.7000/- 60401
3rd Prize Rs.3500/-
09742 10915 38446 46851 51923
58075 72420 76473 81905 84683
4th Prize Rs.200/-
1019 1563 5189 5876 6705 7169 7561
8276 8713 9794
5th Prize Rs.100/-
0522 2263 3193 4564 4837 5662 5768
9009 9389 9517
6th Prize Rs.50/-
0158 1465 2949 4312 6231 7821 9243
0188 1571 2994 4329 6321 7896 9396
0223 1617 3153 4467 6351 8045 9419
0320 1795 3405 4738 6370 8091 9574
0388 1814 3454 4788 6384 8110 9616
0483 1841 3512 4799 6399 8250 9649
0543 1898 3607 4845 6573 8353 9672
0576 2047 3657 5332 6641 8440 9738
0649 2452 3754 5506 6677 8461 9756
0662 2523 3759 5552 6961 8587 9878
1079 2534 3910 5837 6990 8675
1091 2656 3984 5844 7187 8790
1180 2679 4055 5975 7491 8809
1237 2686 4076 6152 7706 8810
1411 2878 4194 6183 7771 9237

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:04/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 169484
2nd Prize Rs.7000/- 28769
3rd Prize Rs.3500/-
11564 38742 41788 49643 54533
59065 68017 86421 97646 99547
4th Prize Rs.200/-
0079 1957 4179 4453 5409 5820 6101
8230 8629 9110
5th Prize Rs.100/-
0177 2381 2948 2994 5359 5959 6599
8022 9452 9775
6th Prize Rs.50/-
0235 1805 2912 4527 5997 7315 8834
0286 1932 3103 4619 6029 7527 8878
0481 1976 3111 4958 6035 7690 8894
0491 1993 3139 4991 6119 7853 9018
0610 2045 3183 5050 6123 7877 9035
0620 2063 3353 5218 6324 7892 9122
0851 2101 3472 5237 6369 8164 9225
0900 2255 3660 5300 6618 8243 9427
1043 2332 3823 5402 6640 8264 9541
1257 2340 3864 5501 6847 8400 9900
1317 2393 3919 5560 6888 8407
1320 2505 4169 5661 6965 8443
1380 2806 4178 5709 7129 8489
1681 2860 4368 5848 7261 8500
1714 2909 4504 5968 7301 8705

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 465765
2nd Prize Rs.7000/- 32675
3rd Prize Rs.3500/-
04413 09641 34700 39327 40422
43191 46224 54391 69812 91189
4th Prize Rs.200/-
1167 2358 5625 8337 8343 8421 8609
9422 9684 9786
5th Prize Rs.100/-
0545 1893 2312 2785 4178 4287 4312
5784 7296 8108
6th Prize Rs.50/-
0022 1529 2828 5189 6549 8098 9566
0120 1608 2986 5220 6650 8290 9627
0533 1660 2992 5410 6756 8303 9661
0590 1688 3547 5468 6825 8368 9705
0627 1713 3668 5489 7047 8380 9879
0830 1779 3706 5711 7156 8429 9907
0831 1962 3751 5861 7375 8457 9959
0964 1989 3813 5894 7406 8509 9987
0987 2040 3985 5976 7407 8571 9988
1199 2088 4159 6063 7410 8883 9997
1236 2282 4643 6111 7441 8925
1363 2478 4781 6243 7478 8934
1380 2756 4905 6277 7494 8986
1386 2780 4939 6380 7906 9203
1474 2816 5099 6404 8048 9445

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:04/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 598625
2nd Prize Rs.7000/- 21116
3rd Prize Rs.3500/-
13960 18457 27536 33574 42474
57851 69402 75215 81364 95649
4th Prize Rs.200/-
0217 0477 0628 0898 1392 1598 3014
6161 6235 8401
5th Prize Rs.100/-
1742 3158 3461 3830 4099 4373 4538
8229 8501 9640
6th Prize Rs.50/-
0037 1749 3383 4812 6324 7883 9596
0148 1773 3558 5249 6398 7905 9605
0357 1815 3565 5487 6524 7944 9616
0393 2032 3603 5600 6528 8109 9641
0522 2065 3632 5634 6637 8663 9669
0728 2139 3684 5673 6670 8764 9741
0983 2236 3868 5677 6912 8772 9773
1036 2292 3932 5713 7079 9152 9788
1048 2307 3936 5738 7118 9190 9899
1058 2451 4017 5859 7240 9208 9922
1109 2727 4058 6030 7319 9223
1255 2737 4154 6082 7528 9287
1417 2804 4227 6136 7597 9325
1655 2894 4605 6171 7813 9413
1705 3171 4798 6258 7841 9510

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 218151
2nd Prize Rs.7000/- 86794
3rd Prize Rs.3500/-
17568 23857 34523 48382 57681
68358 78976 79633 84681 95755
4th Prize Rs.200/-
0985 1537 1782 2565 4521 4973 5501
5892 6539 7000
5th Prize Rs.100/-
0490 0700 3392 5059 5883 6483 7886
7970 8501 9453
6th Prize Rs.50/-
0227 1752 2554 4706 6609 7491 8934
0346 1778 2655 4972 6634 7494 8936
0497 2042 2678 5169 7006 7707 9119
0597 2069 2682 5174 7040 7876 9156
0604 2107 3055 5265 7076 7896 9539
0631 2115 3067 5272 7118 7969 9786
0654 2155 3133 5522 7214 8185 9845
0686 2204 3234 5748 7224 8387 9919
0900 2397 3326 5786 7253 8448 9946
1010 2400 3340 5863 7301 8555 9977
1122 2414 3494 6020 7308 8563
1348 2481 3684 6169 7330 8703
1349 2497 3762 6216 7409 8762
1427 2498 4398 6481 7451 8865
1492 2511 4475 6515 7467 8903

# విపక్షాలకు ఫైనాన్సా!

చేశారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తనను ప్రతిపక్ష కూటమికి చైర్మన్‌ను చేస్తే ప్రతిపక్ష పార్టీలకు ఫైనాన్స్ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఒక మీడియా ప్రతినిధితో చప్పారని, తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో భూముల పేరుతో కల్వకుంట్ల కుటుంబం కమిషన్లతో అక్రమంగా వేల కోట్ల రూపాయలను సంపాదించిందన్నారు. ఆ డబ్బుతో పార్టీలను నాయకులనుకొనాలని చూస్తుందన్నారు. కల్వకుంట్ల ఎన్నికల ఫైనాన్స్ ఎలా ఉంటుందో హుజురాబాద్, మునుగోడులో ప్రజలు చూశారన్నారు. చాలా మంది ఉద్యమకారులు చెబుతున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోడి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు, సికింద్రాబాద్ నుంచి తిరుపతి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. బీబీనగర్ ఏయిమ్స్‌లో కొత్త భవనానికి శంకుస్థాపన చేస్తారన్నారు.

దాదాపు రూ.11,355 కోట్ల రూపాయల విలువైన పనులకు ఫౌండేషన్ వేస్తారన్నారు. ఎంఎంటిఎస్ 13 కొత్త సర్వీసులను ప్రారంభిస్తారని, సిటీ చుట్టూ ట్రిపుల్‌ఆర్‌ను కూడా తొందరగా పనులు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ పనులు పూర్తిచేయాలన్నారు. కొంత మంది మంత్రులు అంబర్‌పేట ఫ్లైఓవర్, ఉప్పల్ ఎలివేటెడ్ రోడ్డుకు సంబందించి కేంద్రం ఆలస్యం చేస్తుందని అన్నారు. ఇది దురదృష్టకరం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కారణంగనే ఆలస్యం అవుతున్నాయన్నారు. కేంద్ర ప్రాజెక్టులకు సహకరించకుండా ఏ ముఖం పెట్టుకుని మంత్రులు కేంద్రాన్ని విమర్శిస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో సైన్స్‌సిటీ, తెలంగాణలో సైనిక్ స్కూల్, హైదరాబాద్ సింగిత్ స్కూల్, కల్చరల్ సెంటర్, ఈఎస్ఐ ఆసుపత్రి, చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్‌లాంటి ప్రాజెక్టుల ఆలస్యానికి కారణం రాష్ట్ర ప్రభుత్వ సహాయ నిరాకరణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని ఒక్క పెద్దపల్లి జిల్లా మినహా 32 జిల్లాలో అన్ని జాతీయ రహదారులను కనెక్ట్ చేసే రోడ్డును డెవలప్ చేసిందన్నారు. సిఎం కెసిఆర్ ప్రధాని తెలంగాణ పర్యటనలో పాల్గొనాలని కొరుకుంటున్నట్లు తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం సిఎంకు ఆహ్వానం పంపించినట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాలకు రెండు వందే భారత్ రైళ్లు ఇచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. సికింద్రాబాద్, బెంగుళూరు కూడా వందే భారత్ రావాలని కోరుకుంటున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.

# బిఆర్ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు కల్ల

పేర్కొన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తరహాలో కెసిఆర్ నుంచి విముక్తి కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజలు ఒకవైపు వెళ్లాలని అనుకున్నప్పుడు కమ్యూనిస్టులు ఎవరి వైపు ఉంటే ఏముంటుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో దాదాపు అన్ని వ్యవస్థలు కుప్పకూలాయని రేవంత్ ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు అన్ని ప్రశ్న పత్రాలు లీక్ అయ్యాయని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం లేదని కుప్పకూలిందని దుయ్యబట్టారు. 2023 ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి తాను పోటీ చేయాలని భావిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇదే విషయాన్ని పార్టీకి చెప్పానని స్పష్టం చేశారు. 6 నెలల ముందే సీట్లు ప్రకటించాలని కొందరి నుంచి సూచనలు వచ్చాయని, ఆ అంశం పరిశీలనలో ఉందని పేర్కొన్నారు.

**అరెస్టు చేసిన ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నేతలను వెంటనే విడుదల చేయాలి: రేవంత్‌రెడ్డి**

10 తరగతి పేపర్ లీకేజీ నేపథ్యంలో నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్‌లతో పాటు అరెస్టు చేసిన నేతల అరెస్టును టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఖండించారు.

అరెస్టు చేసిన నేతలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ పాలనను గాలికి వదిలేసి రాజకీయ విధ్వంసంలో మునిగి తేలుతున్నారన్నారు. టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీ విచారణ కొనసాగుతుండగానే పదవ తరగతి ప్రశ్నాపత్రాలు కూడా లీకేజీ జరగడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. అటు నిరుద్యోగులు, ఇటు విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు. ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలుపుతున్న వారిపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం దారుణం అన్నారు. వరుసగా పదవి తరగతి పేపర్ లీకు అవుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదన్నారు. ఎస్ఎస్‌సి బోర్డు కార్యాలయం వద్ద నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నేతల అక్రమ అరెస్టు కేసులు బనాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

తక్షణమే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లక్షల మంది విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కెసిఆర్‌కు ఒక్క క్షణం కూడా అధికారంలో కొనసాగే అర్హత లేదన్నారు. రాష్ట్రంలో పరీక్షలు రద్దు చేయడం కాదు, కెసిఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలన్నారు.




మంగళవారం న్యూఢిల్లీలో మహావీర్ జయంతి ఉత్సవాలకు హాజరైన ప్రతినిధులతో కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్

# ఉద్యోగాలు పోతాయ్

చేపట్టాలని కలెక్టర్లు, ఎస్పీలను మంత్రి సబిత ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను పటిష్టంగా అమలు చేయడంతోపాటు జీరాక్స్ షాపులను మూసివేయించాలన్నారు. ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించడంలో కృషి చేసిన అధికారులను మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభినందించారు.

**రాజకీయ లబ్ధికోసమై విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకోవద్దు: మంత్రి సబితా**

10వ తరగత పరీక్షల విషయంలో వాస్తవాలను తెలుసుకోకుండా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేవిధంగా ప్రతిపక్షాలు దుందుడుకుగా వ్యవహారిస్తున్నాయని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకై విద్యార్థినీ విద్యార్థులను పావులుగా ఉపయోగించుకోవడం ప్రతిపక్షాలకు తగదని సూచించారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న కుట్రలో బలికావద్దని విద్యార్థులు, తల్లిదండ్రులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. మొత్తం 6 పరీక్షలలో నేటితో రెండు పరీక్షా పత్రాలు లీక్ అయినట్టు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థులను అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష పార్టీలు రాజకీయ లబ్ధిపొందాలనుకోవడం వారి దివాళాకోరు రాజకీయ విధానాలకు నిదర్శనమన్నారు. ప్రతీ విషయాన్ని రాజకీయం చేసి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడం రాష్ట్రంలోని ప్రతిపక్షాలకు అలవాటుగా మారిందన్నారు. వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారని మంత్రి అన్నారు. పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలను చేపట్టామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.

# 14న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

విగ్రహావిష్కరణ కార్యక్రమం.. అనంతరం నిర్వహించే బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లు తదితర అంశాలపై సిఎంకెసిఆర్ మంగళవారం ప్రగతిభవన్‌లో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం స్థాపించాలని నిర్ణయం తీసుకున్న నాటి నుంచి కలకాలం నిలిచేవిధంగా సాంకేతికంగా, తయారీపరంగా పకడ్బందీ చర్యలు తీసుకోవడానికి కనీసం రెండు సంవత్సరాల సమయం తీసుకున్నదని సిఎం గుర్తు చేసుకున్నారు. రాష్ట్రం నలు మూలల నుంచి విగ్రహావిష్కరణ కోసం వచ్చే అతిథులు, ప్రజల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రులకు, ఉన్నతాధికారులకు సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

**పలు సూచనలు చేసిన సిఎం**

విగ్రహావిష్కరణ జరిగిన తర్వాత, రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా దేశ వ్యాప్తంగా అంబేద్కర్ అభిమానులు సామాజికవేత్తలు సామాన్యులు వారి సందర్శన కోసం వస్తారని ఈ సందర్భంగా నివాళులర్పించేందుకు విగ్రహ ప్రాంగణంలో పలు రకాల పుష్పాలను అందుబాటులో ఉంచాలని సిఎం తెలిపారు. ఎండకాలం కావడంతో నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని, తాగునీళ్లు, మజ్జిగ తదితర ఏర్పాట్లు చేయాలన్నారు.

ఈ ఏర్పాట్లన్నీ మరో నెల రోజులపాటు కొనసాగించాలని మంత్రులను, అధికారులను సిఎం ఆదేశించారు. తాను 4 దశాబ్దాల క్రితమే ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు భారత దేశ దళితుల స్థితిగతులను ప్రపంచంలోని అణగారిన వర్గాలతో పాటు పోల్చుతూ అధ్యయనం చేయాలని తలంపుతో సెంటర్ ఫర్ సబాల్టర్న్ స్టడీస్' అనే అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అంటరానితనం పేరుతో దుర్మార్గమైన రీతిలో వివక్షకు గురవుతున్న దళితుల అభ్యున్నతి కోసం వారితో పాటు అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ మహాశయుడు పడిన శ్రమ కృషి ఆసియా ఖండంలోనే మరొకరు చేయలేదని స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

5-4-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి రేవతి
చతుర్దశి ఉ.08-59; ఉత్తర ఉ.11-06
వర్జ్యం రా.07-59 ల 09-40
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆదాయం సంతృప్తినిస్తుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**వృషభం:** భాగస్వామ్య వ్యవహారాలు పరిష్కారమవుతాయి.

**మిథునం:** వృథా సంచారం చేస్తారు. ఒత్తిడికి లోనవుతారు.

**కర్కాటకం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. సమస్యలుంటాయి.

**సింహం:** స్త్రీల వల్ల సమస్యలు ఎదురవుతాయి. ఖర్చులు అధికం.

**కన్య:** మనోవేదనకు లోనవుతారు. ఉద్యోగులు సంయమనం పాటించండి.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు అధికం. జాగ్రత్తలు పాటించండి.

**వృశ్చికం:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం.

**ధనస్సు:** సామాన్య ధన లాభాలుంటాయి. పనుల్లో ప్రతికూలతలుంటాయి.

**మకరం:** గృహ లాభం. సామాన్య ధన లాభం. శుభ వార్తలు వింటారు.

**కుంభం:** శత్రు బాధలు సమసిపోతాయి. చోర భయం పొంచి వుంది.

**మీనం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. సామాన్య ధన లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ట్రంప్ అరెస్టు

ఆ పోర్న్‌స్టార్ స్టార్మీ డేనియల్స్ తన స్వీయరచనలో వెల్లడించడంతో మొత్తం బయటకు వచ్చింది. అమెరికా సీక్రెట్‌సర్వీస్ రక్షణమధ్య ట్రంప్ మోటార్‌కేడ్ కోర్టుకు చేరుకుంది. నిఘా కెమేరాలు, గాలిలో హెలికాప్టర్లు కింద ఉన్న ట్రంప్ కాన్వాయ్‌కు రక్షణగా గస్తీ తిరిగాయి. ముందుప్రాథమికంగా వేలిముద్రలు తీసుకుని తర్వాత ఫోటోలు తీసారు. తాను ఎలాంటినేరంచేయలేదని, తనపై కుట్రపూరితంగా ఈ అభియోగాలు నమోదుచేసారని వాదించిన ట్రంప్ చివరకు కోర్టులో లొంగిపోవడంతో పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ట్రంప్ మద్దతుదారులు, వ్యతిరేకులు అనేకమంది అక్కడకు చేరుకుని నినాదాలుచేసారు. వాస్తవానికి ట్రంప్ కొన్ని క్రిమినల్ విచారణలను ఎదుర్కొంటున్నారు. 2020 ఎన్నికల నష్టంతో జార్జియాలో రహస్యపత్రాలను ధ్వంసంచేసారని, అమెరికా పార్లమెంటు కాపిటల్‌పై 2021 జనవరి ఆరవ తేదీ దాడులకు పురిగొలిపారన్న ఆరోపణలు కూడా ఆయనపై నమోదయ్యాయి. వీటన్నిటంటితోపాటు ఇపుడు స్టార్మీడేనియల్స్‌రూపంలో ట్రంప్‌ను వెంటాడిన ఈ పోర్న్‌స్టార్ చెల్లింపుల వ్యవహారం చివరకు కోర్టులో లొంగిపోవడం తర్వాత అరెస్టు వంటి అంశాలకు దారితీసాయి. దీనితో 2024 ఎన్నికల్లో తాను అధ్యక్ష ఎన్నికల రేసులో ఉన్నానన్న ట్రంప్ ఆశలకు నీళ్లుచల్లినట్లయింది. అభియోగాలు రుజువైతే ట్రంప్‌కు జైలుశిక్ష జరిమానా ఖాయం అన్న న్యాయనిపుణుల నివేదికలతో ఇపుడు రిపబ్లికన్ అభ్యర్థిగా అధ్యక్షపదవి రేసునుంచి ట్రంప్ తప్పుకున్నట్లేనని భావించక తప్పదు.

## వైద్యవిద్యార్థిని ఆత్మహత్య

అకాడమీలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతూ నీట్ ఎగ్జామ్స్ కోసం కోచింగ్ తీసుకుంటోంది. అందులో క్వాలిఫై అయితే రెండో సంవత్సరం నుంచి ఫిలిప్పైన్స్‌లో ఎంబీబీఎస్ చదవవచ్చు. ఆరు నెలలుగా కోచింగ్ తీసుకుంటున్న ఆమె మరో నలుగురు యువతులతో కలిసి ఒకే గదిలో ఉంటున్నారు. నీట్ ఎగ్జామ్ కోసం అప్లైచేసే క్రమంలో ఆమె ఎస్సీ, మాల సామాజిక వర్గానికి చెందినదిగా గుర్తించిన తోటి విద్యార్థినిలు ఆమెతో మాట్లాడకుండా దూరంగా ఉంటున్నారు.

పైగా కులం పేరుతో మాట్లాడుతూ... నీకు ఎంబీబీఎస్ చదువులు అవసరమా, మీలాంటి వారి కారణంగా మాకు పోటీ పెరుగుతోందని అవమాన పరిచారని తన కుమార్తె చెప్పినట్లు ప్రభాకర్‌రావు వివరించారు. ఈక్రమంలో తనతో రోజు మాట్లాడుతూ ధైర్యం చెప్పేవాడినని సోమవారం రాత్రి 8 గంటలకు ఫోన్‌చేసి ఒకసారి ఇంటికి రావాలని కోరిందన్నాడు. సరే అని చెప్పిన కొద్దిసేపటికే తన కుమార్తె భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు అకాడమీ ప్రతినిధులు ఫోన్‌చేసినట్లు వివరించారు.



## రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా గెల్లు శ్రీనివాస్ యాదవ్ నియామకం

### ఉత్తర్వులను అందించిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రరావు నియమించారు. సిఎం కెసిఆర్ నిర్ణయం మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులను జారీ చేశారు. గెల్లు శ్రీనివాస్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నారు. విద్యార్థి రాజకీయాలలో చురుకుగా పాల్గొన్నారు. ఏవీ కాలేజీలో 2003-06) టిఆర్‌ఎస్‌వి అధ్యక్షులుగా ఉన్నప్పుడు విద్యార్థుల ఫీజీల పెంపు నిర్ణయాన్ని పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాన్ని నడిపారు. కాలేజ్ యాజమాన్యం ద్వారా ఫీజు రింబర్స్‌మెంట్ సాధించటంలో విజయం సాధించారు. బీసీ విద్యార్థుల ఫీజు రీఇంబర్స్‌మెంట్ కోసం ఇందిరాపార్కులో అప్పటి సిఎం చంద్రబాబునాయుడుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించారు.

2004 డిసెంబర్‌లో విద్యార్థుల స్కాలర్‌షిప్,ఫీజు రియింబర్స్‌మెంట్ మొత్తాన్ని పెంచాలని ఆర్థిక మంత్రి రోశయ్య ఇళ్లు ముట్టడికి ధర్నా నిర్వహించి అరెస్ట్ అయ్యారు. సెప్టెంబర్ 19,2006లో సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో లగడపాటి రాజగోపాల్‌కు వ్యతిరేకంగా ఓయూ విద్యార్థులు జరిపిన నిరసన ర్యాలీలో అరెస్ట్ అయ్యారు. అదే సంవత్సరంలో కెసిఆర్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నందుకు మద్దతుగా నారాయణగూడలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించి కాంగ్రెస్ నాయకుల దిష్టి బొమ్మలను తగలపెట్టారు.

2010లో ఉస్మానియా యూనివర్సిటీ టిఆర్‌ఎస్‌వి అధ్యక్షుడుగా నియమించబడ్డారు. అదే సంవత్సరం జనవరి 18న తెలంగాణ విద్యార్థి మహాపాదయాత్ర ప్రారంభించి ఉత్తర తెలంగాణ ప్రాంతానికి 650 కి.మీ. పాదయాత్రలో వందల సంఖ్యలో విద్యార్థులను,యువకులను భాగస్వామ్యం చేశారు. 2017 నుంచి టిఆర్‌ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు.

## కడప ఎంపి తండ్రి భాస్కర్‌రెడ్డి హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదు ర్కొంటున్న కడప ఎంపి అవినాష్‌రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి మంగళవారం హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. వివేకా హత్య కేసులో ఎ4గా ఉన్న దస్తగిరిని అప్రూవర్‌గా ప్రకటిం చడాన్ని సవాల్ చేస్తూ ఆయన ఈ పిటిషన్ దాఖలు చేశారు. దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా సిబిఐ తనపై నేరం మోపడం ఎంతమాత్రం సరికాదని ఆయన తన పిటిషన్‌లో తెలిపారు.

ఈ కేసులో సిబిఐ వ్యవహారశైలి అనుమానాస్పదంగా ఉందని, సిబిఐ అధికారులు ఎలా చెబితే దస్తగిరి అలా నడుచుకుంటున్నారని భాస్కర్‌రెడ్డి తన పిటిషన్‌లో వెల్లడించారు. వివేకా హత్య కేసులో దస్తగిరి కీలక పాత్ర వహించాడని, అటువంటి వ్యక్తికి ఎలా బెయిలు ఇచ్చారని, దీనిని వెంటనే రద్దుచేసి, అతని జైల్లో పెట్టాలని ఆయన కోరారు.

వివేకా హత్య కేసులో ముఖ్యమైన ఆయుధాన్ని కొన్నది దస్గగిరియేనని భాస్కర్ రెడ్డి తన పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. దస్తగిరి వాంగ్మూలం ఆధారంగా వివేకా హత్య కేసు విచారణ సాగడం సరైంది కాదని ఆయన తెలిపారు.

## నిరుద్యోగుల పక్షాన టి సేవ్ ఫోరం ఏర్పాటులో కలిసి పనిచేద్దాం రండి

### టిజెఎస్, సిపిఐ, సిపిఎం నేతలను కోరిన వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** నిరుద్యోగుల పక్షాన టి సేవ్ ఫోరం ఏర్పాటుకు కలిసి పనిచేద్దామని తెలంగాణ జన సమితి, సిపిఐ, సిపిఎం నేతలను వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కోరారు. మంగళవారం తెలంగాణ జన సమితి, సిపిఐ, సిపిఎం కార్యాలయాలకు వెళ్లిన షర్మిల వారిని ఆహ్వానించారు. తెలంగాణ సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాంను కలిసి నిరుద్యోగుల పక్షాన కొట్లాడటమే టి సేవ్ లక్ష్యం అన్నారు.

అన్ని పార్టీలు ఏకం కావాలన్నారు. అన్ని పార్టీలు ఒకే వేదిక మీదకు వస్తే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు. టి సేవ్ ఫోరం అధ్యక్షుడిగా ఉండాలని కోదండరాంను కోరగా, సానుకూలంగా స్పందించారని షర్మిల తెలిపారు. ఎవరికి వారు పోరాటం చేస్తే కెసిఆర్ అణచివేస్తున్నాడని, అందరం కలిసి ఒకే వేదిక మీదకు వస్తే వెంటనే న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ జనసమితి అధ్యక్షులు కోదండరాం మాట్లాడుతూ టి సేవలో భాగస్వామ్యం కావాలని షర్మిల అడిగారని, నిరుద్యోగుల పక్షాన కొట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. షర్మిల ప్రతిపాదనలపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అదేవిధంగా సిపిఎం కార్యాలయంలో తమ్మినేత వీరభంద్రం, సిపిఐ కార్యాలయంలో కూనం నేని సాంబశివరాలను కలిసి టి ఫోరంతో కలిసి మద్దతు రావాలని ఆహ్వానించారు. షర్మిల ప్రతిపాదనలకు చర్చించి పార్టీలో నిర్ణయం తీసుకుంటామని హామి ఇచ్చారని షర్మిల వెల్లడించారు.

# గొప్ప దార్శనికుడు జగ్జీవన్‌రామ్: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** దేశ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త,భారత మాజీ ఉపప్రధాని... బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, దళిత సమాజాభివృద్ధి కోసం వారు చేసిన సేవలు గొప్పవని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కొనియాడారు. బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను సిఎం కెసిఆర్ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా,గొప్ప రాజకీయవేత్తగా,సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగజ్జీవన్ రామ్ అని సిఎం కెసిఆర్ అన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉప ప్రధాని పదవితో పాటు,పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను,భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని సిఎం అన్నారు. దళితులు,వెనుకబడిన తరగతులు,అణచివేతకు గురైన వర్గాల ఉన్నతి కోసం,వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు,కార్మికోద్యమాలను నడిపారని తెలిపారు. కార్మికశాఖ మంత్రిగా, కార్మిక సంక్షేమ విధానాలను బాటలు వేసిన బాబూ జగజ్జీవన్‌రామ్... కార్మిక లోక పక్షపాతి అని సిఎం కీర్తించారు. జీవిత పర్యంతం పేదలు,పీడిత వర్గాల సంక్షేమం,హక్కుల సాధన కోసం పనిచేసిన బాబు జగజ్జీవన్ రామ్ ప్రజలు ప్రేమగా పిలుచుకునే బాబూజీ'గా ప్రఖ్యాతులయ్యారని సిఎం తెలిపారు. బాబూజీ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం పేదలు,వెనుకబడిన వర్గాలు,గిరిజన,దళిత వర్గాల అభ్యున్నతి కోసం దేశం మునుపెన్నడూ ఎరుగని రీతిలో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. దేశమే ఆశ్చర్యపోయే రీతిలో ఫలితాలు సాధిస్తున్నదని సిఎం స్పష్టం చేశారు. పలు పథకాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం దళితబంధు పథకాన్ని అమలు చేస్తూ,సామాజికంగా ఆర్థికంగా వివక్షకు గురైన దళితుల సమగ్రాభివృద్ధికి చర్యలు చేపడుతున్నదని సిఎం తెలిపారు. దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దళిత సంక్షేమ మోడల్‌గా,నేడు దేశానికే ఆదర్శంగా నిలిచాయని సిఎం తెలిపారు. ఎన్ని అడ్డంకులెదురైనా దళితులు,అణగారిన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఇదే పట్టుదలతో ముందు సాగుతుందని సిఎం కెసిఆర్ పునరుద్ఘాటించారు.

## జైనూర్‌లో టెన్త్ ఆన్సర్ షీట్లు మిస్సింగ్

### ఆందోళనలో అధికారులు, విద్యార్థులు

### విచారణ చేపట్టిన జిల్లా అదనపు కలెక్టర్ రిజ్వాన్‌బాషా, జిల్లా విద్యాశాఖ అధికారిణి ప్రణీత

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** పదవతరగతి ఆన్సర్ షిట్ మిస్సింగ్ సంఘటన జిల్లాలో సంచలనం రేకెత్తించింది. ఈ మధ్య కాలంలో పేపర్ లీకేజిల వ్యవహారం రాష్ట్రాన్ని కుదిపేస్తున్న నేపథ్యంలో టెన్త్ పరీక్షలు పత్రాల బెండల్ మిస్ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. వివరాల్లోకి వెళితే మంగళవారం పదవతరగతి మొదటి తెలుగు పరీక్షా జరుగగా ఉట్నూర్‌లో తెలుగు పేపర్ సమాధాన పత్రాల బెండిల్ మిస్ మిస్సింగ్ అయినట్లు అధికారులు గుర్తించారు. జైనూర్‌లో పదవతరగతి పరీక్షల కేంద్రంలో నుండి 3 జవాబు పత్రాలు కలిగిన బ్యాగులతో పాటు ఒక(ఎంబి) మెయిన్ బ్యాగ్, ఉట్నూర్‌లోని సెంటర్స్ నుండి 6 ఆన్సర్స్ షీట్స్ కలిగిన బ్యాగులను ఒక ఏం బి బ్యాగును రిసివ్ చేసుకున్నట్లు మల్టీ టాస్క్ ఆఫీసర్ రజిత పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న 11బ్యాగులను లెక్కించి 11బ్యాగులను వారికి అప్పజెప్పడం జరిగిందని వీటిని తీసుకు వెళ్ళాడని వచ్చిన పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్ 11 బ్యాగులను ఆటోలో వేసుకుని ఉట్నూర్ బస్‌స్టాండ్‌కి వెళ్లి బస్ మంచిర్యాల, ఆదిలాబాద్, మూల్యాంకన కేంద్రాలకు పంపించాడానికి బస్‌లో వేసే ముందు లెక్కించదగ్గ ఓ 3 వందల గ్రాముల బెండిల్ మిస్ అయినట్లుగా గుర్తించారు. అయితే మిస్ అయిన దాంట్లో ఆన్సర్ షిట్స్ ఉన్నాయా.. లేకా మరే ఇతర సామాగ్రి ఉందా అనేది తెలియాల్సి ఉందని రజిత పేర్కొన్నారు. అయితే ఈ విషయం పై గందర గోళం నెలకొనడం పోలీస్‌లకు అధికారులకు సమాచారం అందడంతో ఒక వైపు పోలీసులు మరోవైపు ఆదిలాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ బాషా, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, ఉట్నూర్‌లోని పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని పోస్టల్ సిబ్బందితో మాట్లాడి విచారణ చేస్తున్నారు. రజిత, పోస్టల్ అధికారిని, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్‌కు చెందిన 1063 సెంటర్ కోడ్ నంబర్ ఆన్సర్ షిట్స్‌గా గుర్తించినట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ వెల్లడించారు. ఈ సెంటర్‌లో 11 మంది సప్లిమెంటరీ విద్యార్థులకుగాను 9 మంది పరీక్షలు రాశారని ఆ 9 మందికి చెందిన ఆన్సర్ షిట్స్ బ్యాగ్ మిస్ అయ్యిందని వెల్లడించారు. ఈ ఆన్సర్ షిట్స్ ఎక్కడ పోయాయని దానికి కారకులు ఎవరు అనేది విచారణ చేపట్టారు. ఈ విషయంలో నిర్లక్ష్యంపై జిల్లా విద్యాశాఖ అధికారిని ప్రణీత ఎంపిడిఓ కార్యాలయంలో పరీక్షల నిర్వాహకుల అధికారులతో పోస్టల్ డిపార్ట్మెంట్ వాళ్లతో సమావేశం నిర్వహించారు. అయితే ఒక వైపు పేపర్స్ లీకేజీ మరోవైపు ఆన్సర్ షీట్స్ మాయంపై అయితే ఆందోళన నెలకొంది.

## కర్ణాటకలో 25 స్థానాలకు మజ్లిస్ పోటీ

**బెంగళూరు, ఏప్రిల్ 4:** మజ్లిస్ పార్టీ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో 25 స్థానాల్లో పోటీచేయనున్నట్లు ఆపార్టీ చీఫ్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ వెల్లడించారు. అంతే కాకుండా జనతాదళ్ సెక్యూలర్ పార్టీతో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో అవగాహనతో పోటీ చేస్తామని కర్ణాటకలోని ఆపార్టీ చీఫ్ ఉస్మాన్‌గని వెల్లడించారు.



ఇప్పటివరకూ ముగ్గురు అభ్యర్థులనుప్రకటించామని, మేం పొత్తులకు సిద్ధమేనని, తప్పకుండా ప్రకటించినస్థానాల్లో పోటీచేసి గెలుస్తామని, మరిన్ని పొత్తులు ఉంటాయా లేదా అన్నది మరికొంత సమయం వేచి చూడాలన్నారు. రాష్ట్రచీఫ్ ఘని మాట్లాడుతూ మాజీ ప్రధాని దేవేగౌడ్ పార్టీ జెడిఎస్‌తో చర్చలు జరుపుతున్నామని, అయితే ఆఫర్ ఇంకా స్పష్టత రావాల్సి ఉందన్నారు. తమ పార్టీ కనీసం 25 అసెంబ్లీ స్థానాల్లో పోటీచేయాలని నిర్ణయించిందన్నారు. 224 మంది సభ్యులున్న అసెంబ్లీలో 2018 ఎన్నికల్లో జెడిఎస్‌కు మజ్లిస్‌పార్టీ మద్దతిచ్చింది. అభ్యర్థులను ఎన్నికల్లో పోటీకి దించలేదు. కాంగ్రెస్‌పార్టీ తమతో పొత్తులకు ముందుకురాదని, వారంతా నిరాధారమైన ఆరోపణలు తనపై చేస్తున్నట్లు ఒవైసీ ఇప్పటికే ప్రకటించారు. ఒబిసి కేటగిరీలో ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లను కర్ణాటక ప్రభుత్వం రద్దుచేయడం ఆనాలోచిత చర్య అని విమర్శించారు. ముస్లిం ఓట్లను చీల్చేందుకే మజ్లిస్‌పార్టీ ఎన్నికల్లో పోటీకి దిగుతోందన్న వాదనలపై ఆయన మాట్లాడుతూ లింగాయత్‌లు, వొకలిగాలు, కురుబ కులస్తులకు ఇలాంటివి చెల్లుతాయని తమకు కాదన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటకలో తమ పార్టీ అభ్యర్థులను పోటీకి దించలేదని, కర్ణాటకలో అప్పుడు కాంగ్రెస్ ఒకే ఒక్కస్థానం గెలిచిందన్నారు. 2019లో కర్ణాటకలో బిజెపి కాంగ్రెస్‌నుంచి వేరుపడి ప్లేటు ఫిరాయించిన ఎమ్మెల్యేల మద్దతుతోనే ప్రభుత్వం ఏర్పాటుచేసిందని గుర్తుంచుకోవాలని ఆయన స్పష్టంచేసారు.

## మహావీరుని జయంతి సందర్భంగా సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** సత్యాన్వేషణ ద్వారానే మానవ జీవితానికి అర్థవంతమైన దారి దొరుకుతుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. జైన తీర్థంకరుడు వర్ధమాన మహావీరుని జయంతి సందర్భంగా సిఎం కెసిఆర్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అరిషడ్వర్గాలను జయించడం ద్వారానే వర్ధమానుడు మహా వీరుడిగా కీర్తిని అర్జించాడని సిఎం అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం సాగిన శాంతియుత పోరాట పంథాలో వర్ధమానుని బోధనలు వారు అనుసరించిన అహింసా మార్గం ఇమిడి ఉన్నాయనన్నారు. ఎన్ని ఆటంకాలెదురైనా వర్ధమానుని స్ఫూర్తితో ఓరు సహనంతో తెలంగాణ రాష్ట్రం తన భవిష్యత్తు విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నదని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

## రాజగోపాల్‌రెడ్డికి 2+2 భద్రత ఏర్పాటు చేయాలి: హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** బిజెపి నేత,మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తనకు ప్రాణహాని ఉందని, భద్రత కల్పించాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై మంగళవారంనాడు విచారించిన ధర్మాసనం రాజగోపాల్‌రెడ్డికి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. డిజిపికి,ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీకి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 2+2 భద్రత ఇచ్చామని ప్రభుత్వం తరఫు న్యాయవాది తెలిపారు. రాజగోపాల్‌రెడ్డి ఇప్పుడు మాజీ ఎమ్మెల్యే అయినందున 1+1 భద్రత ఇస్తున్నామన్నారు. ఇరువైపులా వాదనల విన్న హైకోర్టు.... భద్రత పెంచాలన్న రాజగోపాల్‌రెడ్డి వినతిని పరిగణలోకి తీసుకోవాలని ఆదేశించింది. పది రోజుల్లో 2+2 భద్రత ఏర్పాటు చేయాలని ఉన్నత న్యాయస్థానం డిజిపికి ఆదేశాలు జారీ చేసింది.

## 7 నుంచి 9వ తేదీ వరకు కేబుల్ బ్రిడ్జి మూసివేత

### జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** నగరంలో దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి ఈనెల 7వ తేది నుంచి 9వ తేది వరకు మూసి వేయడం జరుగుతుందని జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. కేబుల్ బ్రిడ్జి మెంటనెన్స్ మ్యానువల్ ప్రకారం కాలానుగుణంగా ఇంజనీర్లచే తనిఖీ చేయాల్సి ఉన్న నేపథ్యంలో ప్రత్యేక పరికరాలు,యంత్రాలు ఆ ప్రదేశంలో వాడబడతాయని, ఈ నేపథ్యంలో మూడు రోజులు పాటు వాహనదారులు, పాదచారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లాలని కమిషనర్ కోరారు.

## నకిలీ వస్తువుల తయారీ.. టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన కేటుగాళ్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** నిత్యావసర వస్తువులకు నకిలీ వాటిని తయారు చేస్తూ వాటిని మార్కెట్లో విక్రయిస్తున్న ఓ ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అ రెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి టీ పౌడర్, షాంపులు, సబ్బులు ఇతర నకిలీ వస్తువులను పెద్ద మొత్తంలో జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరా లను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు మంగళవారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని కాచిగూడకు చెందిన కమల్ బట్టి (46) కొంతకాలంగా శివార్లలోని కా టేదాన్ పారిశ్రామిక వాడ కేంద్రంగా నకిలీ నిత్యావసర వస్తువులను తయారు చేయడంతో పాటు వాటిని తన అనుచరుల చేత తెలంగాణతో పాటు కర్నాటక సహా ఇతర ప్రాంతాలలో అమ్ముతున్నాడు. రాజస్తాన్‌కు చెందిన ఇతను కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వలసవచ్చి ఈ తరహా గోల్‌మాల్ పనులకు పాల్పడుతున్నాడు. ఢిల్లీ నుంచి న కిలీ సరుకులను కాటేదాన్‌కు తెప్పించి అక్కడ వాటిని నిలువ చేస్తాడు బట్టి. అనంతరం ఢిల్లీ నుంచే తెప్పించే బడా కంపెనీల ఉత్పత్తులుగా కనిపించే ప్యాకింగ్ సామాగ్రి లో ఈ నకిలీ వస్తువులను నింపి వాటిని మార్కెట్లో తనకు నమ్మకంగా వుండే వారికి తక్కువ ధరకు అమ్ముతున్నాడు. ఈ క్రమంలో ఇతనికి శివార్లలోని అత్తాపూర్‌కు చెందిన అజయ్ కుమార్ బురె (30) (ఇతను మేనేజర్‌గా వున్నాడు), కిషన్‌బాగ్‌కు చెందిన సయ్యద్ ఇమ్రాన్ (24) (ఇతను ఆటో డ్రైవర్), కాచిగూడకు చెందిన ప్రేంరాజ్ పురోహిత్ (34) (ఇతను సరఫరాదారుగా వున్నాడు) సహకరిస్తున్నారు. కాగా బట్టి గోల్‌మాల్ కార్యకలాపాలపై సమాచారం అందుకున్న పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పాషా నేతృత్వంలో ని పోలీసు బృందం సోమవారం రాత్రి కాటేదాన్‌లోని బట్టి స్థావరంపై దాడిచేసింది. ఈ సందర్భంగా 857.5 లీటర్ల నకిలీ పారా చూట్ కొబ్బరినూనె, 866.5 కిలోల నకిలీ రెడ్ లేబుల్ టీ పౌడర్, 587 కిలోల నకిలీ తాజ్ టీ పౌడర్, 1600 నకిలీ మైసూర్ సాండిల్ సబ్బు ప్యాకెట్లు, 150 కిలో ల నకిలీ ఎవరెస్ట్ మాంసం మసాల, 14 కిలోల 3 రోజ్ టీ పౌడర్‌తో పాటు పెద్ద ఎత్తున నకిలీ సర్ఫ్ పౌడర్, ఇతర బట్టలు ఉతికే పౌడర్, షాంపులు, లైజాల్ ఉత్ప త్తులు, కొలతల యంత్రాలు పట్టుబడ్డాయి. కాగా ఈ ముఠా తమ కార్యకలాపాలను షా.ఇనాయత్ గంజ్ కేంద్రంగా నిర్వహించసాగింది. పట్టుబడ్డ నిందితులను, ఉత్పత్తులను తదుపరి విచారణ కోసం షా.ఇనాయత్ గంజ్ పోలీసులకు అప్పగించారు,



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నకిలీ నిత్యావసర వస్తువుల తయారీ కేటుగాళ్లు

## మళ్లీ రూ.3 పెరిగిన విజయ పాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ విజయ డెయిరీ పాల ధరలు మళ్లీ పెంచింది. ఇటీవలే పాల ధరలను పెంచిన విజయ ఇప్పుడు మరోమారు 3 రూపాయల చొప్పున పెంచింది. దీనికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య ఉత్తర్వులు విడుదల చేసింది. దీంతో సామాన్యులపై మరింత భారం పడుతోంది. ప్రస్తుతం పెరెంచిన ధరలు ఈ విధంగా ఉన్నాయి. విజయ టోన్డ్ మిల్క్ ధర లీటరు గతంలో 51 రూపాయలు ఉండగా, 4 రూపాయలు పెంచడంతో అది 55 రూపాయలకు చేరింది. ఇప్పుడు మళ్లీ 3 రూపాయలు పెంచడంతో అది 58 రూపాయలకు చేరింది. అదే అరలీటర్ డబుల్ టోన్డ్ మిల్క్ ధర 26 రూపాయల నుండి ప్రస్తుతం 27 రూపాయలకు చేరింది. నిర్వహణ ఖర్చులు పెరగడంతో పాటు, రవాణా, పాల సేకరణ ధరలు కూడా పెరగడంతో పాల ధరలను అని వార్యంగా పెంచాల్సి వచ్చిందిన విజయ డెయిరీ ఒక ప్రకటనలో పేర్కొంది. కాగా పాల ధరలను పెంచే సమయంలో ముందు పాడి రైతులతో ప్రభుత్వం సమావేశాలు జరిపి తదుపరి ప్రకటించేది. అయితే ఈ సారి మాత్రం ఏకపక్షంగా పాల ధరలను పెంచడం విశేషం.

## భవన నిర్మాణాల అనుమతులతో రూ.1454.76 కోట్ల ఆదాయం

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి పరిధిలో భవన నిర్మాణాల అనుమతుల ద్వారా భారీ ఆదాయం వచ్చింది. 2022-23 సంవత్సరానికి సంబంధించి 16,329 అనుమతుల ద్వారా రూ.1454.76కోట్ల ఆదాయం సమకూరింది.

13,771 భవనాలకు అనుమతులు ఇచ్చినట్లు 2581 భవనాలకు ఆక్సుపెన్సీ సర్టిఫికెట్లు ఇచ్చినట్లు తెలిపారు. కాగా గత యేడాది రూ.1144.08కోట్లన్న రూపాయల ఆదాయం సమకూరింది. 2022-23 సంవత్సరానికి సంబంధించి ఎక్కువ శాతం ఆక్సుపెన్సీ సాధించింది. రెసిడెన్షియల్, వాణిజ్యవిభాగాల్లో రికార్డు సృష్టించింది. అదేవిధంగా దేశంలో బెస్ట్ లివబుల్ సిటీగా, వరల్డ్ సిటీ గ్రీన్ అవార్డు అందుకున్నారు.

| కేటగిరి | అనుమతులు |
|---|---|
| ఇన్‌స్టెంట్ రిజిస్ట్రేషన్ | 707 |
| ఇన్‌స్టెంట్ అప్రువల్ | 10,476 |
| సింగిల్ విండో | 2368 |
| ఆక్సుపెన్సీ సర్టిఫికెట్ | 2581 |

**భవన నిర్మాణ అనుమతులు**

| టైప్ | అనుమతులు | హైరైజ్డ్ భవనాలు |
|---|---|---|
| వాణిజ్య విభాగంలో | 183 | 13 |
| ఇనిస్టిట్యూషన్, ఆసుపత్రులు | 43 | 14 |
| రెసిడెన్షియల్ | 13522 | 70 |
| **మొత్తం** | **13,748** | **97** |

కాగా నగరంలో నాలుగు రెసిడెన్షియల్ ప్రాజెక్టులు 40 అంతస్తులు, 53 అంతస్తులు భవనాలు ఉన్నాయి. 30 మీటర్లకు ఎవక్కువ భవనాలకు అనుమతులు ఇచ్చారు. అత్యంత ఎక్కువగా 50 అంతస్తులు 165 మీటర్లు ఉన్నాయి. ఏడు వాణిజ్య భవనాలు 10ఫ్లోర్‌ల కంటే ఎక్కువగా ఒక్క భవనం 40 ఫ్లోర్‌లకు అనుమతు జారీ చేశారు.

# టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంపై కొనసాగున్న సిట్ విచారణ

### మూడో దఫాగా అరెస్టయిన ముగ్గురిని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు

### 11న హైకోర్టుకు సిట్ నివేదిక సమర్పణ

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంపై సిట్ విచారణ కొనసాగుతోంది. ఈ స్కాంలో మూడవ దఫాగా అరెస్టయిన ప్రశాంత్, రాజేందర్, తిరుపతయ్యలను సిట్ అధికారులు మంగళవారం కస్టడీలోకి తీసుకున్నారు. ఈ ముగ్గురు ఏఈ పరీక్ష ప్రశ్నా ప త్రం లీకేజిలో నిందితులు కావడం గమనార్హం. ఈ కేసులో మొదటి దఫాగా అరెస్టయిన తొమ్మిది మందిలో ఒకరైన మహబూబ్‌నగర్ జిల్లా గురుకుల పాఠశాల హిందీ టీచర్ రేణుక, ఆమె భర్త డాక్యా నాయక్‌ల నుంచి ఈ ముగ్గురు ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రాన్ని ఖరీదు చేయడం తెలిసిందే. ఇందుకుగానూ ఈ ముగ్గురు రేణుక దంపతుల కు పది లక్షల రూపాయలు ముట్టచెప్పినట్లు తేలడం విదితమే. ఈ స్కాంలో మొదట ఈ వివరాలను వెల్లడించని రేణుక, డాక్యా నాయక్‌లు ఆ తరువాత కస్టడీలోకి తీ సుకుని విచారించగా వీటిని వెల్లడించారు. దీంతో ప్రశాంత్, రాజేందర్, తిరుపతయ్యలను అరెస్టు చేశారు.

కాగా ఈ ముగ్గురిని కస్టడీలోకి తీసుకుని విచారించాలని సిట్ అధికారులు భావించి దీనిపై కోర్టు అనుమతి కూడా తీసుకున్నారు. కోర్టు అనుమతి ఇవ్వడంతో చంచల్‌గూడ జైల్లో వున్న వీరిని సిట్ అధికారులు ఉదయం పది గంటల సమయంలో కస్టడీలోకి తీసుకుని, ఆ తరువాత వైద్య పరీక్షలు నిర్వహించి ఆనక నేరుగా హిమాయత్‌నగర్‌లోని సిట్ కార్యాలయానికి తరలించారు. మొదటి రోజున ఈ ముగ్గురిని ఆరు గంటల పాటు విచారించారని తెలిసింది. వీరి విచారణ అంతా ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజితో పాటు రేణుక, డాక్యా నాయక్‌లు ఎలా పరిచయం అ య్యారనే దానిపైనే సాగిందని తెలిసింది. రేణుక, డాక్యా నాయక్‌లు ఎంత కాలంగా తెలుసు...? వీరితో పాటు ఈ కేసులో మొదటి నిందితుడుగా వున్న ప్రవీణ్ ఎంత కాలంగా తెలుసు...? ప్రవీణ్ వల్లే ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం లీక్ అయిన విషయం తెలుసా...? అనే అంశాలపై సిట్ విచారణ సాగిందని సమాచారం. ప్రశ్నా పత్రం ఇ చ్చినందుకుగానూ రేణుక, డాక్యా నాయక్‌లకు ఎంత డబ్బులు ఇచ్చారు...? ఇంకా ఎంత ఇవ్వాలని అనుకున్నారు...? అనే వివరాలపైనా ఆరా తీశారని తెలిసింది. వీ రిని గురువారం వరకు సిట్ అధికారులు విచారించనున్నారు.

మరోవైపు ఈ స్కాంలో గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో సిరిసిల్లా జిల్లా మల్యాల మండలంలో 40 మంది అభ్య ర్థులకు వంద అంతకు ఎక్కువ మార్కులు రావడంతో పాటు వీరంతా మెయిన్స్‌కు అర్హత సాధించిన విషయమై సిట్ అధికారులు ఆరా తీయసాగారు. ఈ క్రమంలో సిట్ కు చెందిన ఐదు బృందాలు మల్యాల మండలంలో మకాం వేసింది. వంద అంకు ఎక్కువగా మార్కులు సాధించిన 40 మంది అభ్యర్థుల వివరాలను సిట్ అధికారులు సేకరించసాగారు. వీరి విద్యార్హతలు ఏమిటీ...? ఎక్కడ చదివారు...? గతంలో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ తదితర విద్యార్హతల్లో ఎన్ని మార్కులు వచ్చాయి...? అ నే అంశాలపై సిట్ అధికారులు ఆరా తీయసాగారు. వీరంతా గ్రూప్ వన్ పరీక్షల కోసం ఎక్కడ కోచింగ్ తీసుకున్నారు...? వీరికి కోచింగ్ ఇచ్చిన వారు ఎవరు...? అనే వివరాలను కూడా సిట్ అధికారులు సేకరించసాగారు. దీంతో పాటు ఈ అభ్యర్థుల కుటుంబ వివరాలు ఏమిటీ...? ఎవరైనా ప్రభుత్వంలో ఉన్నత ఉద్యోగాల్లో పనిచే స్తున్నారా...? గతంలో ఎవరైనా గ్రూప్ వన్ పరీక్షలు రాశారా...? అనే వివరాలను కూడా సేకరించసాగారు. దీంతో పాటు ఈ స్కాంలో అరెస్టయిన టిఎస్‌పిఎస్‌సి అ వుట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్ సొంత గ్రామమైన తాటిపల్లిలోనూ సిట్ అధికారులు పర్యటించి అతని కుటుంబ సభ్యుల గురించి స్నేహితుల గురించి ఆరా తీశారు. కాగా ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఈ నెల 11వ తేదీన హైకోర్టుకు ఒక నివేదికను ఇవ్వనున్నారని తెలిసింది. ఈ నివేదికలో ఇప్పటి వరకు జరిగిన విచార ణలో వెలుగుచూసిన వివరాలను పొందుపరచనున్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు 15 మంది నిందితులను అరెస్టు చేయడం తెలిసిందే. దీంతో పాటు బోర్డు చైర్మన్ జ నార్దన్ రెడ్డి, కార్యదర్శి అనితా రామచంద్రన్, సభ్యుడు లింగారెడ్డిలను విచారించి వారి వాంగ్మూలం నమోదు చేయడం విదితమే. వీటన్నింటిని సిట్ అధికారులు కోర్టు కు సమర్పించే వీలుంది.

తెలంగాణ ప్రభుత్వం
ఘట్‌కేసర్ మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
Lr.No.MCG/E1/535-9/2022-23 తేది: 03.04.2023
ఘట్‌కేసర్ మునిసిపల్ కౌన్సిల్‌లో పట్టణ ప్రగతి నిధుల క్రింద రూ.6.75 లక్షలతో అభివృద్ధి పనులు (1పని) చేపట్టడానికి నమోదిత కాంట్రాక్టరుల నుండి https://tender.telangana.gov.in ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై ఆన్‌లైన్ టెండర్లు ఇందుమూలముగా కోరబడుతున్నవి. ఈ క్రింది తేదీల షెడ్యూల్‌లలో సైట్‌ను దర్శించవచ్చును. 1. బిడ్ ప్రారంభం: 06.04.2023 ఉ.10.00గం. వద్ద. 2. బిడ్ ముగింపు: 11.04.2023 ఉ.11.00గం. వద్ద. 3. బిడ్ మదింపు: 11.04.2023 ఉ.11.01గం. ఏ ఇతర వివరాలకైనా కార్యాలయ వేళలలో దిగువ సంతకందారుని సంప్రదించవచ్చును.
సం/-. కమిషనర్, ఘట్‌కేసర్ మునిసిపాలిటీ.
DIPR.No.14240-PP/CL/Advt/1/2023-24 తేదీ: 04.04.2023

తెలంగాణ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్
విద్యుత్ సౌధ : : హైదరాబాద్-500082. కార్యాలయం: PABX: 040-23396000
అప్రెంటీస్‌ల శిక్షణ కోసం నోటిఫికేషను
TSTRANSCO యందు అప్రెంటీస్ (సవరణ) చట్టం 1973 క్రింద అర్హత గల అభ్యర్థుల నుండి ఒక సంవత్సర కాలపు అప్రెంటీస్‌షిప్ శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానింపబడుచున్నవి. సవివరమైన నోటిఫికేషను TSTRANSCO వెబ్‌సైట్ www.tstransco.in మరియు జాతీయ వెబ్ పోర్టల్ www.mhrdnats.gov.in పై లభ్యంగా గలదు.
ఇంజనీరింగ్ డిసిప్లిన్: EEE, ECE, CSE, MECH, CIVIL & IT. & DEE, DECE, DME, DCE, DCSE: గ్రాడ్యుయేట్లు మరియు టెక్నీషియన్ (డిప్లొమా) అప్రెంటీస్‌లకు ఖాళీల సంఖ్య: 92, నెలవారీ స్టైపండ్: గ్రాడ్యుయేట్లు-రూ.9000/-, డిప్లొమా: రూ.8000/-లు.
ప్రదేశము: హైదరాబాద్ సం/-
తేది: 04.04.2023 Ro. No. 01/2023 చీఫ్ ఇంజనీరు/ట్రైనింగ్

వార్త


ప్రభుత్వ పదవిని చేపట్టిన ప్రతివ్యక్తి తనను తాను ప్రజల ఆస్తిగా భావించుకోవాలి.

-థామస్ జఫర్సన్

# అవినీతి పాపం ఎవరి పుణ్యం?

చేసింది చెప్పుకోవడం చాలా సులభం. కానీ చెప్పింది చేయడం ఎంతో కష్టతరం. అది అందరి వల్ల సాధ్యమయ్యే పని కాదు. అందులో రాజకీయాల్లో మరింత కష్టం. ఎన్నికల్లో ఓట్లు దండుకొని అధికార పీఠం ఎక్కేందుకు ఎన్నో ఆపదమొక్కులు, వాగ్దానాలు చేస్తుంటారు.అవన్నీ అమలు చేయలేరని, చేయరని అటు చెప్పేవారికి ఇటు వినేవారికి స్పష్టంగా తెలుసు. అయినా వారు చెప్తూనే వుంటారు, వీరు వింటూనే వుంటారు. దేశంలో మహావృక్షంలా పెరిగి పట్టిపీడిస్తున్న అవినీతి అంతమొందించే విషయంలో స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచీ తిరుగులేని పోరాటం చేస్తున్నామని, కూకటివేళ్లతో సహా పెకిలించి వేస్తామని, ఉక్కుపాదంతో అణచివేస్తామని పెద్దపెద్ద ప్రకటనలు చేస్తూనే వున్నారు. సందర్భం వచ్చినా రాకపోయినా అవినీతి గురించి అధికారంలో వున్న నాయకులుగానీ, ప్రతిపక్ష నాయకులుగానీ అందరూ మాట్లాడే మాటలే ఇవి. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అవినీతిపై యుద్ధమే ప్రకటించారు. సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో ఏర్పాటు చేసిన కేంద్ర దర్యాప్తుసంస్థ (సిబిఐ) వజ్రోత్సవాల్లో పాల్గొన్న సందర్భంగా ప్రసంగిస్తూ అవినీతి పరులు ఎంతటి శక్తివంతులైనా కర్తవ్య దీక్షలో ముందడుగు వేసి తిరుగులేని పోరాటం చేయాలని సిబిఐ అధికారులకు కర్తవ్యబోధ చేసారు. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో అవినీతిని ఎదుర్కొనేందుకు రాజకీయ సంకల్పానికి కొదవ లేదని ప్రభుత్వం నుంచి పూర్తి సహకారాలు అందుతాయని సిబిఐ అధికారులు చేయాల్సిందల్లా అవినీతిపై పోరాటం చేయడమొక్కటేనని స్పష్టం చేసారు. ప్రజాస్వామ్య న్యాయాలకు అవినీతి పెద్ద అవరోధంగా మారిందని దాన్నించి దేశాన్ని విముక్తి చేయాల్సిన బాధ్యత సిబిఐ అధికారులపైనే ఉందని స్పష్టం చేసారు. ప్రభుత్వం ద్వారా నిజమైన లబ్ధిదారులకు దక్కాల్సిన రేషన్, ఇళ్లు, పింఛన్, స్కాలర్‌షిప్పులను లూటీ చేస్తున్నారని ప్రధాని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రధాని వ్యక్తం చేసిన అభిప్రాయాల్లో ఎంతో వాస్తవం ఉంది. అందులో మరో వాదనకు చోటు లేదు. దేశవ్యాప్తంగా నిరుపేద సంక్షేమం కోసం లక్షలాది కోట్ల రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న అనేక పథకాలు దళారుల ప్రమేయంతో నీరుగారిపోతున్నాయి. ప్రాజెక్టు నిర్మాణాలు, ఇతర నిర్మాణాత్మక పథకాలు కూడా ఈ అవినీతి నుంచి బయట పడలేకపోతున్నాయి.ఇక అవినీతిపరులైన అధికారులను అటు కేంద్ర స్థాయిలో సిబిఐ, ఇటు రాష్ట్రాల స్థాయిలో అవినీతి నిరోధక శాఖలు(ఎసిబి) వలపన్ని పట్టుకుంటున్నారు. ఆదాయానికి మించిన ఆస్తులున్న అక్రమార్కులపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. సంఖ్యాపరంగా తక్కువేమీ కాదు. ఒక్కొక్కరి దగ్గర కోట్లాది రూపాయల విలువైన ఆదాయానికి మించిన ఆస్తులను కనుగొంటున్నారు. మరికొందరు లక్షలాది రూపాయలు లంచాలు తీసుకొంటూ రెడ్‌హాండెడ్‌గా పట్టుపడుతున్నారు. కేసు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారు. ఇవన్నీ పత్రికల్లో, టీవీల్లో విస్తారంగా ప్రచారం అవుతున్నాయి. ఇంత పెద్ద ఎత్తునదాడులు జరుగుతున్నా అవినీతిపరులుగా ప్రచారం చేస్తున్న ఈ అవినీతిపరుల్లో ఏమాత్రం జంకూబొంకూ లేకుండాపోతున్నది. లంచాలు తీసుకునేందుకు వెనుకాడ్డం లేదు. సిబిఐ, ఎసిబి దాడులను పెద్దగా పట్టించుకోవడం లేదు. గతంలో సిబిఐ,ఎసిబి దాడులంటే భయభక్తులుండేవి. పట్టుబడి అరెస్ట్ అయితే సమాజంలో విలువవుండదనే భయం ఉండేది. ఇప్పుడవేమీ లేవు. జైలుకు వెళ్లి శిక్ష అనుభవించి వచ్చినవారు కూడా మళ్లీ అదేబాటలో పయనిస్తున్నారు. ఇందుకు కారణాలుఏమిటి, కారకులెవరు తదితర కోణాల్లో ఆలోచించాల్సిన తరుణమిది. అన్నిటికంటే మించి చట్టాల్లో వున్న లొసుగులు, రాజకీయ అండదండలుంటే ఎంతటి అవినీతికి పాల్పడినా తమను ఎవరూ ఏమీ చేయలేరని ధైర్యం అంతకంతకూ పెరిగిపోతున్నది. దీనికి తగినట్లు కొందరు రాజకీయ నాయకులు ఈ అవినీతిపరులకు రక్షణగా నిలబడుతున్నారు. వీటన్నింటికంటే మించి దేశంలో రాజకీయ అవినీతి ప్రబలిపోతున్నది.పరాకాష్టకు చేరిందన్నా తప్పులేదు. రాజకీయ అవినీతిని కట్టడి చేయడంలో పాలకులు విఫలమవుతున్నారేమోనని అనిపిస్తున్నది. నేతలే చట్టానికి చుట్టాలై చక్రం తిప్పుతున్నారు. మొన్నామధ్య పశ్చిమ బెంగాల్ మంత్రి ఒకరు ఉపాధ్యాయ నియామక కుంభకోణంలో భారీఎత్తున లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కోట్లాది రూపాయలు తీసుకువెళ్లి తన ఆప్త మిత్రురాలి ఇంట్లో భద్రపరిచారు. ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఈ గుట్టును రట్టుచేసి ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఆయనను మంత్రివర్గం నుంచి తొలగించారు.టెండర్లు, వస్తువుల కొనుగోళ్లలో ఒక శాతాన్ని మంత్రి అడుగుతున్నారని చెప్తూ తన మంత్రివర్గ సహచరుడు విజయ్‌సింగ్లాపై పంజాబ్ సిఎం భగవత్ సింగ్ మాన్ ఆ మధ్యవేటు వేసారు.ఇంకోమంత్రి తన చావుకు కారణమని స్పష్టంగా రాసి ఆ మధ్య కర్ణాటక ఓ యువకాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకన్నాడు.దాంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆ మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చింది.ఆ రాష్ట్రాన్ని గతంలో కాంగ్రెస్ అధికారంలో వున్న కాలంలో "పది శాతం కమీషన్ సర్కార్" అని ప్రతిపక్షంలో వున్న బిజెపి పెద్ద ఎత్తున విమర్శలు చేసింది. కానీ బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ లంచాల శాతం ముప్పైనుంచి నలభైశాతానికి ఎగబాకిందని స్థానిక కాంట్రాక్టుల సంఘం బహిరంగంగా ఆరోపించింది. ఇలా చెప్పుకుంటూపోతే దేశంలో ఎక్కడెక్కడ అవినీతి జరుగుతున్నదో రాజకీయ అవినీతి పరాకాష్టకు చేరుకున్నదో నిఘాఏజెన్సీలకు తెలియందికాదు. ఉన్నతస్థాయిలో రాజకీయ అవినీతికి ఫుల్‌స్టాప్ పెట్టించగలిగితే కింది స్థాయిలో కొంతవరకైనా ఈఅవినీతికి మంగళం పాడగలుగుతాం.

ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.



అబ్రహాం లింకన్

దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు నిర్మించడం కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి.



గాంధీజీ

## ప్రజావాక్కు



### విద్యాహక్కు చట్టంలో లొసుగులు

పదమూడేళ్లక్రితం ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు చట్టం తీసుకురావడం వెనుక ముఖ్యోద్దేశ్యం అందరుపిల్లలు స్కూళ్లకు వెళ్లడం,చేరినవారు కనీసం 10వ తరగతి వరకు కొనసాగడం,వారందరూఅర్థవంతంగా చదువునేర్చుకోవడానికి అనువైన, ప్రోత్సాహకరమైన,స్వేచ్ఛాపూరిత వాతావరణం పాఠశాలల్లో కల్పించడం.6-14వయస్సు ఉన్న పిల్లలందరికీ ప్రాథమిక విద్యను హక్కుగా మారుస్తూ సమున్నత ఆదర్శాలతో పట్టాలెక్కిన ఈచట్టం ఆచరణలో చతికిలపడింది. దేశంలోని ప్రైవేట్ స్కూళ్లన్నీ 25శాతంసీట్లను నిరుపేద విద్యార్థులకు కేటాయించాలనే నిబంధనను బేఖాతరు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలను నియంత్రించే సరైన పర్యవేక్షణ లేకపోవడంవల్ల క్షేత్రస్థాయిలో చట్టం అమలు అభాసుపాలు అవుతున్నది.విద్యాహక్కు చట్టం సక్రమంగా అమలు కాకపోవడం వల్ల దేశంలో ఆరు కోట్లమంది పిల్లలు పాఠశాల ముఖమే చూడటం లేదని,25 శాతం బాలబాలికలు ఐదో తరగతిలోనే బడి మానివేస్తున్నట్లు జాతీయ సాక్షరమిషన్ వార్షికనివేదిక తెలియచేస్తోంది. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక వసతుల, సిబ్బందిలేమి ఇందుకు ముఖ్య కారణం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి!

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్రమంత్రి కెటిఆర్ కేంద్రానికి బహిరంగ లేఖ రాయడం అందరూ స్వాగతించాలి. మన రాష్ట్ర ముఖ్యమంత్రి తరచూ ఢిల్లీ వెళ్లినా ప్రైవేటీకరణ వద్దని కేంద్రాన్ని కోరడం లేదు. ప్రైవేటీకరణ తమకు ఆమోదయోగ్యమైతే అదే విషయం ప్రజలకు చెప్పాలి. ఇది తెలుగుప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం. ఇప్పటికే ఆంధ్రా బ్యాంక్ కనుమరుగైపోయింది. తెలుగు ప్రజలంతా ముక్తకంఠంతో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అందరినీ కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయండి

రాష్ట్రంలో 11యూనివర్శిటీలలో బోధన, పరిశోధన తగినంత మంది ప్రొఫెసర్లులేక ఉన్నత విద్యారంగం యూనివర్సిటీలలో కుంటుపడుతుంది.నియామకాలు జరగక చాలా సంవత్సరాలు అవుతుంది. పి.హెచ్.డి పట్టాలు పొందిన డాక్టరేట్ అర్హత కలిగిన నిరుద్యోగులు ప్రొఫెసర్ నియామకం కోసం సంవత్సరాల కొద్దీ ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో అన్ని పోస్టులు నింపుతున్నారు కానీ ప్రొఫెసర్ పోస్టులను నింపకపోవడం బాధాకరం.

-రాపాక రవీందర్, జనగాం

### మరో పెద్ద స్కాం?

అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో పాలకులు మరో మోసానికి తెరలేపారు.నిన్ననే మంత్రిగారు అమరావతిలో గోతులు పూడ్చడానికి రూ.లక్షల కోట్లు గుమ్మరించాలా అని ప్రశ్నించారు. సామాన్యులకు దీని వెనుక దాగున్న కుతంత్రం అర్థం కాదు.కానీఇప్పుడు ఆఇళ్లస్థలాల గోతులు పూడ్చేనెపంతో ప్రజల సొమ్ము కైంకర్యం చేయడానికి వేసిన ఎత్తుగడ మాత్రమే. ఇప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా ఇలా స్థలాలు ఇచ్చిన ప్రతిచోటా భారీగా దోచుకున్నారు. కొండలు,గుట్టలు,అడ్డంగా తవ్వుకుపోయి ప్రజాధనం కొల్లగొట్టారు.ప్రతి సంక్షేమపథకం వెనుక భారీ కుంభకోణాలుదాగి ఉంటున్నాయి. కేంద్రపెద్దల అండదండలు ఉన్నంత వరకు ఈ కార్యక్రమాలు నిరంతరం, నిర్విఘ్నంగా కొనసాగుతాయనడంలో ఎటువంటి సందేహంలేదు. ఢిల్లీ పర్యటనల చిదంబర రహస్యంకూడా ఇదే. అప్పుతెచ్చుకోవడం, అక్కడి వారికి కావలసిన ఎన్నికల నిధులు సమకూర్చడం? ప్రజలందరూ ఇప్పుడిప్పుడే ఈ వాస్తవాలను గ్రహిస్తున్నారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఎవరొచ్చినా చేసేదేమీ ఉండదు

తెలంగాణలో బి.ఆర్.ఎస్ పాలనముగియడానికి మరో తొమ్మిది నెలలు మిగిలి ఉంది. అధికారంలో ఉన్న ఈ తొమ్మిదేళ్లలోను బి.ఆర్.ఎస్ నాయకులు రాష్ట్రానికిమంచి చేయాలని తపించారు.ప్రజలకు చేయగలిగిదంతా చేశారు. తమపాలనలో వినూత్న పథకాలన్నింటినీ ప్రవేశపెట్టారు. దేశమంతా తెలంగాణవైపు చూసేలా చేశారు.మెట్రో సర్వీసులు, ఫ్లైఓవర్లు ఎటువైపు చూసినా కనబడుతున్నాయి. బి.ఆర్.ఎస్ నాయకులు గతంలో ఎన్నడూలేని విధంగా విద్య, వైద్య, సాంకేతిక రంగాలను అభివృద్ధి చేశారు. అయితే ఇవేమీ చూడలేక కళ్లు మూసుకున్న బిజెపి కాంగ్రెస్‌లు సాధారణ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి మేము వస్తామంటే మేము వస్తామని కొట్లాడుకుంటున్నారు. ఈ రెండు పార్టీల్లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా జరిగేవి కొట్లాటలు. మతకలహాలేకానీ అభివృద్ధి కాదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి

ఈ నెలలో ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ ప్రారంభం అయింది. ఈ సమయంలో ప్రభుత్వ యంత్రాంగం సహిరి, ఇఫ్తార్ వేళలలోకరెంట్ కోతలేకుండా చూడాలి. అలాగే ప్రార్థనా మందిరాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. అలాగే ముస్లింలకు అవసరమయ్యే వస్తువులు మార్కెట్లో విరివిగా దొరికే విధంగా చూడాలి. రంజాన్ నెలలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చూడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

# కర్షక జీవితాలు కన్నీటి జలపాతాలు!

దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి.మరో సంవత్సరంలో జరగ బోయే పార్లమెంటు వివిధరాష్ట్రాల ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీ లు ఉచిత విద్యుత్ విషయంలో,రైతు రుణమాఫీవిషయంలో తమ మేనిఫెస్టోల్లో స్పష్టత ఇవ్వాలి. రైతులను ఇబ్బంది పెట్టబోమని ప్రస్తుత ప్రభుత్వాలు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలి. అధికారంలోకి వస్తామని భావిస్తున్న పార్టీలు కూడా రైతు సమస్యల విషయంలో తమ నిర్ణయాలను స్పష్టం చేయాలి.ఉద్యోగులకు ఇస్తున్న సదుపా యాలు రైతులకు కూడా వర్తింపచేయాలి. రైతుల జీవితాలకు భద్రత కల్పించాలి. మూడెకరాలలోపు వ్యవసాయ భూములు గల రైతులకు పెన్షన్ సదుపాయం కలుగ చేయాలి.



సుంకవల్లి సత్తిరాజు

వర్తమాన పరిస్థితుల్లో వ్యవసాయరంగం మనుగడ అత్యంత ఆందోళనకరంగా మారింది. వ్యవసాయరంగంలో పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రతిసంవత్సరం పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులు రైతులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. ఎరువులు, పురుగుమందుల ధరల పెరుగుదలకు అంతం లేకుండాపోయింది. వ్యవసాయరంగానికి సంబంధించిన అన్నిరకాల ఖర్చులు పెరిగిపోయాయి. పెట్టుబడులకు, రాబడికి హస్తిమశకాంత మంత వ్యత్యాసముంది. తిండిపెట్టే రైతన్న తిండిలేక అలమటిస్తున్నాడు. ఆరుగాలం శ్రమించి దేశానికే కాదు ప్రపంచంలోని ఇతర దేశాల ప్రజల కడుపు నింపుతున్న కర్షకుల కడుపులు ఆకలితో అలమటిస్తున్నాయి. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదు. పండించిన పంటలను అమ్ముకోవడానికి ఎన్నో నిబంధనలు అడ్డొస్తున్నాయి. ఒక్కోసారి కొనేనాథుడే లేక పంటలు కారుచౌకగా అమ్ముకోవడం జరుగుతున్నది. రైతు జీవితం నిరంతరం కష్టాలకు గురవుతున్నది.అప్పుల బాధలు అధికమవుతున్నాయి.అనుకూలమైన పరిస్థితులు రైతన్నలను నిండా ముంచుతున్నాయి. వాతావరణం మీద ఆధారపడి నిరంతరం ఆందోళనతో జీవించే అన్నదాతల కష్టాలను అవగతం చేసుకోవడంలో దాదాపుగా అన్ని ప్రభుత్వాలు విఫలమైనాయి. వ్యవసాయం తీవ్రమైన అన్యాయానికి గురవుతున్న వాస్తవం విస్మరించలేం. రైతుల జీవితాలు అప్పుల కుప్పలుగా మారిపోతున్నాయి. బ్యాంకు అప్పులు, ప్రైవేట్ అప్పులు తీర్చలేక రైతులు దిగాలు పడుతున్నారు. అధిక వడ్డీలకు బయట అప్పులు తెచ్చి వాటిని తీర్చలేక, ఒత్తిళ్లు భరించలేక అవమానాలు సహించలేక పంట చేలో చల్లే పురుగు మందులతో జీవితాలను ముగిస్తున్నారు. మరికొంత మంది రైతులు ఉరితాళ్లతో ఊపిరిని తీసుకుంటున్నారు. రైతులపై అప్పుల భారం విపరీతంగా పెరిగిపోయింది. రైతులకు జరుగుతున్న అన్యాయం అంతా ఇంతా కాదు. అన్నదాతల జీవితాలు విషాదాంతంగా ముగియడానికి కారణమేమిటి? ఇందుకు బాధ్యులెవరు?వ్యవసాయ రంగంపై ఎందుకింత నిర్లక్ష్యం? ఎందుకింత వివక్షత? వ్యవసాయరంగం లేకపోతే పెరుగుతున్న జనాభాకు ఆహారం ఎక్కడ నుంచి లభిస్తుంది? ప్రపంచంలో సంభవించిన ఆర్థిక మాంద్యం ప్రభావం వలన చాలా దేశాల్లో ప్రజలకు తినడానికి తిండిలేక ఆకలిచావులు సంభవిస్తున్నాయి. పెరిగిన చమురు ధరలు కూడా వ్యవసాయరంగంపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. అరకొరగా ఉపయోగించే యంత్ర పరికరాలు కూడా పెరిగిన ఇంధన ధరలు భరించలేక, రైతులకు భారంగా తయారైనాయి. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు చేపట్టాలని, యాంత్రీకరణ ముమ్మరం చేయాలనే సలహాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇవి కేవలం ఉచిత సలహాలు మాత్రమే. ప్రస్తుతం వినియోగిస్తున్న ట్రాక్టర్లు, వరికోత యంత్రాల ఖర్చులకే కుదేలైపోతున్న పరిస్థితుల నేపథ్యంలో రైతులకు వ్యవసాయరంగంలో యాంత్రీకరణ తలకు మించిన భారం కాగలదు. దీనిపై విస్తృత మేథోమధనం జరగాలి. ప్రపంచం 2020 సంవత్సరం నుండి ఆర్థికంగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. కొవిడ్ విలయతాండవం ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది.కొవిడ్ సంక్షోభం సుమారు రెండు సంవత్సరాలు అత్యంత తీవ్రంగా కొనసాగి జన జీవితాలను అనేక అష్టకష్టాలకు గురిచేసింది. సరఫరా వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. సామాన్య ప్రజలపై తీవ్రప్రభావం చూపింది. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా సుమారు 67 లక్షల మంది కొవిడ్ వలన మరణించారు. కరోనా సంక్షోభం నుండి కుదుటపడి, ప్రపంచ జనజీవనం సాధారణస్థితికి వచ్చి, ఊపిరిపీల్చుకుంటున్న తరుణంలో పుండుమీద కారం చల్లినట్లు రష్యా,ఉక్రెయిన్‌ల మధ్య సంవత్సరకాలంపైగా కొనసాగుతున్న యుద్ధం ప్రపంచ దేశాలను ఆర్థికంగా అధఃపాతాళానికి దిగజార్చింది. ప్రపంచ ప్రజల బతుకులను ఛిద్రం చేసింది. చమురుపై ఆధారపడిన ప్రపంచ రష్యా,



ఉక్రెయిన్ మధ్య యుద్ధంతో కకావికలమై ఆర్థిక మాంద్యంలోకి జారిపోయింది. పలు దేశాలు ఆకలికేకలతో అలమటిస్తున్నాయి. ఆకలి కేకలు ప్రతిధ్వనులతో మారుమోగుతున్న ప్రపంచాన్ని ఆదుకోవాలి. ఆకలితో అలమటిస్తున్న వివిధ దేశాల పరిస్థితిని అవగాహన చేసుకుని, ప్రపంచ జనాభా ఆకలి తీర్చగల శక్తి కేవలం వ్యవసాయరంగానికే ఉందన్న వాస్తవాన్ని గ్రహించాలి. వ్యవసాయ రంగం ప్రాధాన్యతను గుర్తించాలి. దురదృష్టవశాత్తు వ్యవసాయ రంగం తీవ్రమైన నిర్లక్ష్యానికి గురవుతున్నది. భారతదేశంలో సగం మందికి జీవనాధారం వ్యవసాయం. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఎంతో మందికి జీవనోపాధి కలిగిస్తున్న వ్యవసాయం రంగం తీవ్ర సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటున్నది.వ్యవసాయరంగమంటే నష్టాలకు, కష్టాలకు నిలయమన్న అభిప్రాయం ప్రబలిపోయింది. పండించే పంటలు చేతికొచ్చేవరకు గ్యారంటీ లేదు. పంటలకు గిట్టుబాటు ధరలేక సొంత భూములున్న రైతులే అప్పుల ఊబిలో కూరుకుపోతున్న నేపథ్యంలో ఇక కౌలు రైతుల పరిస్థితి చెప్పనక్కర్లేదు. అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్న చందంగా తయారైన పరిస్థితుల్లో రైతాంగం ఇక వ్యవసాయం చేసే స్థితిలో లేదు. ఇప్పటికే హలాలను వదిలేసి పొలాలను అమ్ముకుని నగరాలకు వలసపోయి, ఏదో ఒక వ్యాపారంతో భద్రంగా జీవిస్తున్న వారిని స్ఫూర్తిగా తీసుకుని, కాడెద్దులను వదిలేస్తున్న రైతు కుటుంబాలను చూస్తున్నాం. ఇప్పటికే రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారెవరూ వ్యవసాయం చేయడం లేదు. భవిష్యతరాలకు వ్యవసాయం అంటే ఏమిటో తెలియని రోజులు సమీపించాయి. ఇలాంటి అస్తవ్యస్తమైన స్థితిలో వ్యవసాయం కనుమరుగైపోయే దుర్దినాలు దాపురిస్తున్నాయి. అనేక ఉపాధి రంగాలు ముందుకు దూసుకు వస్తున్నాయి. అయితే వెన్నెముక లాంటి వ్యవసాయం అంపశయ్య మీద పడితే మిగిలిన రంగాలు మనగలుగునా? ప్రజల క్షుద్బాధను తీర్చే ఆహారం లేకపోతే ఇక మిగిలిన రంగాలు ఆహార సమస్యను తీర్చగలవా?ప్రపంచం ప్రస్తుతం ఆహారకొరతను ఎదుర్కొంటున్నది. యూరప్ దేశాల్లో ఉక్రెయిన్, యుద్ధ ప్రభావం వలన ఆహార కొరత ఏర్పడింది. ఆహార సరఫరాలో ఏర్పడిన ఆటంకాలు నీటికొరత వలన ప్రజలు ఎన్నోఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను అధిగమించిన భారత్ ప్రపంచంలో ఐదో బలమైన ఆర్థిక శక్తిగా ఆవిర్భవించినట్లు బ్లూంబర్గ్ నివేదిక చెబుతున్నప్పటికీ బ్రిటన్ తలసరి ఆదాయంతో పోల్చిచూస్తే భారత్ తలసరి ఆదాయం చాలా తక్కువ. భారతదేశంలో కూడా పౌష్టికాహార సమస్య పెరిగింది. వ్యవసాయిక దేశమైన భారత్‌లో ఇబ్బడిముబ్బడిగా ఆహార ధాన్యాలు పండుతున్నాయి. అయినా చాలా మంది ప్రజలు ఇంకా ఆహారం లేక అలమటిస్తున్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తి సన్నగిల్లుతున్నది.ద్రవ్యోల్బణం స్థాయి పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నా ప్రజలు ఆకలి బాధలు అనుభవిస్తున్నారు. ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీ ఆహార పదార్థాల కోసం ఎదురుచూస్తున్నారు.పంటలు పండిస్తున్న రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.మార్కెట్లో మాత్రం ఆహార ధాన్యాల ధరలు చుక్కలనంటుతున్నాయి. ఒకదానికొకటి పొంతనలేని పరిస్థితుల మధ్య దగాపడుతూ దిక్కుదోచని రైతులు రుణమాఫీల కోసం ప్రభుత్వాలను అర్థిస్తున్నాయి. ఎన్నో రంగాలకు ఉదారంగా రాయితీలిస్తూ వారి అప్పులను మాఫీ చేస్తున్న ప్రభుత్వాలు రైతుల రుణాలను మాఫీ చేయడానికి ఎందుకు వెనుకడుగు వేస్తున్నాయో అర్థంకావడం లేదు. ప్రభుత్వరంగ సంస్థలు నష్టాల పాలయితే వాటిని ఆదుకోవడంలో అలసత్వంవహిస్తూ, ప్రైవేటీకరణ ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ వ్యవస్థలు నష్టపోతే, వాటిని ఆదుకోవడానికి ముందుకు రావడంలో గల ఔచిత్యం అర్థం కావడం లేదు. దశాబ్దాల తరబడి సాగుతున్న ప్రహసనానికి స్వస్తి చెప్పాలి. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఆందోళన కలిగిస్తున్నది. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే రైతాంగం వ్యవసాయానికి పూర్తిగా స్వస్తిచెప్పక తప్పదు. ఈ విషయంలో కేంద్రం పెద్ద మనసుతో ఆలోచించాలి. దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి.మరో సంవత్సరంలో జరగబోయే పార్లమెంటు వివిధరాష్ట్రాల ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీలు ఉచిత విద్యుత్ విషయంలో,రైతు రుణమాఫీవిషయంలో తమ మేనిఫెస్టోల్లో స్పష్టత ఇవ్వాలి. రైతులను ఇబ్బంది పెట్టబోమని ప్రస్తుత ప్రభుత్వాలు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలి. అధికారంలోకి వస్తామని భావిస్తున్న పార్టీలు కూడా రైతు సమస్యల విషయంలో తమ నిర్ణయాలను స్పష్టం చేయాలి.ఉద్యోగులకు ఇస్తున్న సదుపాయాలు రైతులకు కూడా వర్తింపచేయాలి. రైతుల జీవితాలకు భద్రత కల్పించాలి. మూడెకరాలలోపు వ్యవసాయ భూములు గల రైతులకు పెన్షన్ సదుపాయం కలుగ చేయాలి. ●

# ఆర్థికాభివృద్ధిలో జలరవాణా కీలకం

యేచన్ చంద్రశేఖర్

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న జాతీయ సముద్రయాన దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది ప్రతి సంవత్సరం డిసెంబర్‌లో జరుపుకునే జాతీయ నేవీ దినోత్సవంలా కాక ప్రధానంగా పౌర షిప్పింగ్‌కు సంబంధించి జరుపుకునే వేడుక. ప్రపంచంలోని ఒక మూల నుండి మరొక మూలకు వస్తువులను రవాణా చేయడంలో అత్యంత చక్కటి వ్యవస్థీకృత, సురక్షితమై, బలమైన పర్యావరణహితంగా ఖండాంతర వాణిజ్యం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో అవగాహనను విస్తరించడానికి జాతీయ సముద్ర దినోత్సవం ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. భారతదేశానికి సంబంధించినంత వరకు మొట్టమొదటిసారి 5 ఏప్రిల్ 1919న సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ వారి నౌక ఎస్ఎస్ లాయల్టీ ముంబై నుండి లండన్ వరకు జరిపిన ప్రయాణం జ్ఞాపకార్థం. జాతీయ సముద్రయాన దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన జరుపుకుంటారు. ఈ సందర్భంగా 30మార్చి నుండి 5 ఏప్రిల్ వరకు మర్చంట్ నేవీ వీక్‌గా భారత ప్రభుత్వం హోం వ్యవహారాలు, ఓడరేవుల మంత్రిత్వశాఖలు ప్రకటించాయి. భారతీయ సముద్ర పరిశ్రమ అభివృద్ధికి మరింత దోహదపడాలనే లక్ష్యంతో 22 ఫిబ్రవరి 2021న ప్రధాన మంత్రి మారిటైమ్ ఇండియా విజన్ 2030ని ప్రకటించారు. గత సంవత్సరం జాతీయ సముద్రయాన దినోత్సవం సందర్భంగా కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ సహాయమంత్రి ఈ దృక్పథాన్ని నెరవేర్చడానికి ప్రపంచ భాగస్వామ్యాలను ప్రోత్సహించాల్సిన అవసరం గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రపంచ వాణిజ్యం సముద్ర పరిశ్రమకు జీవనాధారం. అది లేకపోతే ఈ పరిశ్రమకు ఉనికే లేదు. ప్రపంచవాణిజ్యంలో



భాగంగా 95 శాతం కంటే ఎక్కువ సరుకు రవాణా అంటే సాలీనా దాదాపు 11 బిలియన్ టన్నులు జలమార్గం ద్వారానే జరుగుతుంది. ఒకింత నమ్మశక్యం కానప్పటికీ ఇదంతా కూడా కేవలం 50వేల వాణిజ్య నౌకల ద్వారా జరుగుతుంది. వాణిజ్య నౌకల నిర్మాణం, పటిష్టత, ఓడరేవుల సామర్థ్యం ప్రపంచ వాణిజ్యంపై ఎంతో ప్రభావాన్ని చూపుతాయి. ఇందుకు ఉదా హరణంగా 2020లో సుజాయ్ కెనాల్‌లో ఎవర్ గివెన్ వాణిజ్య నౌక మునక గురించి ప్రస్తావించవచ్చు. సముద్ర గర్భం నుండి ఈ నౌక విడుదలయ్యే వరకు 60బిలియన్ డాలర్ల విలువైన ప్రపంచ వాణిజ్యం స్తంభించిపోయింది. మిగతావాటితోపాటు ఈనౌకలో ప్రత్యేకించి టాయిలెట్ కాగితం తయారీకి కావలసిన కలప గుజ్జు ఉండడంతో టాయిలెట్ పేపర్‌కు తీవ్ర కొరత ఏర్పడింది. ఈ కొరత కొవిడ్-19మహమ్మారి కారణంగాకాక జలరవాణాలో ఉత్పన్నమైన సంక్షోభం కారణంగా ఏర్పడిన ప్రత్యక్ష ప్రభావం. పర్యావరణ పరిరక్షణకు సముద్ర పరిశ్రమ అత్యంత కీలకమైనది.90 శాతం ప్రపంచ వాణిజ్యం జలరవాణా ద్వారా జరుగుతున్నప్పటికీ ప్రపంచ జిహెచ్‌జి ఉద్గారాలలో షిప్పింగ్ పరిశ్రమ నుండి వెలువడేది కేవలం 1.7 శాతం మాత్రమే. దీని అర్థం టన్ను కిలోమీటర్‌కు జిహెచ్‌జి ఉద్గారాల విషయానికి వస్తే షిప్పింగ్ అత్యంత సమర్థవంతమైన రవాణా విధానం అని స్పష్టమవుతోంది.పర్యావరణ ప్రభావాన్ని మరింత తగ్గించేందుకు పరిశ్రమ తీవ్రంగా కృషి చేస్తోంది. 2008 స్థాయిలతో పోలిస్తే 2050 నాటికి షిప్పింగ్ నుండి జిహెచ్‌జి ఉద్గారాలను కనీసం 50శాతం తగ్గించాలని 2015లో ఐఎంఓ లక్ష్యంగాపెట్టుకుంది. 2008-2018మధ్య ఉద్గారాలు 3.2శాతం తగ్గడంతో ఈ లక్ష్య సాధనలో విజయం సాధిస్తుందని ఆశిద్దాం. ప్రస్తుతం భారతదేశ తీర భద్రత మూడుఅంచెల నిర్మాణం ద్వారా నిర్వహించబడుతుంది. ఇండియన్ నేవీ ఇంటర్నేషనల్ మారిటైమ్ బౌండరీ లైన్‌లో గస్తీ నిర్వహిస్తుంది. అయితే ఇండియన్ కోస్ట్‌గార్డ్ 200 నాటికల్ మైళ్ల వరకు పెట్రోలింగ్ నిఘాను నిర్వహిస్తుంది. ●

# కోర్టులు ప్రజాస్వామ్యానికి గొడుగులు!

పూసాల సత్యనారాయణ

కంచే చేను మేస్తే దిక్కెవ్వరు? పాలకులే అవినీతికి పాల్పడితే ఇంకెక్కడిది ప్రజాస్వామ్యం? కరుడుగట్టిన నేరస్తులే ముఖ్యమంత్రులు, మంత్రులుగా ఎన్నికై రాజ్యాంగం కాపాడుదామని ప్రజాస్వామ్యాన్ని రక్షించే ప్రజలకు నిస్వార్థ నిష్పక్షపాత సేవ చేస్తామని త్రికరణశుద్ధిగా చేసిన ప్రమాణాలు నిలిస్తే ఒట్టు. భారత రాజ్యాంగం తెలిసిన ప్రజాప్రతినిధులు ఎంత మంది ఉన్నారు? వారిలో పరిపాలన దక్షత ఉందా? న్యాయవ్యవస్థపై కనీస పరిజ్ఞానం ఉన్న రాజకీయ నాయకులు అసలు ఉన్నారా? కేంద్రమంత్రి కిరణ్‌రిజిజూ చేసిన వ్యాఖ్యలపై 320 మంది న్యాయవాదులు ఎందుకు తీవ్ర నిరసన తెలియచేస్తున్నారు. అత్యున్నత కార్యాలయంలో న్యాయశాఖ మంత్రిగా ఉండి న్యాయవాదులను యాంటీ ఇండియా గ్యాంగ్ అని సంబోధించి వారిని కించపరచడం ఎంతవరకు సమంజసం? చట్టాలను పరిరక్షించుటకు జీవితాలను అంకితం చేస్తున్నవారిపై బాహాటంగా విమర్శించడం ఎట్టి పరిస్థితిలోనూ సహించేది లేదని న్యాయవాదులు మూకుమ్మడిగా గళం ఎత్తారు. అర్హత లేని వారిని అందలం ఎక్కిస్తే ఇలాగే ఉంటుంది. దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ అయి తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనిష్ సిసోడియాకు ఎందుకు ఎదురుదెబ్బ తగిలింది?తనకు బెయిల్ మంజూరీ చేయాలని వేసిన పిటిషన్ రోస్ అవెన్యూకోర్టు ఎందుకు నిరాకరించింది? ఆయనపై అభియోగాలు చాలా తీవ్రమైనవని బెయిల్ ఇస్తే సాక్షాలను తారుమారు చేసే ప్రమాదం ఉందని సాక్షులను బెదిరించే అవకాశం కూడా ఉందని ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించడం సరైనదని విశ్లేషకుల అభిప్రాయం. ఉన్నతమైన పదవిలో ఉండి ఢిల్లీ లిక్కర్ స్కాంలో అభియోగాలు ఎదుర్కోవడం ప్రజాస్వామ్యం నవ్వుల పాలవుతుంది. వార్త ఆగదు నిజం దాగదు. దానికి ఎంతటి వారైనా మూల్యం చెల్లించుకోకతప్పదు.నీతివంతమై నిజాయితీకి నిలువెత్తుగా ఉండే ఆమ్ ఆద్మీ పార్టీకి ఢిల్లీ ప్రజలు అధికారం కట్టబెడితే చేసే నిర్వాకంఇదేనా? ఇటువంటి గడ్డు కాలంలో ప్రజాస్వామ్యం ఎక్కిఎక్కి ఏడుస్తుంటే కన్నీరు తుడిచి తల్లిలా అక్కున చేర్చుకొని రక్షించేది కోర్టులు మాత్రమే. తెలంగాణ కొరకు తెగించి కొట్లాడి సాధించింది. అంతటి చరిత్ర ఉన్న బిఆర్ఎస్ తక్కువ కాలంలో ఎక్కువ ప్రగతి సాధించి రికార్డులు బద్దలుకొట్టింది అనడంలో అతిశయోక్తి లేదు. హైదరాబాద్‌కు ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చింది బిఆర్ఎస్ మాత్రమేనని ఘంటాపథంగా చెబుతున్న తరుణంలో ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ముఖ్య



మంత్రి కుమార్తె కవితను ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పలుమార్లు ప్రశ్నించడం తెలంగాణ రాజకీయాలలో గాలిదుమారం సృష్టించింది. నిప్పు లేనిది పొగరాదు అన్నట్లు కవిత నీతి నిజాయితీని సంకోచిస్తున్నారు. ఈ తీవ్రమైన ఆరోపణలు తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బిజెపి ప్రయత్నించదని ఒక్కొక్క ఎమ్మెల్యేకు వంద కోట్లతో పాటు పదవులు కాంట్రాక్టులతో బేరంకుదిర్చే ప్రయత్నం చేశారని, అడ్వాన్స్ డబ్బుతో మొయినాబాద్‌లోని పైలెట్ రోహిత్‌రెడ్డి హౌస్‌కు వచ్చారని బిఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ఇది దేశవ్యాప్తంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి గట్టి ఎదురుదెబ్బతగిలింది. ఈ ఆరోపణలపై విచారణలు పూర్తి అయి కోర్టులో తేలేవరకు ఏది నిజమో ఏది అబద్ధమో చెప్పలేని పరిస్థితి ఉంది. స్వామీజీలకు ఆధ్యాత్మికవేత్తలకు రాజకీయాలతో సంబంధం ఎందుకు? పరిపాలకులకు మతాధికారులతో చేతులు కలపడం ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడమే. అటువంటి ప్రభుత్వం పేకమేడల్లా కూలిపోక తప్పదు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడగట్టుకొని కేంద్ర ప్రభుత్వంపై యుద్ధాలు ప్రకటించడంతో అభివృద్ధి కుంటుపడుతుంది. ఆవులు ఆవులు కుమ్ములాడితే మధ్యన లేగల కాళ్లు విరిగినట్లుగా ఉంది. నేటిరాజకీయ పరిస్థితి. ఇటీవల చోటు చేసుకున్న టిపిఎస్‌సి ప్రశ్నపత్రం లీకేజి రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. ఒకవైపు విచారణలు మరోవైపు అరెస్టులు కొనసాగుతున్నాయి. రోజురోజుకు అనేక కొత్త విషయాలు వెలుగులోనికి వస్తున్నాయి. తీగలాగితే డొంకంతా కదిలినట్లు ఉంది నేటి భారతదేశ రాజకీయాలు. ఉన్నతాధికారులు మంత్రులు నీతి నిజాయితీగా ఉంటే అవినీతికి అర్రులు చాచకుండా ఉంటే దర్యాప్తు సంస్థలకు పోలీసు వారికి కోర్టువారికి చేతి నిండా పనిఉండేనా?పరిపాలకుల నీతి నిజాయితీ ఏ పాటి ఉందో తేటతెల్లం అవుతుంది. ప్రశ్నపత్రాల లీకేజీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. ప్రతిభ ఉన్నవారికి అన్యాయం జరగకుండా చూడాలి.దీనికి రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించాలి. డబ్బున్న అనర్హత వ్యక్తి అధికారంలోనికి వస్తే దొంగకు తాళపు చెవి ఇచ్చినట్లే అవుతుంది. దేశం గురించి లెక్చర్ ఇచ్చేవారు తన సొంత రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వంపై ఉంది. ఉట్టి కెగురనమ్మ స్వర్గానికి ఎలా ఎగురుతుంది. అధికారం పీఠం కొరకు అహర్నిశలు కొట్లాడుకునే రాజకీయ పార్టీలు ప్రజాక్షేమాన్ని పట్టించుకునేదెక్కడా?ఆర్థిక సంక్షోభం ఒకవైపు, సామూహిక హత్యాచారాలు మరోవైపు, కొమ్ముకాస్తున్న కాలుష్యం ఇంకొకవైపు, సందట్లో సడేమియాలా విజృంభిస్తున్న కరోనా మనిషి ఊపిరి తీస్తుంది. కోట్లు కుమ్మరించి నిర్వహించుతున్న ఉప ఎన్నికలు దేశాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని రక్షించేది అవినీతిపరులను శిక్షించేది న్యాయస్థానాలు మాత్రమే. ప్రజలు చైతన్యవంతులై ఓటునే ఆయుధంగా చేసుకొని ప్రజాస్వామ్యాన్ని పట్టాలపై ఎక్కించే సమయం ఆసన్నమయింది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జడ్జీల కొరతవల్లనే కోర్టుల్లో పెరుగుతున్న పెండింగ్ కేసులు
## ఇండియా జస్టిస్ 2022 నివేదిక స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** దేశంలోని వివిధ కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్య కేసులకు అనుగుణంగా లేకపోవడంవల్లనే దీర్ఘకాలం వ్యాజ్యాలు పెండింగ్‌లో పేరుకుపోతున్నట్లు తెలుస్తోంది. ఇండియా జస్టిస్ రిపోర్టులో కొన్ని కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. మంజూరయిన పోస్టులు భర్తీకాక జడ్జిపోస్టులు ఖాళీలవల్లనే కేసులు పెండింగ్ పెరుగుతున్నట్లు తేలింది. 2022 డిసెంబరునాటికి మంజూరయిన పోస్టులు 1108 మంది వరకు హైకోర్టుల్లో ఉండాల్సి ఉంటే ప్రస్తుతం 778 మంది మాత్రమే హైకోర్టుల్లో పని చేస్తున్నారు. ఇక దేశవ్యాప్తంగా సబార్డినేట్ కోర్టుల్లో 24,631 మంది న్యాయమూర్తుల పోస్టులకు అనుమతులుంటే 19,288 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అందువల్లనే కేసులు పెండింగ్ పెరిగిపోతున్నట్లు తేలింది. ఎక్కువ రాష్ట్రాల్లో పదేళ్లకుముందు జడ్జిల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మరి కొన్నింట ఐదేళ్లలోపుగా భర్తీకాని రాష్ట్రాలుకూడా ఉన్నాయని నివేదిక లో వెల్లడి అయింది. హైకోర్టుస్థాయిలో ఉత్తరప్రదేశ్‌లో అత్యధికకేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 11.34 సంవత్సరాలనుంచి కేసులు పెండింగ్‌లో ఉంటే బెంగాల్‌లో 9.9 ఏళ్లనుంచి పెండింగ్‌లో ఉంటున్నాయి. హైకోర్టుల్లో అతితక్కువకాలం కేసులు పెండింగ్‌లో ఉన్న రాష్ట్రం త్రిపుర ఒక్కటే ఏడాదికిమించి కేసులుపెండింగ్‌లో లేవు. సిక్కింలో 1.9 ఏళ్లు మేఘాలయలో 2.1 ఏళ్లు పెండింగ్‌లో ఉంటున్నట్లు ఐజెఆర్‌నివేదిక వెల్లడించింది. అలాగే ఒక్కో



న్యాయమూర్తి సగటున విచారించాల్సిన కేసులు కూడా పెరుగుతున్నాయి. 22 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లోకూడా ఇదే పరిస్థితి నెలకొంది. 2018:19నుంచి 2022వరకూ చూస్తే జాతీయ సగటు ఐదు శాతం పాయింట్లు మెరుగుపడ్డాయి. 88.5 శాతం నుంచి 94.6 శాతంగా హైకోర్టుల్లో ఉంది. దిగువకోర్టుల్లో 3.6 పాయింట్లు తక్కువ ఉన్నాయి. 93శాతంనుంచి 89.4శాతానికి మెరుగుపడింది. త్రిపురలో జిల్లాకోర్టుల్లో వందశాతం లక్ష్యాలసాధించింది. 2018:19లో నాలుగు హై కోర్టులు మాత్రమే కేస్‌క్లియరెన్స్ రేట్‌లో నూరుశాతం లక్ష్యాలతో ఉన్నాయి. అదే 2022లో 12 హై కోర్టులకు పెరిగింది. కేరళ, ఒడిశా రాష్ట్రాల్లో అత్య ధిక క్లియరెన్స్ రేటింగ్‌తో ఉన్నాయి. 156 శాతం, 131శాతం ఈరాష్ట్రాల్లో కేసుల క్లియరెన్స్ ఉంది. రాజస్థాన్ 65శాతం, బాంబే 72శాతం కేసుల క్లియరెన్స్‌తో తక్కువ రేటింగ్‌లో ఉన్నాయి. అలాగే కోర్టు ల్లో కొత్త జడ్జిలు వచ్చినా తగినంత వసతి కూడా లేదు. భవ నాల సమస్యకూడా వెంటాడుతోంది. 20 22లో 24,631 మంది మంజూరయిన న్యాయమూర్తులకు 21,014 కోర్టుహాళ్లు ఉన్నాయి. 14.7శాతం కొరత ఉంది. ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, ఉత్తరా ఖండ్‌లలో ముగ్గురు న్యాయమూర్తులకు కోర్టుహాళ్లు లేవు. కేవలం నాలుగు రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలితప్రాంతాల్లో మాత్రమే న్యా య మూర్తుల సంఖ్యకు సరిపడా కోర్టుహాళ్లు ఉన్నాయి.

# ఇంతకీ ఆ 20వేల కోట్ల పెట్టుబడులు ఎవరివి?



## మరోసారి గళం విప్పిన ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** ఆదాని కంపెనీల్లో 20 వేల కోట్లు ఎవరు పెట్టుబడిపెట్టారని ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మరోసారి ప్రశ్నించారు. డొల్లకంపెనీల సాయంతో ఆదానిగ్రూప్‌కంపెనీల్లో పెట్టుబడులు ఎవరుపెట్టారో ప్రధానిమోడీ స్పష్టంచేయాలని, తన వాణిజ్యమిత్రుడికి సహకరించడంవల్లనే ప్రధాని నోరుమెదపలేకపోతున్నారని ధ్వజమెత్తారు. అంతేకాకుండా గౌతమ్ ఆదానికి ప్రధానిమోడీకి ఉన్న సంబంధాలు వెల్లడించాలని పట్టుబట్టారు. పార్లమెంటులో తాను ఒకే ఒక్కప్రశ్నవేసానని, 20 వేల కోట్లు డొల్లకంపెనీల్లో ఎవరుపెట్టుబడులుపెట్టారని ప్రశ్నించానని, ఆయన ఇంతమొత్తం సమీకరించలేరని ఆయన మౌలి కవనరుల వ్యాపారానికి వచ్చారని, ఈ సొమ్ములు ఎక్కడినుంచి వచ్చాయి. ఎవరిసొమ్ము ఈ పెట్టుబడులు అని ప్రశ్నించినా సమాధానం రాలేదన్నారు. ఈకంపెనీలు ఇపుడు రక్షణరంగంలోపనిచేస్తున్నాయని, ఒక చైనా దేశీయుడికి కూడా ఇందులోప్రమేయం ఉందని, ఈ చైనీయుడు ఎవరని ఎవ్వరూ ఎందుకు ప్రశ్నించడంలేదని రాహుల్ పేర్కొన్నారు. ఒక ప్రైవేటు విమానంలో ఆదానితో రిలాక్స్ అవుతున్న ఫోటోలను కూడా రాహుల్‌పార్లమెంటులోప్రదర్శించారు. ఎయిర్‌పోర్టులు, రక్షణరంగంపరంగా శ్రీలంక బంగ్లాదేశ్‌లలో చేసిన ప్రకటనలు కూడా ఆయన గుర్తుచేసారు. ఆస్ట్రేలియాలో స్టేట్‌బ్యాంకు ఛైర్మన్‌తో కలిసి ఉన్న ఫోటోలు ప్రదర్శించారు. ఈ ప్రశ్నలు వేసిన వెంటనే తన వ్యాఖ్యలను పార్లమెంటు రికార్డులనుంచి తొలగించారని, మైకులు బంద్‌చేసారన్నారు. స్పీకర్‌కు తాను ఇదే విషయమై లేఖను కూడా రాసానని, రక్షణరంగం, ఎయిర్‌పోర్టులపై వచ్చిన ప్రెస్ క్లిప్పింగ్‌లతో పంపించానని, ఇందుకు ఆధారంగా ఉన్న పత్రాలు, న్యాయపరమైన పత్రాలను కూడాప్రస్తావించానన్నారు. తన ప్రసంగానికి ఇవేమూలం అని కూడా స్పష్టంచేసానని, నేనేమీ సొంతంగా ఈ ప్రసంగంచేయలేదని, సుదీర్ఘంగా జరిపిన సమీకరణ తర్వాతనే సాధించినట్లు తెలిపారు. లండన్‌లో భారత ప్రజా స్వామ్యంపై వ్యాఖ్యలుచేసి కించపరిచానని బిజెపి ఎంపిలు ఆరోపించారని, ఇదేవిషయమై ఒక ఎంపిగా పార్లమెంటులో తన వివరణ ఇచ్చే హక్కు తనకు ఉందని లేఖరాసానని అయినా కూడ ఆసమాధానం లేదని అన్నారు. స్పీకర్ ఛాంబర్‌కు కూడా వెళ్లానని, వివరంగా చెప్పినతర్వాత స్పీకర్ చిరునవ్వు నవ్వి తాను అనుమతించలేనని చెప్పారన్నారు. ఆదాని డొల్లకంపెనీలకు వెళ్లిన 20 వేల కోట్లు ఎవరివన్న ప్రశ్నలపై ప్రధాని మోడీని రక్షించేందుకు ఇదంతా కుట్ర పూరితంగా ఆడుతున్న నాటకమని రాహుల్ ధ్వజమెత్తారు.

# ప్రపంచదేశాల్లో 68.41 కోట్ల వైరస్ బాధితులు
## 68.32 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 4:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.41 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 68.32 లక్షలమందిచనిపోయారు. మరో 39,904 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.72కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.01 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.79 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.31 లక్షలమంది చనిపోయారు. మరో 6422 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.17 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.57 కోట్లకుపైగా కరోనా కేసులు వెలుగులోకిరాగా 16.22 లక్షలమందిచనిపోయారు. మరో 7150 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 12.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.77 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 21.53 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 15.41 లక్షలమందిచనిపోయారు. మరో 15,551 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 19.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.83 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,70,903 మందిపరిస్థితి మరింత విషమించింది. ఆఫ్రికా దేశాల్లో 1.28 కోట్లకుపైగా బాధితులువెలుగులోకిరాగా వారిలో ఇప్పటివరకూ 2,58,664 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,72,498 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,715 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,52,651 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.

# ఆపదలో ఉన్న వారికి సేవ చేయాలి
## ప్రపంచ దేశాలకు ప్రధాని మోడీ పిలుపు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** విపత్తులను తట్టుకోగలిగే మౌలిక సదుపాయాలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు. రవాణా మౌలిక సదుపాయాలు ఎంత ముఖ్యమైనవో సామాజిక, డిజిటల్ మౌలిక సదుపాయాలు కూడా అంతే ముఖ్యమైనవంటూ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. విపత్తు తట్టుకునే మౌలిక సదుపాయాలపై కూటమి కోసం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సదస్సులో ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. ప్రకృతి వైపరీత్యాలను, వాటిని ఎలా ఉత్తమంగా నిర్వహించవచ్చు అనే విషయాల గురించి ప్రధాని మోడీ ఈ సందర్భంగా పలు సూచనలను చేశారు. ప్రధాని మోడీ మాట్లాడుతూ, మిత్రులారా, ప్రతి దేశం ఇటీవల కాలంలో వివిధ రకాల విపత్తులను ఎదుర్కొంటుంది. విపత్తులను తట్టుకోగలిగే మౌలిక సదుపాయాలకు సంబంధించిన స్థానిక పరిజ్ఞానాన్ని సమాజం తప్పనిసరిగా అభివృద్ధి చేయాలి. మౌలిక సదుపాయాలను ఆధునీకరించేటప్పుడు అటువంటి పరిజ్ఞానాన్ని తెలివిగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది. స్థానిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక సాంకేతికతలు స్థితిస్థాపకతకు, నిర్వహణకు గొప్పవిగా ఉంటాయి అని ప్రధాని మోడీ అన్నారు. విపత్తు నిర్వహణ వేదిక ప్రాముఖ్యత గురించి ప్రధాని మోడీ మాట్లాడుతూ, కేవలం నాలుగు సంవత్సరాలలో 40 దేశాలు సిడిఆర్‌ఐలో భాగమయ్యాయి. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్, చిన్న, పెద్ద దేశాలు దీని ద్వారా ఏకతాటిపైకి రావడంతో ప్రాధాన్యతలను గుర్తుంచుకోవాలి. ఈ సంవత్సరం థీమ్ స్థితిస్థాపకత, సమగ్ర మౌలిక సదుపాయాలను అందించడం. ఆపద సమయంలో కూడా మౌలిక సదుపాయాలు ఎవరినీ వదిలిపెట్టకుండా ప్రజలకు సేవ చేయాలి. ఇంకా, మౌలిక సదుపాయాలపై సమగ్ర దృక్పథం అవసరం. రవాణా మౌలిక సదుపాయాలతో పాటు సామాజిక, డిజిటల్ మౌలిక సదుపాయాలు కూడా ముఖ్యమైనవి ని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు.

# మోడీని గెలిపించింది డిగ్రీ కాదు:
## ఎన్సిపి నేత అజిత్ పవార్ ఆసక్తికర వ్యాఖ్యలు



**ముంబై, ఏప్రిల్ 4:** ప్రధాని మోడీ డిగ్రీపై ఆమ్ ఆద్మీ పార్టీ వ్యక్తం చేస్తోన్న అనుమానాలను ఎన్సీపీ నేత అజిత్ పవార్ తప్పుపట్టారు. మంత్రుల డిగ్రీల గురించి ప్రశ్నించడం సరికాదని, ఆ మంత్రి ప్రజల కోసం ఏం చేశాడనేది చూడాలని సూచించారు. 2014లో ప్రజలు మోడీ డిగ్రీలు చూసి ఆయనకు ఓటేశారా? అప్పటికే ఆయనకున్న ప్రజాకర్షణే గెలిపించింది. నాటి నుంచి తొమ్మిదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్నారు. ఈ సమయంలో ఆయన డిగ్రీ గురించి ప్రశ్నించడం సరికాదు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి అంశాల్లో ఆయన్ను మనం ప్రశ్నించాలి. డిగ్రీ అనేది ఇక్కడ ముఖ్యం కాదు. ఆయన డిగ్రీపై స్పష్టత వస్తే, ద్రవ్యోల్బణం తగ్గిపోతుందా? ప్రజలకు ఉద్యోగాలు వస్తాయా? అని పవార్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో భాగంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. మోడీ డిగ్రీకి సంబంధించిన సమాచారాన్ని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు అందించాలంటూ గుజరాత్ యూనివర్సిటీని ఆదేశిస్తూ ఏడేళ్ల క్రితం కేంద్ర సమాచార కమిషన్ ఇచ్చిన ఆదేశాలను గుజరాత్ హైకోర్టు కొట్టేసిన విషయం విదితమే. అయితే ఆ తీర్పుతో మోడీ విద్యార్హత విషయంలో మరంత అనుమానం పెరిగిందని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. మోడీ విద్యావంతుడైతే పెద్ద నోట్ల రద్దు వంటి నిర్ణయాలు తీసుకుని ఉండకపోయేవారన్నారు. ఈ విమర్శలను బిజెపి తిప్పికొడుతోంది. తన ప్రభుత్వ అవినీతిని దర్యాప్తు సంస్థలు క్రమంగా రుజువులతో వెలికితీస్తున్న నేపథ్యంలో కేజ్రీవాల్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నట్లు ఉందని బిజెపి ఆక్షేపించింది.

# భారత్ అడ్డాలో చైనా పాగా!



**చైనా, ఏప్రిల్ 4:** భారత్‌తో సత్సంబంధాల కోసం పశ్చిమ దేశాలు ఉవ్విళ్లూరుతున్న ప్రధాన కారణాల్లో హిందూ మహా సముద్రం ఒకటి. భౌగోళికంగా ఈ సముద్రంలో భారత్ అత్యంత వ్యూహాత్మక స్థానంలో ఉంది. దీనిలో పసిఫిక్-హిందూ మహాసముద్రాల్లోకి పరస్పరం ప్రయాణించేందుకు ఉన్న షార్ట్‌కట్ మార్గమైన మలక్కా జలసంధి ఇక్కడే ఉంది. దీని నుంచి యేటా 90వేల నౌకలు ప్రయాణిస్తాయి. వీటిల్లో సుమారు 9.4 బిలియన్ టన్నుల సరుకులు రవాణా అవుతాయి. ప్రపంచ వాణిజ్యంలో 40శాతం ఇక్కడి నుంచే జరుగుతోంది. దీనికి కొన్ని కిలోమీటర్ల దూరంలోనే భారత్‌కు చెందిన అండమాన్ దీవులు ఉన్నాయి. ఇక్కడ భారత త్రివిధ దళాల సంయుక్త కమాండ్ ఉంది. బ్రూకింగ్స్ ఇన్‌స్టిట్యూట్ అంచనాల ప్రకారం భారత్ అభివృద్ధిని అత్యంత వేగవంతం చేసే శక్తి ఈ సముద్రానికి ఉంది. ఇది మన పొరుగు దేశం చైనాకు తలనొప్పిగా మారింది. ఇక్కడ భారత్ శక్తిని దెబ్బతీసేలా వ్యూహాలకు పదును పెడుతోంది. దక్షిణ చైనా సముద్రం, హిందూ మహాసముద్రంలోని 33 కీలక ప్రదేశాల వద్దకు ఇక నుంచి క్రమం తప్పకుండా చైనాసర్వే నౌకలను పంపించాలని డ్రాగన్ నిర్ణయించింది. ఈ విషయాన్ని నేషనల్ నేచురల్ సైన్స్ ఫౌండేషన్ ఆఫ్ చైనా అధికారికంగా ప్రకటించింది. వీటిల్లో ఆరు సర్వేపాయింట్లు పసిఫిక్ సముద్రంలోని అమెరికా సైనిక స్థావరాల సమీపంలో ఉన్నాయి. చైనాను కట్టడి చేయడానికి పసిఫిక్‌లో అమెరికా ఏర్పాటు చేసుకొన్న సైనిక స్థావరాలు ఇవి. చైనా సర్వే నౌకలు ప్రయాణించనున్న మార్గాల్లో, తైవాన్-ఫిలిప్పీన్స్ మధ్యలోని లోతైన ప్రదేశం కూడా ఉంది. ఇది జలాంతర్గాముల ప్రయాణానికి అత్యంత కీలకమైన మార్గం. హిందూ మహా సముద్రంలో కూడా చైనాను కట్టడి చేయడానికి అమెరికా పలు స్థావరాలు ఏర్పాటు చేసుకోవాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని చైనా ఈ సముద్రంలో కూడా అడుగుపెట్టింది. చైనా నిర్ణయించిన సర్వే పాయింట్లలో రెండు భారత్ సమీపంలోనూ ఉన్నాయి. దాదాపు ప్రతి నెలా ఈ పాయింట్ల వద్దకు చైనా నౌకలు రావచ్చు. అవి ఏం సర్వేలు చేస్తాయో మాత్రం వెల్లడించలేదు. భారత్ గత కొన్నేళ్లుగా బంగాళాఖాతంలో పలు క్షిపణులను పరీక్షిస్తోంది. తాజాగా చైనా ప్రకటించిన సర్వే పాయింట్లు, క్షిపణి పరీక్షల రేంజిలో ఉన్నాయి. అంటే భారత్‌చేపట్టే పరీక్షలను విశ్లేషించడానికి డ్రాగన్‌కు అవకాశం లభించనుంది. గతేడాది డిసెంబర్‌లో భారత్ ఒడిశాలోని అబ్దుల్ కలామ్ ద్వీపం నుంచి 5000 కిలోమీటర్ల రేంజి అగ్ని-5 పరీక్షను నిర్వహించే నోటమ్ జారీచేసిన సమయంలో చైనా సర్వే నౌక యువాన్‌వాంగ్-5 హిందూ మహాసముద్రంలోకి వచ్చింది. అగ్ని-5 తొలి యూజర్ ట్రయల్. ఈ క్షిపణి పరిధిలోకి చైనా ఉత్తర ప్రాంతాలు కూడా వస్తాయి. ఇంత ముఖ్యమైన పరీక్ష సమయంలో చైనా నౌక శ్రీలంకలోని హంబన్‌టోట రేవు వద్ద ఉండడం భారత్-శ్రీలంక మధ్య దౌత్య వివాదానికి కారణమైంది. అంతకుముందు నెలలో కూడా అగ్ని-3 క్షిపణి పరీక్షకు నిర్ణయించిన తేదీల్లో చైనా నౌక యువాన్‌వాంగ్-6 హిందూ మహాసముద్రంలో ఉంది. దీంతో అప్పట్లో పరీక్ష తేదీలను మార్చారు. ప్రపంచంలో మరే దేశం వద్దా లేనంత స్థాయిలో చైనా దగ్గరర 60 సర్వే నౌకలు ఉన్నాయి. కాకపోతే ఈ నౌకలు చేపట్టే మిషన్లలో ఎటువంటి పారదర్శకత ఉండదు. పైకి సర్వే నౌకలని చెబుతున్నా, ఇవి నిఘా కార్యక్రమాలు నిర్వహిస్తాయి.

చాలా సర్వే నౌకలు చైనా పిఎల్‌ఎ స్ట్రాటజిక్ సపోర్ట్ ఫోర్స్ పరిధిలో పనిచేస్తాయనే ఆరోపణలు ఉన్నాయి. భారత్‌కు వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన అండమాన్ దీవుల సమీపంలోకి చైనా సైనిక పరికరాలు చేరుతున్నాయి.

ఈ దీవులకు అత్యంత సమీపంలోని మయన్మార్‌కు చెందిన కోకో దీవుల్లోకి సైనిక పరికరాల ఆధునీకరణ జరుగుతున్నట్లు ఉపగ్రహ చిత్రాలు వెల్లడిస్తున్నాయి. కోకాదీవులను లైజనింగ్ పోస్ట్‌గా చైనా వాడుకుంటోందనే అనుమానాలు ఉన్నాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 3036, మృతి ఏడుగురు
## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,47,29,284

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 3036 కేసులు నమోద య్యాయి. మృతి ఏడుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,29,284కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,77,204 మంది కోలుకోగా 21,179 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,901కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,45,590కి చేరగా, 79,93,613 మంది వరకు కోలుకున్నారు.

# అరుణాచల్‌లో 11 ప్రాంతాలకు చైనా పేర్లు
## తీవ్రంగా వ్యతిరేకించిన భారత్




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** అరుణాచల్‌ప్రదేశ్‌లోని 11 ప్రాంతాలపేర్లను చైనా మార్చివేయడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. చైనా ఇప్పటికీ అరుణాచల్‌ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్‌గా పేర్కొంటూ ఈప్రాంతం మాదేనని వాదిస్తున్న సంగతి తెలిసిందే. భారత్ తొలినుంచి కూడా అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమేనని విదేశీ జోక్యం ఎంతమాత్రం సహించేదిలేదని స్పష్టంచేసింది. మంగళవారం విదేశాంగశాఖప్రతినిధి అరిందమ్ బాగ్చి మాట్లాడుతూ పేర్లను మార్చినంతమాత్రాన వాస్తవాలను మార్చలేరని అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమేనని పేర్కొన్నారు. చైనా ఇలా వ్యవహరించడం ఇదేమీ కొత్తకాదని, నిర్మొహమాటంగా వ్యతిరేకించామని చెప్పారు. చైనా అరుణాచల్‌ప్రదేశ్‌లోని 11 ప్రాంతాలకు పేర్లను పేర్కొంటూ మూడోసెట్ విడుదలచేసింది. ఈప్రాంతం మొత్తం టిబెట్‌లోని దక్షిణప్రాంతం జంగ్నన్‌గా పేర్కొంది. చైనా పౌర వ్యవహారాలశాఖ ఇందుకు సంబంధించి చైనాభాషలో పేర్లు విడుదలచేసింది. టిబెటన్, పిన్యిన్ అక్షరాలతో ఉన్న పేర్లు భగోళిక పేర్లను చైనా కేబినెట్ ఆమోదించినట్లు వెల్లడించింది. రెండు ప్రాంతాలపేర్లు, రెండు నివాసిత ప్రాంతాలు, ఐదు పర్వతశ్రేణులు, రెండు నదులు రెండు పరిపాలనా జిల్లాల సబ్‌డివిజన్‌ప్రాంతాలను చైనా తమవిగ ఆపేర్కొంటున్నది. మొదటి బ్యాచ్‌లో ఆరు ప్రాంతాలను తమవిగా పేర్కొంటూ 2017లో జాబితా విడుదలచేస్తే రెండో జాబితా 15 ప్రాంతాలను పేర్కొంటూ 2021లో విడుదలచేసింది. ఆదివారం 11 ప్రాంతాల అధికారిక పేర్లను మంత్రిత్వశాఖ విడుదలచేసింది. గతంలో కూడా భారత్ ఇదేవిదంగా చైనా పేర్లను తీవ్రంగా వ్యతిరేకించి భారత్ తిరస్కరించింది. భూటాన్‌రాజు భారత్‌లో పర్యటిస్తున్న తరుణంలోనే చైనా ఇలా ప్రాంతాలపేర్లుప్రకటించడం కావాలనే చేసిందన్న అంచనాలున్నాయి. చైనా భూటాన్‌లు కూడా ఇటీవలే వారి సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న 500 కిలోమీటర్ల సరిహద్దు సమస్యపై చర్చలుజరుపుతున్నాయి. థింపు ప్రాంతం తమదేనని చైనా ఇప్పటికీ వాదిస్తోంది. భారత్ భూటాన్ సంబంధాలను ప్రభావితంచేసేవిధంగా ఇపుడు చైనా వ్యవహరిస్తోంది.

# పెళ్లి కానుకలో హోమ్ థియేటర్ బాంబ్?
## ఆన్ చేయడంతో పేలుడు - పెళ్లి కొడుకు సహా ఇద్దరు మృతి



**ఛత్తీస్‌గఢ్, ఏప్రిల్ 4:** రెండు రోజుల క్రితం పెళ్లి ఘనంగా జరిగింది. ఏమేం కానుకలు వచ్చాయోనని కుటుంబసభ్యులంతా కలిసి గిఫ్ట్ ప్యాక్‌లను విప్పి చూస్తున్నారు. ఇంతలో హోమ్ థియేటర్ కనిపించింది. ఎలా పని చేస్తుందో చూద్దామని అనుకున్నారు. దాని సెట్ చేసి, ఆన్ చేయగానే పెద్ద శబ్దంతో పేలిపోయింది. ఈ ఘటనలో పెళ్లి కొడుకు, అతడి సోదరుడు చనిపోయాడు. ఛత్తీస్‌గఢ్‌లోని కబీర్‌ధామ్ జిల్లా చమరి గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. చమరి గ్రామానికి చెందిన యువకుడు హేమేంద్ర మేరవి, అంజానా గ్రామానికి చెందిన యువతికి శనివారం అంగరంగ వైభవంగా పెళ్లి జరిగింది. బంధుమిత్రులు రకరకాల కానుకలు సమర్పించారు. అయితే సోమవారం ఉదయం కుటుంబసభ్యులంతా కలిసి పెళ్లి గిఫ్టులను ఓపెన్ చేస్తూ సంతోషంగా ఉన్నారు. అంతా సందడిగా ఉంది. కానీ హోమ్ థియేటర్ పేలడంతో ఒక్క క్షణంలో పరిస్థితి మారిపోయింది. పేలుడు ధాటికి ఇంటి పైకప్పు, గోడలు మొత్తం కూలిపోయాయి. హేమేంద్ర ఘటనా స్థలిలోనే చనిపోయాడు. అతడి సోదరుడు రాజ్‌కుమార్‌తో పాటు మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ రాజ్‌కుమార్ చనిపోయాడు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డ వారిలో ఏడాదిన్నర చిన్నారి కూడా ఉన్నాడు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హోమ్ థియేటర్ ప్రమాదవశాత్తు పేలిందా? లేక ఇందులో ఏదైనా కుట్ర దాగి ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తపాకు గన్ పౌడర్ వాసన వచ్చిందని, స్పీకర్లలో పేలుడు పదార్థాలను ఉంచారని కుటుంబసభ్యులు చెప్పారు. స్పీకర్ బాక్సుల్లో పేలుడు పదార్థాలను కూడా పోలీసులు గుర్తించారు. అయితే ఫోరెన్సిక్ రిపోర్టు రాకముందే స్పందించేందుకు పోలీసులు నిరాకరిస్తున్నారు. కొన్ని పేటుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాం.

# ఆంగ్లంలో మాట్లాడితే రూ.89 లక్షల జరిమానా!



**రోమ్, ఏప్రిల్ 4:** అధికారిక వ్యవహారాల్లో ఆంగ్ల భాషను పూర్తిగా నిషేధించే దిశగా ఇటలీ అడుగులు వేస్తోంది. దీనికి సంబంధించిన బిల్లును ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ నేతృత్వంలోని బ్రదర్స్ ఆఫ్ ఇటల్లీ పార్టీ తీసు కొచ్చింది. ఇది చట్టంగా అమలులోకి వస్తే అధికారిక కార్యకలాపాలన్నీ ఇటలీ భాషలోనే కొనసాగించాలి. ఆంగ్లంగానీ ఇతర భాషల్ని గానీ అధికారిక కార్య కలాపాల్లో వినియోగిస్తే లక్ష యూరోల(సుమారు రూ.89 లక్షలు) వరకూ జరిమానా విధిస్తారు. ఈ బిల్లుకు ప్రధాని మద్దతు తెలిపారు. అయితే, దీనిపై ఇంకా పార్లమెంట్‌లో చర్చ జరగలేదు. విదేశీ భాషల వాడకం వల్ల తమ మాతృభాష ఇటాలియన్ అంతరించిపోయే ప్రమాదమున్నదని ఆ బిల్లులో పేర్కొన్నారు. కొత్త బిల్లు ప్రకారం ప్రభుత్వ అధికారులకు ఇటాలియన్ భాషపై పట్టుండాలి. రాయడం, చదవడం రావాలి. అన్ని కార్యాలయాల్లో విదేశీయులతో మాట్లాడేటపుడు ప్రాథమిక భాషగా ఇటాలియన్‌ను ఉపయోగించాలి. దేశంలో వస్తు, సేవల ప్రచారం కోసం ఇటాలియన్ భాష తప్పనిసరి. ఈ నిబంధనలను అతిక్రమిస్తే ఐదువేల యూరోల నుంచి లక్ష యూరోల వరకూ జరిమానా విధించే వీలుంది.

# హింస చెలరేగిన ప్రాంతాల్లో పశ్చిమ బెంగాల్ గవర్నర్ పర్యటన



**కోల్‌కతా, ఏప్రిల్ 4:** శ్రీరామనవమి సందర్భంగా హింసాకాండ జరిగిన ప్రాంతాల్లో పశ్చిమబెంగాల్ గవర్నర్ డాక్టర్ సివి ఆనంద్‌బోస్ పర్యటించారు. హుగ్లీ జిల్లాలోని రిష్ర, సేరంపూర్‌లలో పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పరిస్థితిని అదుపు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తాయన్నారు. హింసాత్మక చర్యలకు పాల్పడిన వారిపై దర్యాప్తు సంస్థలు కఠిన చర్యలు తీసుకుంటాయని చెప్పారు. దుండగులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడానికి అనుమతించబోమన్నారు. మూకుమ్మడి దాడులను నిరోధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, మీడియా, ప్రజలు చేతులు కలుపుతాయన్నారు. అన్ని దర్యాప్తు సంస్థలు కఠిన చర్యలు తీసుకుంటాయన్నారు. బెంగాల్ చాలా కాలం నుంచి ఇబ్బందులు పడుతోందని, దీనికి తెర దించుతామని చెప్పారు. పోలీసు ఉన్నతాధికారులతోనూ, స్థానికులతోనూ మాట్లాడిన గవర్నర్ ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జి20 సమావేశంలో పాల్గొనేందుకు డార్జిలింగ్ వెళ్లిన గవర్నర్ అక్కడి నుండి నేరుగా కోల్‌కతా విమానాశ్రయానికి వచ్చారు. విమానాశ్రయం విమానాశ్రయం నుంచి నేరుగా హుగ్లీ జిల్లాలోని రిష్రాకు చేరుకున్నారు. హింసాత్మక సంఘటనలు జరిగిన రైల్వే గేట్ నెం.4కు వెళ్లారు. రిష్రాలో శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా ఘర్షణలు జరిగాయి. ఈ శోభాయాత్రలో బిజెపి జాతీయ ఉపాధ్యాక్షుడు దిలీప్ ఘోష్, బిజెపి ఎమ్మెల్యే బిమన్ ఘోష్ పాల్గొన్నారు. ఈ ఘర్షణల్లో బిమన్ గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సెరంపూర్‌లో కూడా ఘర్షణలు జరిగాయి. ఈ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. సెక్షన్ 144 అమలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా బీహార్, పశ్చిమబెంగాల్‌లో ఇటీవల జరిగిన అల్లర్లు, హింసాకాండ వెనుక బిజెపి కుట్ర ఉందని శివసేన నేత సంజయ్‌రౌత్ ఆరోపించారు. బిజెపి బలహీనంగా ఉన్న ప్రాంతాల్లోనే అల్లర్లు చెలరేగాయని చెప్పారు.

# బ్రిటిష్ పాకిస్థానీలపై బ్రిటన్ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు




లండన్, ఏప్రిల్ 4: బ్రిటిష్ హోం సెక్రటరీ సువెల్లా బ్రేవర్మన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పాకిస్తానీ పురుషులు ఇంగ్లీష్ అమ్మాయిలపై అత్యాచారాలు చేస్తున్నారని ఆరోపించారు. బాలికలపై లైంగిక దాడులు చేస్తున్న గ్రూమింగ్ గ్యాంగ్స్ ఆగడాలు పెరిగిపోయాయని, ఇందులో బ్రిటిష్ పాకిస్తానీ పురుషులు కూడా ఉన్నారని చెప్పారు.

పిల్లలపై లైంగిక వేధింపులను అంతం చేయడానికి కొత్త ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఇంగ్లీష్ బాలికలను వెంబడించడం, అత్యాచారం చేయడం, మత్తు పదార్థాలు ఇవ్వడం, హాని చేయడం వంటి వాటికి పాల్పడే గ్రూమింగ్ గ్యాంగ్‌లలో సభ్యులుగా బ్రిటిష్ పాకిస్తానీ పురుషులు ఉంటున్నారు అని చెప్పారు. స్కైన్యూస్ సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. తన వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత వచ్చినా ఆమె వెనక్కి తగ్గలేదు. ఇంగ్లీష్ అమ్మాయిలు టార్గెట్ అవుతున్నారు. లైంగిక దాడికి గురవుతున్నారు. ఇందులో బ్రిటిస్ పాకిస్తానీ ముఠాల హస్తం ఉంది అని ఆరోపించారు.

బ్రిటిష్ పాకిస్థానీ మగవారు బ్రిటిష్ విలువలకు పూర్తిగా విరుద్ధమైన సాంస్కృతిక విలువలను కలిగి ఉంటారు. స్త్రీలను అవమానకర రీతిలో చూస్తారు. హేయమైన విధానాలను అనుసరిస్తారు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# నాటో కూటమిలోకి ఫిన్లాండ్

**బ్రస్సెల్స్, ఏప్రిల్ 4:** నాటో కూటమిలోకి 31వ సభ్యదేశంగా ఫిన్లాండ్ చేరింది. ఈ విషయాన్ని కూటమి సెక్రటరీ జనరల్ జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ అధికారికంగా ప్రకటించారు. ఫిన్లాండ్ చేరికకు తొలుత అభ్యంతరం చెప్పిన తుర్కియే, తర్వాత సుముఖత వ్యక్తం చేయడంతో ఈ ఐరోపా దేశానికి మార్గం సుగమమైంది. ఉక్రెయిన్‌పై



రష్యా ప్రత్యేక సైనిక చర్య అనంతరం భవిష్యత్తులో తమపైనా దాడులు జరగొచ్చన్న భయంతో ఫిన్లాండ్, స్వీడన్‌లు నాటోలో చేరేందుకు దరఖాస్తులు చేసుకున్నాయి. స్వీడన్ సభ్యత్వ ప్రక్రియ కూడా రానున్న నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని ఓ కేఫ్‌లో సైనిక బ్లాగర్ తతాస్కీపై జరిగిన బాంబు దాడి వెనుక ఉక్రెయిన్ హస్తం ఉందని రష్యా ఆరోపించింది. దీన్ని ఉగ్రవాద చర్యగా పేర్కొంది. దాడిలో క్రెమ్లిన్‌కు అనుకూలంగా సైన్యంపై విశ్లేషణలు చేసే 40 ఏళ్ల తతాస్కీ మృతి చెందారు. మరో 30 మందికి గాయాలయ్యాయి. రష్యా ఆరోపణలను ఉక్రెయిన్ ఖండించింది. మరోవైపు బాంబు పేలుడకు కారణమైన నిందితురాలిని రష్యా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆమె పేరు దార్యా త్రోపోవా అని తెలిపారు. తతాస్కీకి దార్యా ఓ బాంబు ఉన్న ఓ బొమ్మను బహుమతిగా ఇచ్చిందని, అది పేలడంతోనే బ్లాగర్ మృతి చెందారని అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని దార్యా ధృవీకరించిందని, అయితే ఆ బొమ్మను తనకు ఎవరు ఇచ్చారన్న విషయాన్ని తర్వాత వెల్లడిస్తానని ఆమె పేర్కొందని చెప్పారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఇండిగో విమానం అత్యవసర ల్యాండింగ్

**శంషాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** బెంగళూరు నుండి వారణాసి వెళ్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో శంషాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. ఈ సంఘటన మంగళవారం ఉదయం జరిగింది. బెంగళూరు నుండి 137 మంది ప్రయాణికులతో ఇండిగో విమానం వారణాసికి బయలుదేరింది. మార్గమధ్యంలో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో దీనిని గమనించిన పైలట్ అప్రమత్తమై విమానాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. చాకచక్యంగా వ్యవహరించిన పైలట్ విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. దీంతో విమానంలోని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. మరమ్మతుల చేశా తిరిగి గం.8-15లకు ఇక్కడి నుండి బయలుదేరి వారణాసి వెళ్లింది.

## పేపర్‌లీకేజిలపై ప్రభుత్వానిదే నైతిక బాధ్యత

### తప్పును సరిదిద్ది.. కొత్తవారిని నియమించాలి

### తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని సిఎం కెసిఆర్ ఇంత జరుగుతున్నా తమకేమీ



పట్టనట్టు వ్యవహరిస్తున్నారని తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ మండిపడింది. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'పేపర్ లీకేజీ -టిఎస్‌పిఎస్సీ విశ్వసనీయత -నిరుద్యోగుల భవిష్యత్‌' అనే అంశంపై ప్రెస్‌మీట్ నిర్వహించారు. దీనికి కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కె.చక్రధరరావు, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ హరగోపాల్, మాజీ ఐఎఎస్ అకునూరి మురళితోపాటు పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆకునూరి మురళి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పేపర్ లీకేజీకి పాల్పడ్డవారినే ఇంకా కొనసాగిస్తున్నారని వారిని తొలగించి వారిస్థానంలో కొత్తవారిని నియమించాలన్నారు. అందులో టిఆర్ఎస్ నాయకులను కాకుండా ప్రొఫెసర్లు, మాజీ ఐఎఎస్,ఐపిఎస్‌లను పెట్టి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కెసిఆర్ తన తీరు మార్చుకోకపోతే శ్రీలంకలో రాజపక్సేను తరిమినట్లే తెలంగాణ ప్రజలు ఆయన్ను తరిమికొడతారని ఎద్దేవా చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు వస్తాయని ఆశించిన యువతకు నిరాశే మిగిలిందన్నారు. ఎనిమిదేళ్లుగా ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా ఇప్పుడు ఎందుకు హడావిడి చేస్తున్నారో చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఆందోళనలు జరుగుతున్నా కెసిఆర్ పట్టించుకోకుండా రాజకీయాలు చేయడమేంటని ప్రశ్నించారు. ఈసమావేశంలో ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ,సోమయ్య, లింగారెడ్డి, వేణుగోపాల్, అశోక్‌కుమార్, రవీందర్, ప్రదీప్, రామకృష్ణ, పరుశరాం తదితరులు పాల్గొన్నారు.

## రూ.4,121 కోట్ల డివిడెండ్ ప్రకటించిన ఎన్టీపిసి

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** గత 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) 4,121.08 కోట్ల రూపాయల మేర మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఈ మొత్తాన్ని తన వాటాదారులకు చెల్లించింది. ఈ విధంగా చెల్లించిన డివిడెండ్ కంపెనీ యొక్క పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో (వాటాధనం) 42.50 శాతం అని ఎన్టీపీసీ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్టీపీసీ డివిడెండ్ చెల్లించడం ఇది వరుసగా 30వ సంవత్సరం కావడం విశేషం. కాగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కింద ఎన్టీపీసీ దేశంలోనే అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తిదారుగా ఉంది. దేశంలోని మొత్తం విద్యుత్‌లో 24 శాతం వాటాను ఎన్టీపీసీ కలిగి కీలక పాత్ర పోషిస్తోంది. ఎన్టీపీసీలో ఉత్పత్తి అయ్యే 71594 మెగావాట్ల విద్యుత్‌లో దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలకు 18251.32 మెగావాట్లు, పాశ్చాత్య ప్రాంతాలకు 16298.5 మెగావాట్లు, దక్షిణాది రాష్ట్రాలకు 9925.18 మెగావాట్లు, తూర్పు రాష్ట్రాలకు 13691 మెగావాట్ల మేర సరఫరా చేస్తోంది. అదే విధంగా దేశ వ్యాప్తంగా ఎన్టీపీసీకి 63 స్టేషన్లు ఉండగా, ఇందులో 26 బొగ్గు ఆధారిత, 7 గ్యాస్ ఆధారిత, ఒక హైడ్రో, ఒక చిన్న హైడ్రో, 27 సోలార్ పివి, ఒక విండ్ ఆధారిత స్టేషన్లు ఉండగా, వీటన్నింటి ప్రస్తుత సామర్థ్యం 71594 మెగావాట్లు కాగా, మరో 25 జాయింట్ వెంచర్ స్టేషన్లు 8 బొగ్గు, 4 గ్యాస్ ఆధారిత స్టేషన్లు కాగా, 8 హైడ్రో, ఒక చిన్న హైడ్రో, 2 విండ్, 2 సోలార్ పివి స్టేషన్లు ఉన్నాయి.

## మూడు నెలల పాపకు ఉరేసి..

### ఆత్మహత్యకు పాల్పడిన దంపతులు

**చేవెళ్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** తల్లిదండ్రులు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడడమే కాకుండా అంతకుముందు తమ మూడు నెలల పసిపాపకు సైతం ఉరేసి ఉసురు తీసిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. చేవెళ్ల మండలం దేవరపల్లికి చెందిన అశోక్, అతని భార్య అంకిత మంగళవారం తెల్లవారు జామున వారి ఇంట్లో తెలుత తమ మూడు నెలల పసిపాపకు ఉరేసి ఆ తర్వాత వారు ఆత్మహత్యచేసుకున్నారని తెలిపారు. దేవరపల్లికి చెందిన అశోక్ అలూరుకు చెందిన అంకిత ప్రేమించి పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. ఆ దంపతులకు మూడు నెలల క్రితం పాపకు జన్మనిచ్చింది. అయితే పాప పుట్టినప్పటి నుండి అంకిత తల్లిగారింట్లోనే ఉండేది, అశోక్ వెళ్లికి పెళ్లి నిశ్చయం కావడంతో అంకిత దేవరపల్లికి వచ్చిందని తెలిపారు. దేవరపల్లిలో శుక్రవారం నిశ్చితార్థం చేశారు. సోమవారం అన్నదమ్ములైన అశోక్, రాఘవేందర్ కూరగాయాలను తీసుకుని నగరంలోని మార్కెట్‌కు వెళ్లారు. కూరగాయలు విక్రయించి వస్తూ భార్య అంకిత కోసం అశోక్ బిర్యానీ తీసుకున్నాడు. సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు ఇంటికి చేరుకున్నారు. అశోక్ భార్య అంకితతో కలిసి గదిలోకి బిర్యాని తీసుకుని వెళ్లిపోయారు. రాఘవేందర్ తాను పడుకుంటానని వారి గదిలోకి వెళ్లి పడుకున్నారు. అయితే భార్యభర్తలు అశోక్, అంకిత ఇంట్లోని టివి సౌండ్‌ను ఎక్కువగా పెట్టుకుని ఇంట్లో ఉరివేసుకున్నారు. ముందుగా పసిపాపకు ఉరేశారు. టివి సౌండ్ ఎక్కువగా రావడంతో రాఘవేందర్ గట్టిగా తలుపులు నెట్టిన రాకపోవడంతో అనుమానం వచ్చి తలుపులను తోసి లోపలికి వెళ్లగా ఉరివేసుకుని వేలాడుతున్న అంకిత, మూడు నెలల పాపను చూశారు. అశోక్‌ను కూడా కిందకు దింపగా కొనఊపిరితో ఉన్నట్లుగుర్తించి ఆ తర్వాత మృతి చెందాడు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.



అశోక్, అంకిత (ఫైల్)

## ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కొప్పుల, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి, ఏఎస్ అధికారులు భారతి హొలికేరి, బి.శైలజ తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** అన్నివర్గాల మాదిరిగానే ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ శాఖ ఆధ్వర్యంలో తెలం గాణ ట్రాన్స్ ఉత్సవ కార్యక్రమానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ట్రాన్స్ ఉత్సవం జరుపుకోవడం ఎంతో అభినందించదగ్గ విషయ మన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'సమగ్ర కుటుంబ సర్వే' ప్రకారం మన రాష్ట్రంలో సుమారు 58,918 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నట్లు తేలిందని, రాష్ట్రంలో ఇప్పటివరకు సుమారు 400 మంది ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు గుర్తింపుకార్డులను జారీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడానికి 19మంది సభ్యులతో రాష్ట్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో 'ప్రత్యేక హెల్ప్‌డెస్క్' ఏర్పాటుతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అన్నారు. ప్రభుత్వం మంచి నిర్ణయాలు తీసుకుంటోందని, అందరూ సహకరించాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కె.వాసుదేవరెడ్డి, మహిళా శిశుసంక్షేమ శాఖ, సీనియర్ సిటిజన్ల శాఖ ప్రత్యేక కార్యదర్శి భారతి హొలికేరి, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్‌ల సంక్షేమం శాఖ రాష్ట్ర కమిషనర్ బి.శైలజ, జాయింట్ డైరెక్టర్(స్కీమ్స్) కెఆర్ఎస్.లక్ష్మీదేవి, జాయింట్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) సునంద, అసిస్టెంట్‌డైరెక్టర్ రాజగోపాల్ పాల్గొన్నారు.

### సిఎం కెసిఆర్ చేతుల మీదుగా

## లిమ్కా బుక్ ప్రశంసాపత్రాన్ని అందుకున్న ఎంపి సంతోష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 4:** 'ఒకే గంటలో అత్యధిక మొక్కలు నాటడం' అనే బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టినందుకుగానూ 'గ్రీన్ ఇండియా ఛాలెంజ్' సృష్టికర్త, రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ లిమ్కాబుక్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని మంగళవారం ప్రగతి భవన్‌లో లిమ్కాబుక్ రికార్డ్స్ ఎడిటర్ వత్సాల కౌల్ బెనర్జీ లిమ్కాబుక్ ప్రశంస పత్రాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేతుల మీదుగా జోగినిపల్లి సంతోష్‌కుమార్‌కు



అందించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సంతోష్‌కుమార్, మాజీ మంత్రి ఎమ్మెల్యే జోగు రామన్న, సిఎం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్, లిమ్కాబుక్ రికార్డ్స్ ఎడిటర్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా దుర్గానగర్‌లో 2021 జూలై 4వ తేదిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్తం ఎంపి సంతోష్‌కుమార్ చొరవతో గంట సమయంలో 16,900 మంది భాగస్వామ్యంతో 3,54,900 మొక్కలు నాటినట్లు లిమ్కాబుక్ రికార్డ్స్ సంస్థ తెలిపింది. ఇప్పటి వరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు 21 మొక్కలు నాటినట్లు సంస్థ వివరించింది.

ఈ సందర్భంగా ఎంపి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌కు చోటు లభించడం, సిఎం కెసిఆర్ చేతుల మీదుగా రికార్డు ప్రతిని అందుకోవడం మరింత బాధ్యత పెంచిందన్నారు. లిమ్కాబుక్‌లో చోటు దక్కడానికి ప్రధాన కారణం ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. కెసిఆర్ స్ఫూర్తితో తన భర్తడే సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా భారీగా మొక్కలు నాటాలనే సంకల్పం తీసుకుని విశేష కృషి చేసి ఒక గంటలోనే మూడున్నర లక్షల మొక్కలు నాటించామన్నారు. జోగు రామన్న, నెల రోజుల పాటు విశేష కృషి చేసి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం మూలంగానే ఈ రికార్డు సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ రికార్డును ఎమ్మెల్యే జోగురామన్న, ఈనేల పచ్చగా ఉండాలని అవిశ్రాంతంగా శ్రమిస్తున్న ప్రకృతి ప్రేమికులు సాలుమారద తిమ్మక్క, వనజీవి రామయ్య, జాదవ్ పయాంగ్‌తో పాటు గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటిన ప్రతి ఒక్కరికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రతినిధి సంజీవ రాఘవలు పాల్గొన్నారు.

## బహుమతుల పేరిట అమాయకులకు టోకరా

### సిసిఎస్‌కు చిక్కిన నైజీరియన్ సైబర్ నేరగాడు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** బహుమతుల పేరిట అమాయకులను నిండా ముంచుతూ వారి వద్ద నుంచి లక్షలాది రూపాయలను దండుకుంటున్న నైజీరియాకు చెందిన ఓ సైబర్ నేరగా డిని సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి స్నేహా మెహ్రా మంగళవారం మీడి యాకు వెల్లడించారు. నైజీరియాకు చెందిన ఒనుయ్‌గ్‌బో చిబుజు గుడ్‌విన్ అలియాస్ బాబి (42) కొంత కాలంగా ఢిల్లీలో వుంటూ భారత్‌లో అమాయకులను ఒక ప థకం ప్రకారం బహుమతుల పేరిట మోసం చేస్తున్నాడు. ఈ గోల్‌మాల్ వ్యవహారం లో ఇతనికి పశ్చిమ ఆఫ్రికాకు చెందిన బకయోకొ లస్సినా ఇవోరెన్నెతో పాటు ఈశాన్య రాష్ట్రమైన మేఘాలయకు చెందిన షోమా పుర్కయాస్త అలియాస్ షోమా ప్రసాద్‌లు సహకరించే వారు. వీరిద్దరితో కలిసి బాబి కొంత కాలంగా దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారిని ఫ్రెండ్ రి క్వెస్ట్ పేరిట మాటలు కలిపి ఆనక స్నేహితుడుగా చలామణి అవుతూ ఆ తరువాత బహుమతు ల పేరిట వారి నుంచి దండిగా డబ్బులు గుంజేవాడు. దీని తరువాత వీటిని తన సహచరులు ఇద్దరికి పంపేవాడు. ఇందుకుగానూ ఇతనికి 20 శాతం కమీషన్ అందేది. హైదరాబాద్‌లో వెలు గు చూసిన కొన్ని కేసులకు సంబంధించి విచారణ చేసిన సైబర్ క్రైం పోలీసులు పశ్చిమ ఆఫ్రికాకు చెందిన బకయోకొ లస్సినా ఇవోరెన్నెతో పాటు మేఘాలయకు చెందిన షోమా పుర్కయాస్తను ఇటీవలే అరెస్టు చేశారు. కాగా పరారీలో వున్న బాబీ ఢిల్లీలో వున్నాడన్న సమాచారం మేరకు అక్కడికి వెళ్లిన సైబర్ క్రైం బృందం ఇతన్ని అరెస్టు చేసింది. ఈ సందర్భంగా ఇతని వద్ద నకిలీ బ్యాంకు పాస్ పుస్తకాలతో పాటు తాను అమెరికా, లండన్‌లో వుంటున్నట్లు నమ్మించేలా తప్పుడు పత్రాలను జప్తు చేశారు. నిందితుడిని రిమాండుకు తరలించారు. ఎసిపి ప్రసాద్ నేతృత్వంలోని పోలీసు బృందం ఈ కేసును విచారిస్తోంది.

## సిఎన్‌ఎపిఎస్ ఒలింపియాడ్‌లో నారాయణ విద్యార్థుల జైత్రయాత్ర

హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా జరిగిన సీఎన్‌ఏపీఎస్-2022-23 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు అద్భుత ప్రతిభతో ఆకట్టుకున్నారు. ఈ పరీక్షను రెండు విభాగాల్లో నిర్వహించారు. 1వ తరగతి నుంచి 10వ తరతి వరకు నిర్వహించి ఐ సీరీస్ విభాగంలో జాతీయ స్థాయిలో 49 మంది నారాయణ విద్యార్థులు మొదటి 3 ర్యాంకుల్లో స్థానం(1వ ర్యాంక్ 11 మంది, 2వ ర్యాంక్ 17 మంది, 3వ ర్యాంక్ 21 మంది) సాధించారు. జాతీయస్థాయి సగటులో (32శాతం) టాప్ ఫలితాలను నారాయణ విద్యార్థులే కైవసం చేసుకున్నారు. అంతేకాకుండా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు నిర్వహించిన ఓ సీరీస్‌లో జాతీయస్థాయిలో 13 మంది నారాయణ విద్యార్థులు మొదటి 3 ర్యాంకుల్లో స్థానం(1వ ర్యాంక్ ఇద్దరు, 2వ ర్యాంక్ 5 మంది, 3వ ర్యాంక్ 6 మంది) సాధించారు. జాతీయస్థాయి సగటు(28.8 శాతం) ర్యాంకులు నారాయణ విద్యార్థులు సాధించటం ఎంతో గర్వకారణమని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ, శరణి నారాయణ పేర్కొన్నారు. నారాయణ స్కూల్స్ నుంచి రికార్డు స్థాయిలో 43,128(34.5శాతం) మంది విద్యార్థులు రెండవ దశ పరీక్షకు అర్హత సాధించగా.. వారిలో జాతీయస్థాయిలో రెండు సీరీస్‌లలో 1 నుంచి 10 ర్యాంకుల్లో 195 మంది అద్భుత ప్రతిభతో ఆకట్టుకున్నారని పేర్కొన్నారు. ఐ మరియు ఓ సీరీస్ విభాగాల్లో మ్యాథ్స్, సైన్స్, అస్ట్రానమీ, నాలెడ్జ్, ఇంగ్లీష్, సోషల్ మరియు సైబర్ వంటి సబ్జెక్టులపై పరీక్షలను నిర్వహించినట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా మరి ఏ ఇతర విద్యాసంస్త ఇలాంటి ఫలితాలు సాధించలేదు. ఈ ఫలితాల ద్వారా భారతదేశంలో నారాయణే నంబర్ 1 అని మరోసారి నిరూపితమైంది. ఈ ఫలితాల ద్వారా సీఎన్‌ఏపీఎస్ చరిత్రలోనే నారాయణ ఓ సువర్ణాధ్యాయం లిఃంచిందని చెప్పటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ పేర్కొన్నారు. స్కూల్ స్థాయి పోటీ పరీక్షల్లో విజయం కోసం ప్రత్యేకంగా సీఓ స్పార్క్, ఒలింపియాడ్, ఈ-టెక్నో, మెడిస్పార్క్ వంటి ప్రోగ్రామ్స్‌తో శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ ప్రోగ్రామ్స్ కోసం ప్రత్యేకంగా అత్యున్నత స్థాయి మెటీరియల్‌ను రూపొందించామన్నారు. అంతేకాకుండా మొన్న విడుదలైన నాసా, ఐఎన్ఎంవో, జేఎస్‌వో, జేఏవో, ఏఎంసీ లోనూ ఒలింపియాడ్‌లలో నారాయణ అగ్రస్థానం కైవసం చేసుకుందని తెలిపారు. ఇలాంటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, విజయాలకై పాటుపడుతున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

### అసాంఘిక శక్తుల దాడుల్లో

## అటవీ శాఖ అధికారులు మరణిస్తే భారీ పరిహారం

### కేటగిరీల వారిగా పరిహారాలను ప్రకటించిన ప్రభుత్వం

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** అటవీ రక్షణలో భాగంగా విధి నిర్వహణలో అసాంఘీక శక్తుల దాడుల్లో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది మరణిస్తే భారీ పరిపరిహారాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో సహా, చాలా రాష్ట్రాల్లో అసాంఘీక దాడుల్లో అటవీశాఖ సిబ్బంది మరణిస్తే పరిహారం అందలేదు, కానీ తొలిసారి విధాన పరమైన నిర్ణయాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి కెసిఆర్, అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతికుమారిలకు పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, అటవీశాఖ ఉద్యోగ సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా కేటగిరిల వారీగా పరిహారాన్ని రూ.లక్షలలో ప్రకటించారు. ఫారెస్టు బీట్ అధికారి, సమానం ర్యాంకు అధికారి మరణిస్తే రూ.30లక్షలు, శాశ్వతంగా ఇబ్బందులు పడితే రూ.20లక్షలు, గాయాల పాలైతే రూ.3లక్షలు. ఫారెస్టు సెక్షన్ అధికారి, డిప్యూటీ రేంజ్ అధికారి, సమాన ర్యాంకు అధికారి మరణిస్తే రూ.45లక్షలు, శాశ్వతంగా ఇబ్బందులు పడితే రూ.25లక్షలు, గాయాలు అయితే రూ.5లక్షలు, ఫారెస్టు రేంజ్ అధికారి, సమానం హోదా ఉంటే మరణిస్తే రూ.50లక్షలు, శాశ్వత అంగవైకల్యం పడితే రూ.40లక్షలు, గాయాలపాలైతే రూ.5లక్షలు, అసిస్టెంట్ కన్జర్వేషన్ ఫారెస్టు అధికారి,డిప్యూటీ కన్జర్వేషన్ అధికారి సమాన ర్యాంకు రూ.75లక్షలు, శాశ్వత అంగవైక్యలం రూ.40లక్షలు, గాయాలపాలైతే రూ.5లక్షలు, ఐఎఫ్ఎస్ అధికారి మరణిస్తే రూ.100లక్షలు, శాశ్వత అంగవైక్యలం రూ.50లక్షలు, గాయాలపాలైతే రూ.6లక్షల రూపాయల నష్టపరిహారం అందివ్వనున్నారు.

## కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌పై వీధికుక్క దాడి

### తీవ్రగాయలు.. ఆసుపత్రికి తరలింపు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** వీధి కుక్కల దాడులు రోజురోజుకూ పెరిగిపోతుండడంతో ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. కుక్కల గుంపులు, గుంపులుగా తిరుగుతుండడంతో బాటసారులు, వాహన చోదకులు భయాందోళనలకు గురువుతున్నారు. వీధి కుక్కలు కనబడితే చాలు పిల్లలు, పెద్దలు ఆ దారిగుండా వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఈ క్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యా లయంలో వీధి కుక్క ఏకంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్‌రెడ్డిపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చిన సంఘటన అలస్యంగా వెలుగుచూసింది. కలెక్టరేట్ కార్యాలయం అవరణలోనే జిల్లా అధికారుల నివాసాలు ఉన్నాయి. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తన క్వార్టర్స్ ఆవరణలో పెంపుడుకుక్కతో కలిసి వాకింగ్ చేస్తున్న క్రమంలో ఓ వీధి కుక్క దాడి చేసింది. శ్రీనివాస్‌రెడ్డి రెండు కాళ్ల పిక్కలను పట్టి కొరికి తీవ్రంగా గాయపర్చింది. అలాగే అడిష నల్ కలెక్టర్ పెంపుడు కుక్కపై సైతం వీధికుక్క దాడి చేసింది. వెంటనే జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని చికిత్స నిమిత్తం అసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అయన నివాసగృహంలో చికిత్స పొందుతున్నారు.

## టార్చిలైట్‌లో రూ.50 లక్షల విలువైన బంగారం

### స్వాధీనం చేసుకున్న కస్టమ్స్ అధికారులు




స్వాధీనం చేసుకున్న బంగారం

**శంషాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** దోహ నుండి వచ్చిన ఓ ప్రయాణికుడు టార్చిలైట్‌లో దాచుకొని తీసుకువచ్చిన 807 గ్రాముల బంగారాన్ని మంగళ వారం ఉదయం కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దోహా నుండి వచ్చిన ఓ ప్రయాణికుడు చార్జబుల్ టార్చ్‌లైట్‌లో 12 ముక్కల బంగారాన్ని ఓ బంగారపు చైను స్వాధీనం చేసుకున్నారు. 807 గ్రాముల బంగారం విలువ అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు 50 లక్షల రూపాయలు ఉంటుం దని తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సచివాలయానికి అంబేద్కర్ పేరు దేశానికే గర్వకారణం

- యుజిసి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ సుఖదేవ్ థోరట్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నగరం నడిబొడ్డున ట్యాంక్‌బండ్‌లో ఉన్న బుద్ధ విగ్రహానికి, నూతనంగా నిర్మించి తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి మధ్యలో భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరుపెట్టడం యావత్ భారతదేశానికే గర్వకారణం, మిగతా రాష్ట్రాలకు మార్గదర్శకం, స్ఫూర్తి అని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ సుఖదేవ్ థోరట్ అన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, సమతా సైనిక్‌దళ్, ఎస్సీ ఎస్టీ ఆఫీసర్స్ ఫోరమ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు భారతదేశానికి మహాత్మాగాంధీ తర్వాత అంతటి మహోన్నతుడు డా. బి.ఆర్.అంబేద్కర్ అని అభివర్ణిస్తూ నూతనంగా నిర్మించిన తెలంగాణ సచివాలయానికి డా. బి.ఆర్.అంబేద్కర్ నామకరణ, 125 అడుగుల భారీ కాంస్య మహావిగ్రహ స్థాపనలను స్వాగతిస్తూ కెసిఆర్ అభినందన కృతజ్ఞతాపూర్వక సభకు ముఖ్యఅతిథిగా పాల్గొనే అవకాశానికి ఆనందిస్తూ కెసిఆర్‌ను ఎంతగానో అభినందించారు. సభకుముందు సమతా సైనిక్‌దళ్ వాలంటీర్లు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను పాటిస్తామని ప్రమాణంచేసి, అనంతరం జెండాను ఎగురవేసి అభినందన వేడుకలను ప్రారంభించిన వాలంటీర్లు, కార్యకర్తలు అంబేద్కర్‌ను ఘనంగా కీర్తిస్తూ పాటలు పాడారు. డిక్కీ జాతీయ అధ్యక్షుడు, ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ నర్రా రవికుమార్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి ప్రారంభోపన్యాసం చేయగా సీనియర్ సంపాదకుడు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి చేయని గొప్పపనిని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిచూపించినందుకు భారతజాతి గర్విస్తోందని, ఆయన నిర్ణయాన్ని ఎంతగానో అభినందించారు. తెలంగాణ ప్రజలు తమ హక్కును సాధించడం, ప్రత్యేక రాష్ట్రం సాకారమైందని, అంబేద్కర్ విగ్రహం క్రియాశీలక శక్తికి స్ఫూర్తి, సామాజిక పరివర్తనకు నాంది అన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3ను ఆధారంగా అసాధ్యమైన తెలంగాణ రాష్ట్ర కలను కెసిఆర్ సాకారం చేశారని ఆయన్ను అభినందించారు. మాజీ చీఫ్ సెక్రటరీ కాకి మాధవరావు మాట్లాడుతూ మనకు వ్యక్తిగతంగా భౌతికంగా, భౌగోళికంగా అనేక గుర్తింపలున్నాయని, మానవుల అన్ని ప్రధాన విలువలను ఒకే వేదికపైకి తీసుకురావడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అని, ముఖ్యమంత్రి సరైన సమయంలో సరైన ఖచ్చిత నిర్ణయం తీసుకున్నారని హర్షాన్ని వ్యక్తపరిచారు. గ్రామోదయ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ టెక్నాలజీ వ్యవస్థాపకుడు ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయంతో ఒక మేధోపరమైన భావవిప్లవాన్ని సృష్టించినట్లయిందన్నారు. ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ ప్రపంచానికి ఆయన అందించిన ఆర్థిక పరిజ్ఞానాన్ని మరోసారి పరిచయం చేయాలని సంకల్పించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. పాశ్చాత్య ప్రపంచంలో ఆల్బర్ట్ ఇన్‌స్టీన్ తన సాపేక్ష సిద్ధాంతానికి ప్రసిద్ధి చెందినట్లే బాబాసాహెబ్



అభినందన సభలో ప్రసంగిస్తున్న సుఖ్‌దేవ్ థోరట్, నర్రారవికుమార్, ఆర్.లింబాద్రి, ఘంటాచక్రపాణి, మల్లేపల్లి లక్ష్మయ్య, కాకిమాధవరావు, ఢిల్లీ వసంత్ తదితరులు

అంబేద్కర్ రచించిన 'ప్రాబ్లమ్ ఆఫ్ రూపీ' గ్రంథం ఆధునిక అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఏరియా ఆఫ్ రిలేటివిటీ సాపేక్ష సిద్ధాంతాన్ని అక్కడి మేధావులు వేలంపాట పాటినట్లు మనం కూడా ప్రాబ్లమ్ ఆఫ్ రూపీ గ్రంథాన్ని వేలంపాట పాడదామని సూచించగా ఈ నిర్ణయానికి అనుకూలంగా ఒక విద్యాసంస్థల చైర్మన్ సురేష్ బెంజమిన్ కోటి రూపాయల ప్రారంభ బిడ్‌గా తన చెక్కును అందించిన విషయాన్ని హర్షధ్వానాల మధ్య ఆయన సభాదృష్టికి తీసుకువచ్చారు. ఈ వేలంపాట ఆరునెలలుగా కొనసాగిస్తూ ప్రపంచంలోని వివిధ దేశాధినేతలను, వ్యాపారవేత్తలను భాగస్వామ్యం చేద్దామని సూచించారు. ఈ అభినందన సభలో పాల్గొన్న రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, అధికారులు, ప్రముఖులు, బుద్ధిజీవులు, మహిళలు, విద్యార్థులు తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరుపెట్టడంతోపాటు ఆయన నిలువెత్తు మహావిగ్రహాన్ని ఏర్పాటు కెసిఆర్ నిర్ణయాన్ని తీర్మానం ద్వారా ముక్తకంఠంతో అభినందించారు.

# రాష్ట్రంలో బిజెపిని ఎదగకుండా అడ్డుకుంటాం

## ప్రజా సమస్యలపై ఉమ్మడి ఉద్యమాలు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని..

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మతోన్మాద బీజేపీని అడుగుపెట్టకుండా అడ్డుకుంటామని ఉభయ కమ్యూనిస్టు పార్టీలు స్పష్టం చేశాయి. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ప్రజా ఉద్యమాలను చేపడతామని.. రాబోయే ఎన్నికల్లో కలిసే ముందుకు సాగుతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. ఇరు పార్టీల మధ్య మరింత ఐక్యత కోసం ఈ నెల 9న హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో రెండు పార్టీలకు చెందిన మండలస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయమైన ముగ్ధూమ్ భవన్‌లో రెండు కమ్యూనిస్టు పార్టీల నాయకులు మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేనితోపాటు జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ.. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేనితోపాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జాన్ వెస్లీ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

బీజేపీ తప్పుడు పద్ధతుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎదిగేందుకు ప్రయత్నిస్తోందని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మండిపడ్డారు. వామపక్ష భావజాలం, తెలంగాణ సాయుధ పోరాటం జరిగిన తెలంగాణ గడ్డపైన బీజేపీని అడుగుపెట్టనివ్వకుండా అడ్డుకుంటామని తమ్మినేని స్పష్టం చేశారు.

# సిఎం కెసిఆర్ ఇచ్చిన వాగ్దానాల్లో 50శాతం కూడా పూర్తి చేయలేదు

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు సిఎం కెసిఆర్ ఇచ్చిన వాగ్దానాలలో 50శాతం కూడా పూర్తిచేయలేదని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాలుగా నోటిఫికేషన్ ఇవ్వకుండా ఇప్పుడు ఆదరాబాదరాగా నోటిఫికేషన్‌లు ఇస్తే లీక్ అయిందన్నారు. రెండు వారా తరువాత సిట్ మేల్కొందా? ఇప్పుడు సభ్యులు, ఛైర్మన్‌ను విచారణ చేస్తున్నారు అన్నారు. కోర్టులో కాంగ్రెస్ వేసిన పిటిషన్‌కు సమాధానం చెప్పేందుకు ఛైర్మన్‌ను విచారిస్తున్నారన్నారు. టెన్త్ పేపర్ లీక్‌పై నిరసన వ్యక్తం చేస్తే యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలను అరెస్టు చేసి జైల్లో పెట్టారు. నిరుద్యోగులు, విద్యార్థులు అంటే ప్రభుత్వం ఎందుకు ఇంత అలసత్యం అన్నారు.

అగ్ర కులాలకు ఆఘమేఘాల మీద రిజర్వేషన్లు పెట్టి..

# 30 యేళ్లు బిసి ఉద్యమాన్ని పట్టించుకోరా?

## జంతర్ మంతర్ ధర్నాలో ఎంపి.ఆర్.కృష్ణయ్య ఫైర్

**హైదరబాద్, ఏప్రిల్ 4,ప్రభాతవార్త:** అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిన అగ్రకులాలాకు ఆఘమేఘాలమీద ఒకేరోజులు బిల్లుపెట్టి10శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్రప్రభుత్వం ..బిసి రిజర్వేషన్లు కొరకు 30ఏళ్లుగా పోరాడుతున్నా కేంద్రప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని దీనిపై బిజెపి నేతలు సమాధానం చెప్పాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు మంగళవారం జాతీయ బిసిసంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలోనిపార్లమెంట్ సమీపంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం జంతర్‌మంతర్ వద్ద మహాధర్నా కొనసాగించారు. దీనికి చాలామంది సర్పంచులు,ఎంపిటిసిలు, జెడ్పీటీసిలు ,బిసి సంఘాల నాయకులు పెద్దఎత్తున హాజరై బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టాల్సిందేని నినదించారు. ఈసందర్భంగా ఓట్లు బిసిలవి ..సీట్లు అగ్రకులాలకా ..రాజ్యాధికారంలో వాటా కావాలంటే నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లోబిసి బిల్లు పెట్టి చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు పెట్టాలని ,బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని ప్రైవేట్ రంగంలో ఎస్సీ,ఎస్టీ,బిసిలకు రిజర్వేషన్లు పెట్టాలని డిమాండ్ చేశారు.

# ప్రధాని పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేయండి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ఈనెల 8న తేదిన ప్రధాన మంత్రి నరేంద్రమోడి రాష్ట్ర పర్యటనకు వస్తున్న నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి ప్రధాని పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన సమన్వయం సమావేశానికి సిఎస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి ప్రధాని పర్యటనను విజయవంతంచేయాలన్నారు. పోలీసు శాఖ బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రత ఏర్పాట్లు శాంతిభద్రతలు, ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాట్లు చేయలన్నారు. తగినన్న అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు.

# కుక్కల నియంత్రణకు హైలెవెల్ కమిటీ సిఫార్సులు.. వెంటనే అమలుకు చర్యలు

## మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** గ్రేటర్ పరిధిలో కుక్కల నియంత్రణకు ఏర్పాటైన కమిటీ సభ్యులు సిఫార్సు చేసిన 26 అంశాలలో 25 అంశాలు అమలు చేయాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జోనల్ కమిషనర్లు, శానిటేషన్ అదనపు కమిషనర్, హైలెవల్ కమిటీ సభ్యులు కలిసి మేయర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆర్థిక పరమైన అంశాలను కౌన్సిల్‌లో తీర్మానం చేసి ప్రభుత్వం ఆమోదానికి పంపించడం జరుగుతుందని, మిగితా అంశాలను వెంటనే అమలు చేసేందుకు అధికారులను కోరారు. కుక్కల నియంత్రణ చర్యలతో పాటు శానిటేషన్ మెరుగుపరిచేందుకు వచ్చే వారం ఏర్పాటు చేసే సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. హైలెవల్‌కమిటీ సిఫార్సు చేసిగన 26 అంశాలలో 25 అంశాలు తక్షణం అమలు చేయడం జరుగుతుందన్నారు. అందులో లేటెస్ట్ లాప్రోస్కోపి ద్వారా సర్జరీ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు ద్వారా చేపట్టాలని సభ్యులు సిఫార్సు చేసిన అంశం మినహా అన్ని అంశాలు యుద్ధ ప్రాతిపదికన అమలుకు చర్యలు తీసుకుంటామని మేయర్ అన్నారు.

సి అండ్ డి వ్యర్థాలు కూడా వెనువెంటనే తీసుకునిపోవడం లేదని కార్పోరేటర్‌లు ఆరోపించారు. వాహనాలు కూడా సరిపోకపోవడంతో వారం రోజుల్లో సర్కిల్‌కు రెండు చొప్పున, చిన్న, పెద్ద వాహనాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని మేయర్ ఏజెన్సీలను ఆదేశించారు. రంజాన్ పండగ సందర్భంగా సి ఆండ్ డి గార్బేజ్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కార్పోరేటర్‌లను మేయర్ కోరారు. ఈ సమావేశంలో హైలెవల్ కమిటీ సభ్యులు రాజశేఖరరెడ్డి, శ్రవణ్, రజిత, సిఎన్‌రెడ్డి, గీత, ప్రవీణ్, మిర్జా, సయ్యద్ సోహెల్ ఖాద్రీ, పృ, జోనల్ కమిషనర్లు రవికిరణ్, శంకరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పంకజ, మమత, అశోక్‌సామ్రాట్, చీఫ్ వెటర్నరీ అధికారి వకీల్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మీ చేతగానితనాన్ని బిజెపిపై నెడతారా?

- వరుస పేపర్లు లీకవుతుంటే సిఎం ఏం చేస్తున్నారు?
- రబ్బర్ స్టాంపుల్లా మంత్రులా?: బిజెపి ఎంపి లక్ష్మణ్



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న బిజెపి ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే రాష్ట్రంలో సిఎం ఉన్నాడా? అసలు పాలన ఉందా? అన్న అనుమానం కలుగుతుందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మొన్న టిఎస్‌పిఎస్ పేపర్ లీకేజీ అయిందని, నిన్న టెన్త్ క్లాస్ తెలుగు ప్రశ్నాపత్రం లీకైందన్నారు. ఈ రోజు హిందీ పేపర్ లీకైందని, రాష్ట్రంలో అసలు ఏం జరుగుతుందో అర్థం కానీ పరిస్థితి నెలకొందన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో పరీక్షల లీకేజీ సర్వసాధారణంగా మారినట్లు కనిపిస్తుందన్నారు. పరీక్షలంటే లెక్కలేని తనం కనిపిస్తుందన్నారు. గత యేడాది ఇంటర్మీడియట్ జవాబు పత్రాల మూల్యాంకనంలో తప్పిదాలతో 27 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు.

రెండు సంవత్సరాల క్రితం పేపర్ లీకైందని, జవాబుపత్రాల బండిళ్లురోడ్లపై ప్రత్యక్షమవుతున్నా పట్టించుకోని దుస్థితి ఉందన్నారు. పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించలేని, చేతగానీ ప్రభుత్వం ఉంటే ఎంత ఊడితే ఎంత? అని ప్రశ్నించారు. పరీక్షల నిర్వహణ బాధ్యత వహించాల్సిన బిఆర్ఎస్ ప్రభుత్వం జరిగిన తప్పిదాలను బిజెపిపై నెట్టే కుట్రకు పాల్పడటం సిగ్గు చేటు, బిఆర్ఎస్ చేతగాని తనానికి నిదర్శనం అన్నారు.

తండ్రి కొడుకులను నెయ్యి మీద ఉన్న శ్రద్ధ పాలనపై పాలనపై లేదన్నారు. నెయ్యి అంటే తీహార్ జైలులో ఉన్న సుఖేష్ చెబితే తెలిసింది. డ్రగ్స్, పత్రాలు, భూములు, దొంగ సారాతో దందాతో సంపాదించిన డబ్బులు చాలడం లేదన్నారు. బిఆర్ఎస్ నేతలు పేపర్ లీకేజీ మీద పడ్డారు. కార్పోరేట్ శక్తులను అమ్ముకుని కోట్లు సంపాదిస్తూ ప్రభుత్వ, చిన్న పాఠశాలలో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. బాధ్యులైన మంత్రులను కేబినెట్ నుంచి తొలగించాలని, టిఎస్‌పిఎస్‌సి టెన్త్ పేపర్ల లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# సంపన్న వర్గాలకు కొమ్ముకాస్తోన్న మోడీ

## మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరేంద్రమోడి సంపన్న వర్గాల వారికి కొమ్ముకాస్తున్నారని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మండిపడ్డారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దేశ ఎన్నికల ఖర్చు భరిస్తారని ఒక ప్రముఖ జర్నలిస్టు చెప్పారు. అయితే ఈ కెసిఆర్ 2014 ముందు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఎన్నికల అఫిడవిట్‌లో కెసిఆర్ ఆస్తుల వివరాలు అందరికి తెలుసునన్నారు. రాష్ట్రాన్ని కెసిఆర్ దోచుకున్నారని అన్నారు. 2014కి ముందు కెసిఆర్‌కి ఫాం హౌజ్ ఎందుకు లేదు, ఇప్పుడు ఎట్లా వచ్చిందన్నారు. 2014కి ముందు కెసిఆర్ ఎకరానికి కోటి రూపాయలు ఎందుకు రాలేదు, ఇప్పుడు ఎట్లా కోటి రూపాయలు వస్తుందన్నారు. ప్రతిపక్షాలు కూటమికి కెసిఆర్ ఛైర్మన్ చేస్తే 2024 ఎన్నికల ఖర్చు చేసేటంత డబ్బులు ఎక్కడివి అన్నారు. దేశంలో కెసిఆర్ అంత అవినీతి పరుడు లేరని మోడి, అమిత్ షాలు అన్నారని, మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ హయాంలో స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలు సిబిఐ, ఈడి సంస్థలు ఏర్పాటు చేశారన్నారు. ఈ రోజు ఆ సంస్థలు ఈ కనుసన్ననలో పనిచేస్తున్నాయన్నారు.

2014 ఎన్నికల్లో నల్లధనం తీసుకుని వస్తామని చెప్పారు. ఇప్పటి వరకు నల్లధనం వచ్చిన వివరాలు ఇవ్వాలన్నారు. 2014లో స్విస్ బ్యాంకులో రూ.14వేల కోట్లు ఉంటే 2022నాటికి రూ.34కోట్లు ఉన్నాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని తీసుకుని వచ్చిందని, ఫిరాయింపుల చట్టాన్ని సవరించాలనే ఆలోచన చేయకుండా దానిలోని లొసుగులని ఉపయోగించుకుని ఎనిమిది రాష్ట్రాలలో ప్రభుత్వాలను కొల్లగొట్టారన్నారు. జిఎస్‌టి పన్నుల వసూళ్లపై గొప్పలు చెపుతున్నారని, పన్నులు 70శాతం సామన్య, మద్యతరగతి ప్రజలుకడుతుంటే 30శాతం సంపన్నులు కడుతున్నారన్నారు. దేశంలో పన్ను కట్టేవాళ్లు 10శాతం మంది ఉన్నారా అన్నారు. రాహుల్‌గాంధీ సూరత్ కోర్టుకు వెళ్లినప్పుడు మా నాయకులు వెళితే ప్రభావితం చేయడానికి అని బిజెపి వాళ్లు అనడం సిగ్గుచేటు అని, ప్రభావింతం చేయగలిగితే పార్టీ అయితే డిస్క్వాలిఫై కాక పోవుగదా అన్నారు. ఎందుకు? ఏవిధంగా జరిగిందో ప్రజలు గమనించడం లేదనుకోవడం బిజెపి నాయకుల భ్రమ అన్నారు.

# హనుమాన్ జయంతి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

## హైదరాబాద్‌లో పోలీసు పహారా

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి వేడుకలకు పోలీసులు భారీ ఏర్పాట్లు చేశారు. గురువారం నాడు ఈ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతు న్నా హైదరాబాద్‌లో జరిగే ఉత్సవాలే హైలైట్‌గా నిలుస్తాయి. గౌలిగూడలోని రాం మందిర్ నుంచి సికింద్రాబాద్ తాడ్‌బండ్‌లో గల హనుమాన్ దేవాలయం వరకు 12 కిలోమీటర్ల దూరం వరకుసాగే ఊరేగింపులో వేలాది మంది ప్రజలు పాల్గొనడం తెలిసిందే. ఇందుకోసం నగర పోలీసు విభాగం తరపున ఎనిమిది వేల మంది పోలీసు లను బందోబస్తు కోసం నియమించారు. ఇదే సమయంలో ఊరేగింపు సాగే మార్గాలలో పరిమిత గంటల పాటు ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. జంట నగరాలలో గణేష్ ఉత్సవాలు, బోనాల వేడుకల తరువాత ఆ స్థాయిలో జరిగే హనుమాన్ జయంతి ఉత్సవాలకు సర్వం సిద్దమయ్యింది. హనుమాన్ జయం తిని అన్ని దేవాలయాలలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుండడం తెలిసిందే. దీంతో పాటు అనేకచోట్ల ఊరేగింపులు నిర్వహించడం కూడా విదితమే. ఇందులో భా గంగా నగరంలోని గౌలిగూడలో గల రాం మందిర్ నుంచి సికింద్రాబాద్‌లో గల తాడ్‌బంద్ హనుమాన్ దేవాలయం వరకు హనుమాన్ జయంతి విజయయాత్ర పేరిట ఊరేగింపు నిర్వహిస్తారు. సంఘ్ పరివార్ ఆధ్వర్యంలో సాగే ఈ ఊరేగింపులో ఆయా ప్రాంతాల నుంచి ఇంకొన్ని ఊరేగింపులు కలుస్తుంటాయి. పాతబస్తీలోని పలు ప్రాంతాలతో తూర్పు, పశ్చిమ, ఉత్తర, మధ్య మండలాల నుంచి కూడా ఊరేగింపులు వస్తూ ప్రధాన ఊంరేగింపులో కలుస్తాయి. ప్రధాన ఊరేగింపు రాం మందిర్ ను ంచి ఉదయం 11.30 గంటల ప్రాంతంలో ప్రారంభమవుతుంది. రాత్రి ఎనిమిది లేదా తొమ్మిది గంటల సమయంలో ఈ ఊరేగింపు తాడ్‌బండ్‌లోని హనుమాన్ దేవా లయం వద్దకు చేరుకోవడంతో ఉత్సవాలు ముగుస్తాయి. గౌలిగూడ నుంచి పుత్లిబౌలి చౌరస్తా, రాంకోఠి, కాచిగూడ ఎక్స్‌రోడ్, నారాయణ గూడ, వైఎంసిఐ చౌరస్తా, చిక్క డపల్లి ఎక్స్‌రోడ్, అశోక్‌నగర్, గాంధీనగర్, వైస్రాయ్ హోటల్ వెనుకభాగాన గల రహదారి. బన్సీలాల్‌పేట్, కవాడిగూడ, బైబుల్ హౌస్, రాంగోపాల్ పేట్ పాత పో లీసు స్టేషన్, ప్యారడైజ్, బోయిన్‌పల్లి ఎక్స్‌రోడ్ మీదుగా తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయానికి ఊరేగింపు సాగుతుంది. కాగా కరోనా వేళ 2020, 2021లలో ఈ వే దుకలకు సర్కారు అనుమతి ఇవ్వలేదు. గత ఏడాది ఈ వేడుకలకు అనుమతి ఇచ్చింది. మళ్లీ ఈ ఏడాది కూడా ఈ వేడుకలు యధావిధిగా జరగనున్నాయి. దీంతో ని ర్వాహ కులు వేడుకలకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయసాగారు.

### ఊరేగింపు సాగే మార్గాల్లో భారీ భద్రత

ఇదిలావుండగా హనుమాన్ జయంతి వేడుకల కోసం చేబట్టిన ఏర్పాట్లపై సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ సహా విహెచ్‌పి, బజ్‌రంగ్‌దళ్ నేతలు ఇప్పటికే పలుమార్లు ప రిశీలించారు. హనుమాన్ జయంతి వేడుకలు సాఫీగా సాగేలా, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేబట్టారు. ఊరేగింపు సాగే మార్గాలలో పేలుడు పదార్థాలను గుర్తించే జాగిలాలను రంగంలో దించారు.




హనుమాన్ జయంతి ఊరేగింపు సాగే మార్గం

### ట్రాఫిక్ ఆంక్షలు.. వాహనదారులకు సూచనలు

కాగా హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాలలో శనివారం ఉదయం 11.30 గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు గంట న్నర నుంచి రెండు గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ప్రధాన ఊరేగింపుతో పాటు కర్మన్‌ఘాట్ నుంచి వచ్చే రెండవ ఊరేగింపు సాగే మార్గాలలో ఈ ట్రాఫిక్ ఆంక్షలు వుంటాయి. ఈ సమయంలో వాహనాలను గంటన్నర నుంచి రెండు గంటల పాటు ఇతర మార్గాల గుండా మళ్లిస్తారు. ఈ సమయంలో ఊరేగింపు సాగే మా ర్గాలలో ప్రయాణించే వాహనదారులు పోలీసులు సూచించిన మార్గాలలో ప్రయాణించాలని అధికారులు కోరారు.

### మద్యం దుకాణాలు, కల్లు దుకాణాలు బంద్

హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం నాడు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో మద్యం దుకాణాలు, కల్లు దుకాణాలు, బార్ అండ్ రెస్టారెం ట్లు, పబ్‌లు, క్లబ్బులను మూసివేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. మిలటరీ క్యాన్‌టీలు కూడా మూసివేస్తారు.

# గుజరాత్ టైటాన్స్ జయభేరి

## ఆరు వికెట్ల తేడాతో ఢిల్లీ కేపిటల్స్ ఓటమి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 :** సొంతగడ్డపై ఆడిన తొలిమ్యాచ్‌లో ఢిల్లీకేపిటల్స్ బ్యాటర్లు తడబడ్డారు. గుజరాత్ టైటాన్స్‌తో ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియం వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన ఢిల్లీకేపిటల్స్ 8 వికెట్లనష్టానికి 162 పరుగులుచేసింది. బ్యాటింగ్‌లోనూ, బౌలింగ్‌లోకూడా తడబడిన ఢిల్లీ జట్టుపై చివరకు గుజరాత్ టైటాన్స్ నాలుగు వికెట్ల నష్టానికి 163 పరుగులుచేసి ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఢిల్లీజట్టులో కెప్టెన్ డేవిడ్ వార్నర్ 32 బంతుల్లో ఏడు ఫోర్లతో 37 పరుగులుచేసింది. సర్ఫరాజ్‌ఖాన్ 34 బంతుల్లో రెండు ఫోర్లతో 30 పరుగులుచేసాడు. అక్షర్‌పటేల్ 22 బంతుల్లో రెండుఫోర్లు, మూడు సిక్స్‌లతో 36 పరుగులుచేసారు. వీరుమాత్రమే చెప్పుకోదగ్గస్కోరుచేసారు.



గుజరాత్ బౌలర్లలో రషీద్‌ఖాన్, మహ్మద్‌షమీలు మూడేసి వికెట్లు తీస్తే అల్జారీ జోసెఫ్‌కి రెండు వికెట్లు దక్కాయి. టాస్ గెలిచిన గుజరాత్‌టైటాన్స్ కెప్టెన్ హార్దిక్‌పాండ్యా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దాంతో బ్యాటింగ్‌ప్రారంభించిన ఢిల్లీ టీమ్ ఆరంభంలోనే ఓపెనర్ పృథ్వీషా రూపంలో వికెట్‌నష్టపోయింది. తర్వాత వచ్చిన మిచెల్‌మార్ష్ కూడా సింగిల్ డిజిట్‌స్కోరుకే ఔట్ అయిపోయారు. ఈ దశలో సర్ఫరాజ్‌ఖాన్‌తో కలిసి డేవిడ్ వార్నర్ మూడో వికెట్‌కి 40 పరుగుల భాగస్వామ్యం తెచ్చాడు. ఈ ఇద్దరూ ఔట్ తర్వాత మళ్లీ ఢిల్లీలో తడబాడు మొదలయింది. రిలీ రొసొపరుగులేచేయలేకపోయాడు. అభిషేక్‌పోరెల్20, ఆమన్ హాకీమ్‌ఖాన్ 8పరుగులతో తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. కానీ చివరిలో అక్షర్‌పటేల్ క్రీజులో నిలిచి మూడు సిక్సర్లు, రెండుఫోర్లు కొట్టడంతో ఢిల్లీటీమ్‌కనీసం 150 పరుగుల మార్క్‌నైనా దాటగలిగింది. లక్నోసూపర్‌ఘెయింట్స్‌తో గత శనివారం మ్యాచ్‌లో 50 పరుగుల తేడాతో ఢిల్లీ జట్టు ఓడిన సంగతి తెలిసిందే. కాగా మ్యాచ్‌లో పిచ్‌కూడా గుజరాత్‌పేసర్లకు అనుకూలించింది. బౌన్స్ ఎక్కువ ఉండటంతో గుజరాత్‌పేసర్లు ఢిల్లీ బ్యాటర్లకు వణుకుపుట్టించారు. ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు వరుసగా రెండో ఓటమి. గుజరాత్ టీమ్‌లో ఓపెనర్లు సాహా14, శుభమన్‌గిల్ 14 పరుగులకే ఔట్ అయ్యారు. మూడోనంబరులో బ్యాటింగ్‌కి వచ్చిన సాయి సుదర్శన్ 62 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. కెరీర్‌లో బెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్య రెండు, సీనియర్ విజయ్‌శంకర్29 వికెట్లు కోల్పోయినా ఏదశలోనూ వెనక్కితగ్గలేదు. ఢిల్లీ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ గుజరాత్ టీమ్ గెలుపు ఆశలు మోశాడు. ఆతనికి చివరిలో డేవిడ్ మిల్లర్ 31 పరుగులతో మెరుపులు మెరిపించాడు. గుజరాత్‌మరో 11 బంతులు మిగిలి ఉండగానే విజయం నమోదుచేసి తిరుగులేని జట్టుగా నిలదొక్కుకుంది. ఢిల్లీ బౌలర్లలో అన్రిచ్‌నోకియా రెండువికెట్లు తీస్తే ఖలీల్ అహ్మద్, మిచెల్‌మార్ష్‌కి చెరోవికెట్ తీసే ఛాన్స్ వచ్చింది.

# వ్యవసాయ కోర్సులకు బాగా డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** వ్యవసాయ కోర్సులకు మంచి డిమాండ్ ఏర్పడింది. దీంతో వాటికి సంబంధించిన సీట్లు కూడా పెరిగాయి. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవసాయ కోర్సుల సీట్ల సంఖ్య 1,480 కి చేరుకుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల్లో 1,240 సీట్లు ఉండగా, బిసి సంక్షేమ శాఖకు చెందిన రెండు కళాశాలల్లో కొత్తగా మరో 240 సీట్లను ఏర్పాటు చేశారు. ఈ మొత్తం 1,480 సీట్లలో బీఎస్సీ హానర్స్‌లో అగ్రికల్చర్ కోర్సు నిమిత్తం రాజేంద్రనగర్‌లో 296 సీట్లు, అశ్వారావుపేట్‌లో 135 సీట్లు, జగిత్యాలలో 135 సీట్లు, వరంగల్‌లో 135 సీట్లు, పాలెంలో 135 సీట్లు, సిరిసిల్లలో 119 సీట్లు ఉన్నాయి.

# పరీక్ష పత్రాల లీకేజీతో విద్యార్థులు, యువత జీవితాలు ఆగమైపోతున్నాయి

## మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వరుసగా పరీక్షా పత్రాల లీకేజీలతో విద్యార్థులు, యువత జీవితాలు ఆగమైతుంటే బిఆర్ఎస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేకపోవడం బాధకరం అని మాజీ ఎంపి జితేంర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మొన్న టిఎస్‌పిఎస్‌సి పరీక్షా పత్రాల లీకేజీతో 30లక్షల మంది నిరుద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకమైందన్నారు. రెండు రోజుల నుంచి టెన్త్ పరీక్షల పత్రాల లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల్లో తీవ్రమైన భయాందోళనలు నెలకొన్నాయన్నారు.

# దోపిడీ చేసిన సొమ్ముతో సిఎం కెసిఆర్ జాతీయ రాజకీయాలు

## విపక్ష పార్టీల ఖర్చు తానే భరిస్తానన్న కెసిఆర్ వ్యాఖ్యలపై విచారణ జరిపించాలి

8న ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి : బండి సంజయ్

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** ప్రజల నుంచి దోపిడీ చేసిన సొమ్ముతో సిఎం కెసిఆర్ జాతీయ రాజకీయాలు చేయాలని చూస్తున్నాడని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ మండిపడ్డారు. కెసిఆర్ కుటుంబం ఆస్తులపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.దేశంలోని ప్రతిపక్షాలకు డబ్బులు ఖర్చుపెట్టే స్థాయి కెసిఆర్‌కు ఎలా సాధ్యమైంది? అని నిలదీశారు. టెర్రరిస్టు, ఇతర సంస్థలేమైనా సాయం చేస్తున్నాయా? అని సందేహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాకముందు కెసిఆర్ ఎలా ఉన్నాడు? ఇప్పుడెలా ఉన్నాడు? అని వ్యాఖ్యానించారు.మంగళవారం బర్కత్‌పురలోని బిజెపి నగర కార్యాలయంలో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా బిజెపి కార్పొరేటర్లు , డివిజన్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ మోదీ వ్యతిరేక కూటమికి ఛైర్మన్‌గా నియమిస్తే 2024లో జరిగే ఎన్నికల్లో విపక్ష పార్టీల ఎన్నికల ఖర్చును తానే భరిస్తానని సిఎం కెసిఆర్ చేసిన వ్యాఖ్యలపై జర్నలిస్టు రాజ్‌దీప్ సర్దేశాయ్ వెల్లడించిన వీడియోపై పూర్తి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నగరంలోని నందినగర్‌లో తొలుత చిన్న ఇంట్లో ఉండే కెసిఆర్ అధికారంలో వచ్చిన ఎనిమిదేళ్లలో ఇన్నివేళ కోట్లు ఏవిధంగా సంపాదించాడో? ఏ ఏ దేశాలు, ఏసంస్థలు సహకరించాయో? విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణకు ఎన్ని నిధులు కేటాయించారు. ఏఏ అభివృద్ధి పనులు చేపట్టారో ప్రధాని స్వయంగా వెల్లడించనున్నారని అప్పుడు సిఎం కెసిఆర్ బండారం బయట పడుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రధాని మోదీ పర్యటనను పూర్తిగా విజయవంతం చేయాలని బండి సంజయ్ పిలుపు నిచ్చారు. ఈనెల 8న సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో ప్రధాని మోదీ సభకు ప్రతి డివిజన్‌కు వేలాదిగా తరలిరావాలన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 8న ప్రధాని మోదీ రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని ఆయన చెప్పారు.

# కమలాపూర్‌లో హిందీ పేపర్ ఔట్

≫ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి హిందీ ప్రశ్నపత్రం బయటకు వచ్చింది. మైనర్ బాలుడు పాఠశాలను ఆనుకుని ఉన్న చెట్టు ఎక్కి కొమ్మ పట్టుకుని ఒకటో అంతస్థులోని పరీక్షా కేంద్రం వద్దకు చేరుకున్నాడు. ఉప్పల్ గ్రామానికి చెందిన మిత్రుడికి పేపర్ అందించేందుకు ఈ పని చేసినట్లు పోలీసుల విచారణలో తెలిపాడు. మొదటి అంతస్థులో 3వ నెంబరు రూమ్ వద్దకు చేరుకుని అక్కడ కిటికీ పక్కన కూర్చొని పరీక్ష రాస్తున్న హరీష్ అనే విద్యార్థి వద్ద నుంచి పేపర్ తీసుకుని తన సెల్‌ఫోన్‌లో ఫోటో తీసుకున్నాడు. అనంతరం అతని స్నేహితుడికి అందజేసేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ప్రశ్నపత్రం ఫోటోలను శివగణేష్‌కు పంపించాడు. అతను ఎస్ఎస్‌సి స్టూడెంట్స్ గ్రూప్‌లో పోస్ట్ చేశాడు. ఈ గ్రూప్‌లో 31 మంది విద్యార్థులు ఉన్నారు. సరిగ్గా 9 45 నిమిషాలకు పోస్ట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. 9.55 నిమిషాలకు శివగణేష్ ఎస్ఎస్‌సి స్కూల్ గ్రూప్‌లో పోస్టు చేశాడు. ఆ తరువాత కేఎంసీ ల్యాబ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మాజీ విలేకరి గుండెబోయిన మహేశ్‌కు పోస్ట్ చేశాడు. మహేశ్ వెంటనే ఈ ప్రశ్నపత్రాన్ని ప్రశాంత్‌కు పంపించాడు. శ్రీను ఫ్రెండ్స్ వాట్సప్ గ్రూప్‌లో 10.46 నిమిషాలకు ఫార్వర్డ్ చేశాడు. అక్కడి నుంచి లెక్కకు మించిన గ్రూప్‌లలో ఈ ప్రశ్నపత్రం సర్క్యులేట్ కావడం ప్రారంభించింది. ప్రశాంత్ ప్రశ్నపత్రంతో పాటు బ్రేకింగ్ న్యూస్ అన్న శీర్షికన ఒక మెస్సెజ్ టైప్ చేసి పోస్ట్ చేసి పంపించాడు.విద్యార్థుల తల్లిదండ్రులకు, ఎస్ఎస్‌సి స్టూడెంట్స్ వాట్సప్ గ్రూప్‌లో హిందీ ప్రశ్నపత్రం ప్రత్యక్షం అని మెస్సేజ్‌ను సర్క్యులేట్ చేశాడు. ఈ మెస్సేజ్‌ను వివిధ పత్రికల ప్రతినిధులకు పంపించడంతో పాటు హైదరాబాద్‌లో ఉన్న ప్రముఖ మీడియా సంస్థల ప్రతినిధులకు పంపించాడు. అదేవిధంగా 11.24 నిమిషాలకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు ఫార్వర్డ్ చేశాడు. అయితే ఏ కారణంతో ఈ విధంగా ఫార్వార్డ్ చేశాడన్న విషయంపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఒక పథకం ప్రకారం పేపర్‌ను బయటకు తీసుకువచ్చి, గందరగోళం చేయడానికి ఈ కుట్ర పన్నారని అనుమానిస్తున్నారు. అంతకు ముందు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ ఘటనపై సమీక్ష నిర్వహించారు. వికారాబాద్ ఘటనకు కొనసాగింపుగా ఈ ఘటన జరగడంతో సంచలనం కలిగించింది. పరీక్ష మొదలు అయిన తరువాత పేపర్ బయటకు రావడం వల్ల మిగిలిన పరీక్షలపై ఎటువంటి ప్రభావం ఉండదని అధికారులు తెలిపారు,.

# మెగాస్టార్‌తో స్టార్ దిగ్గజాలు

మెగాస్టార్ చిరంజీవి తాజాగా భోళాశంకర్ చిత్రంలో నటిస్తున్నారు. ఈచిత్రానికి మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు. తమన్నా హీరోయ ఇన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో కీర్తి సురేష్ మెగాస్టార్‌కు సోదరిగా కన్పించనుంది.. ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏకేఎంటర్‌టైన్‌మెంట్స్, క్రియేటివ్ కమర్షియల్స్ సంయుక్తంగా భారీగా ఎంతోప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాయి.. అన్ని కార్యక్ర



మాలను పూర్తిచేసి ఈచిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు 11న విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మొదటి నుంచి టాలెంట్‌ను ప్రోత్సహించే చిరంజీవి తనకు ఎంతో ఇష్టమైన డాన్సర్ ప్రభుదేవా టాటెంట్ గురించి పలు సందర్భాల్లో ప్రస్తావించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనతో కలిసి ఓ పిక్ దిగారు మెగాస్టార్ విషయం ఏంటంటే మంగళవారం ప్రభుదేవా పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు స్పెషల్‌గా తన సోషల్‌మీడియా అకౌంట్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలను తెలియజేసిన దర్శకుడు మెహర్ రమష్, తనతోపాటు మెగాస్టార్, ప్రభుదేవా కలిసి దిగిన ఫొటోను పోస్ట్‌చేశారు. ఈ ఫొటోఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది.


## జీవితకాల జ్ఞాపకం: 'మీటర్' భామ స్పందన



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం తాజా చిత్రం 'మీటర్'మూవీతో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతున్నారు. ఈచిత్రానికి రమేష్ కడూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఏప్రిల్ 7న విడుదలకు సిద్ధమైంది.. ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి నటి అతుల్య ఎంట్రీ ఇవ్వబోతోంది.. తాజాగా ఆమె మెగాస్టార్ చిరంజీవిని కలిశారు.. తన ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్ ద్వారా ఫొటోలను షేర్ చేసింది.. ఇది కాస్తా ఇపుడు వైరల్ అయ్యింది.. అత్యంత సంతోకరమైన క్షణం మీటర్‌సమయంలో జరిగింది.. నన్నుఆశీర్వదించినందుకు, పాజిటిక్ వర్డ్స్‌తో చిరంజీవికి ధన్యవాదాలు అని పేర్కొంది. ఇది నాకు జీవితకాల జ్ఞాపకం అని పేర్కొంది. ఈసినిమాలో పవన్, పోసాని, సప్తగిరి తదితరులు నటిస్తున్నారు.. చిరంజీవి (చెర్రీ), హేమలత ఈచిత్రాన్ని నిర్మించారు. మైత్ర మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ సమర్పిస్తున్నారు.

## 'బలగం'కు మోహన్‌బాబు అభినందన

ప్రముఖ కమెడియన్ వేణు దర్శకత్వంలో విడుదలైన చిత్రం 'బలగం'.. ఎలాంటి అంచనాలు లేకుండా ఒక చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీసు వద్ద కాసుల వరషం కురిపస్తోంది.. విడుదలైన రోజు నుంచి పాజిటివ్‌టాక్‌తో ప్రేక్షకుల ఆదరణ పొందింది. అంతేకాన్ని కొన్ని అవార్డుల



ను కూడ సొంతం చేసుకుంది.. తాజాగా ఈచిత్రాన్ని ప్రముఖ నటుడు మోహన్‌బాబు, ఆయన తనయుడు హీరో మంచు విష్ణు వీక్షించారు.. అద్భుతంగా ఉందని అభినందనలుతెలిపారు. చిత్రంలో నటించిన నటీనటులను , దర్శకుడు వేణును ఈసందర్భంగా అభినందించారు.

## సెన్సార్ కార్యక్రమాల్లో 'సూర్యాపేట జంక్షన్'

ఈశ్వర్ నయన సర్వర్ జంటగా ముఖ్యపాత్రలో అభిమన్యసింగ్ ఐటమ్‌సాంగ్‌లో పూజా నటిస్తున్న చిత్రం సూర్యాపేట్ జంక్షన్.. ఇప్పటికే ఈచిత్రం ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్ టీజర్, ఐటమ్ నంబర్ మ్యాచింగ్ లిరికల్ సాంగ్ విడుదలయ్యాయి.. వాటికి మీడియాలోప్రేక్షకుల్లో మంచి స్పందన వచ్చింది.. త్వరలో ట్రైలర్‌ను రిలీజ్ చేయబోతు న్నామని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని, వారంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఏప్రిల్ నెలాఖరులోనే విడుదల చేయనున్నామని తెలిపారు.. కాగా మ్యాచింగ్ మ్యాచింగ్ ఐటమ్ సాంగ్ సోషల్ మీడియాలో మేం అనౌన్స్ చేసిన రీల్స్ కాంటెస్ట్‌కి మంచి స్పందన వచ్చిందని, ఈ కాంటెస్ట్ విన్నర్‌ను త్వరలో ప్రకటిస్తామని ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నగదు బహుమతి అందిస్తామని తెలిపారు. విజేతకు రూ.లక్ష, మరో పదిమందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు, మరో 10 మందికి రూ.వేలు ఇవ్వనున్నామన్నారు. ఈ కాంటెస్ట్‌లో ఏప్రిల్ 25వరకు పాల్గొనవచ్చున్నారు.



### 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' లో
## చెర్రీ స్పెషల్ అప్పియరెన్స్

బాలీవుడ్ బాయిజాన్ సల్మాన్‌ఖాన్ సినిమా 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' లో మెగాపవర్‌స్టార్ స్పెషల్ అప్పియరెన్స్ ఇస్తారన్నప్పటి నుంచి అభిమానుల

## వెండితెరపై మర్చిపోలేని క్షణాలు: రామ్‌చరణ్



అంచనాలు మామూలుగా లేవు.. పాటను ఎపుడెపుడు చూద్దామా అని ఆతృతగా వెయిట్ చేస్తున్నారు. ఆ అంచనాలన్నింటినీ ఒక స్టెప్‌తో ఒక్క సాంగ్‌తో బీట్ చేసేలా మన ముందుకు తీసుకొచ్చింది యూనిట్... బాలీవుడ్ స్టార్ సల్మాన్‌ఖాన్, విక్టరీ వెంకటేష్, పూజా హెగ్డే కలిసి డాన్స్ చేసిన ఈ పాట అభిమా నులను, ప్రేక్షకులను ఉర్రూతలూగించేలా ఉంది. ఇందులో రామ్‌చరణ్ ఎంట్రీ ఇచ్చిన తీరు, ఆయన ఎనర్జీ పాటకు మరింత అందాన్ని తెచ్చిపెట్టింది.. మెరిసిపోయేలా పసుపుచొక్కా, తెలుగు లుంగీలో రామ్‌చరణ్ స్టైలిష్ ఎంట్రీ , ఆయన రిల్ లైఫ్ ఫ్రెండ్ సల్మాన్‌ఖాన్, టాలీవుడ్ స్టార్ వెంకీతో చేసిన డాన్స్ వావ్ అన్పిస్తోంది. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ వేసిన స్టెప్పులు అదిరిపోయేలా ఉన్నా యి. ఏంటమ్మా..పాటలో ముగ్గురు హీరోలు పక్కపక్కన షేక్ చేసే స్టెప్పు లేస్తుంటే చూడటానికి రెండు కళ్లు సరిపోవట్లేదని అభి మానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా వెండితెరపై మర్చిపోలేని క్షణాల్లో ఇవి కూడ ఉన్నాయంటూ గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది.. లవ్ యూ బాయ్ అంటూ సల్మాన్‌పై తనకున్న ప్రేమను ఈ ట్వీట్‌లో ఆయన ప్రస్తావించారు.. ఇద్దరు లెజెండ్స్‌తో స్టెప్పు లేయటం మర్చిపోలేని అనుభూతి అంటూ రామ్‌చరణ్ పేర్కొన్నారు. కాగా ఈద్ కానుకగాఈచిత్రం విడుదల కానుంది..

## 'సీతారామం' బ్యూటీ ఫొటోలు వైరల్



అందాల భామ మృణాల్ ఠాకూర్ స్టార్ హీరో హృతిక్ రోషన్ 'సూపర్ 30'తో ప్రేక్షకులకు పరిచయమైంది. ఆ తర్వాత ఆమె తెలుగు హిట్ జర్సీ హిందీ రీమేక్‌లో కన్పించింది.. ఆమె టాలీవుడ్ డెబ్యూ మూవీ 'సీతారామం'తోనే స్టార్‌డమ్‌ను సొంతం



చేసుకుంది..ఈచిత్రంలో ఆమె ఎంతో అందంగా కన్పిం చింది.. ఇపుడు తన నటన తో చాలా మంది హృద యాలను గెలుచుకుంది.. ఇపుడు కాస్త గ్లామర్ డోస్ పెంచింది.. ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో కొన్ని ఫొటోలను షేర్ చేసింది.. అందులో బికినీ ధరించి ఉన్న ఫొటోలు కూడ ఉన్నారు. అల్ట్రా హాట్‌గా కన్పిస్తుందనే కామెంట్లు వస్తున్నాయి.. ఇవి ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.. కెరీర్ విషయానికొస్తే ఈ శుక్రవారం విడుదల కానున్న 'గుమ్రాలో' లో కన్పించ నుంది.. శౌర్యువ్ దర్శకత్వంలో నాని 30వ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.

## విక్రమ్ 'జాన్‌విక్'



స్టార్‌హీరో విక్రమ్ నటించిన తాజా భారీపాన్‌ఇండియా మూవీ పొన్నియన్ సెల్వన్2 రిలీజ్‌తో సిద్ధంగా ఉన్నారు. తదుపరి తన చిత్ర దర్శకుడు పా రంజిత్‌తో 'తంగలాన్' సినిమా షూట్‌కు సిద్ధంగా ఉన్నారు. ఇపుడు ఆయన ఈ రెండు సినిమాల పనుల్లో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం తంగలాన్ మేకోవర్‌లోనే ఆయన ఉన్నారు. తాజాగా ఇదే లుక్ హాలీవుడ్ సెన్సేషనల్ ఫ్రాంచైజ్ క్యారెక్టర్ 'జాన్‌విక్' లాక్ అయిన మారిపోయి కొన్ని ఫొటోలు షేర్ చేశారు.. వీటిలో తాను సూపర్‌స్టైలిష్‌గా కన్పిస్తూ అలరించారు,.ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి..

**టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా తెరకెక్కిన చిత్రం 'మీటర్'.. నూతన దర్శకుడు రమేష్ కడూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది.. నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పణలో చిరంజీవి (చెర్రీ), హేమలత నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో అతుల్య రవి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఏప్రిల్ 7న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్మాత చెర్రీ మీడియాతో మాట్లాడారు.**

## 'మీటర్' స్ట్రాంగ్ కంటెంట్



**బాక్సాఫీసుకి ఏ రేంజ్ 'మీటర్' సెట్ చేశారు?**
టీజర్, ట్రైలర్ చూసే ఉంటారు. వంద మీద స్టార్ అవుతుందని చెబుతున్నాం సినిమా బాగా వచ్చింది.. కాబట్టి చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం.. మీటర్ హై స్పీడ్‌లో ఉంటుంది.

**ఇంతకుముందు మీరు కొంచెం ప్రయోగాత్మక చిత్రాలు చేశారు కదా?**
అవునండి... గోపీచంద్ గారితో ఒక్కడున్నాడు చేశాం. ఇది ప్రయోగాత్మక చిత్రం మత్తు వదలరా.. హ్యాపీబర్త్‌డే చిత్రాలు కూడ ప్రయోగాత్మక చిత్రాలే.. తొలిసారి కమర్షియల్ ఎంటర్‌టైనర్ ఫార్మెట్‌లోకి వెళితే బావుంటుందని మీటర్ చేశాం.. కమర్షియల్ ఎంటర్‌టైనర్ అంటే సాంగ్స్ ఫైట్స్‌కామెడీ అన్నీ ఉన్నప్పటికీ బలమైన కథ ఉండాలి... అలాంటి బలమైన కథ మీటర్‌కు కుదిరింది... రమేష్ చాలా మంచి కథతో వచ్చాడు.. కంటెంట్ పరంగా మీటర్ చాలా స్ట్రాంగ్ ఉంటుంది.. మంచి కథని ప్రయోగాత్మకంగా చెప్పొచ్చు.. కమర్షియల్‌గా కూడ ప్రజెంట్ చేయొచ్చు.. దర్శకుడు రమేష్, బాబీ, గోపీచంద్ మలినేని దగ్గరోపనిచేశాడు. కాబట్టి ఆ స్టయిల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది.

**కిరణ్ అబ్బవరం ఎలా చేశారు?**
ఏపాత్రనైనా చేసే యీజ్ ఉన్న నటుడు కిరణ్ అబ్బవరం. ఇప్పటికే చాలా సినిమాలు చేశారు.. ఈపాత్ర కూడ ఆయనకి సరిగ్గా నప్పింది.. మేనరిజం ఎనర్జీ స్టయిల్, ఇలా దర్శకుడు ఏం అనుకున్నాడో దాన్ని కిరణ్ అద్భుతంగా చేశాడు..

**మీ కొత్త ప్రాజెక్టులు?**
రితేష్ రానాతో ఒక ప్రాజెక్టు ఉంది. ఓ కొత్త దర్శకుడితో మరో సినిమా ఉంటుంది

రవితేజ తాజా చిత్రం 'రావణాసుర' సమ్మర్ స్పెషల్‌గా ఈనెల 7న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టీ టీమ్ వర్క్స్ పతాకాలపై అభిషేక్ నామా, రవితేజ నిర్మిస్తున్నారు. హీరో సుశాంత్ కీలకపాత్రలో కన్పించనున్నారు. ఈనేపథ్యంలో దర్శకుడు సుధీర్‌వర్మ ఈచిత్రం విశేషాలను మీడియాతో పంచుకున్నారు.

## సర్‌ప్రైజ్, షాక్, థ్రిల్ ఎలిమెంట్స్



**'రావణాసుర' ఎలా ఉండబోతుంది?**
సూపర్ ఎక్సయిటెడ్‌గా ఉంటుంది.. సినిమాలో థ్రిల్స్, షాకింగ్ ఎలి మెంట్స్ ప్రధానంగా ఉంటాయి.. అందులో ఏది రివీల్ చేసినా సిని మా చూసినపుడు ఆ థ్రిల్ ఉండదు. ప్రేక్షకుడికి థ్రిల్లింగ్ అనుభూతిని ఇవ్వటానికి దాన్ని హోల్డ్ చేస్తున్నాం.

**రవితేజతో థ్రిల్లర్ జోనర్ సినిమా చేయాలని ఆలోచన ఎలా వచ్చింది?**
రవితేజగారికి పలానా జోనర్ సినిమా చేయాలని ముందుగా ఏమీ అనుకోలేదు. అయితే శ్రీకాంత్ కథ చెప్పినపుడు రవితేజగారికి నచ్చి, నేనైతే బావుటుందని నా దగ్గరకి పంపారు.. కథ విన్నపుడు నాకు ఎక్సయిటింగ్‌గా అన్పించింది.. ఇలాంటి థ్రిల్లర్‌ని ఓ పెద్దహీరో చేయటం ఇంకా ఎక్సయి టింగ్‌గా ఉంది.. రావణాసుర వందశాతం కొత్త జోనర్‌మూవీ. ఇలాంటి కథ.. ఇప్పటి వరకు తెలుగులోరాలేదు.. సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నాం.

**తెలుగు సినిమాల్లో ఒక హ్యాపీ ఎండింగ్, హీరో పాజిటివ్ షేడ్ ఉంటుంది కదా..కానీ ఇందులో మీకు ఫ్లిప్ చేసినట్టుగా ఉన్నారు?**
మీరు మళ్లీ కథలోకి వెళ్తున్నారు.. మీరు అన్నట్టుగా ఆ ఫ్లిప్ ఏంటో మీరు వందశాతం తృప్తి పడతారు. సినిమా చూసిన తర్వాత మన సెన్సిబిలిటీస్ మిస్ అయిన ఫీలింగ్ మీకు రాదని నా నమ్మకం.

**రావణాసుర పాత్ర మణిరత్నం 'రావణ్'ను గుర్తుచేస్తుంది?**
మణిరత్నంగారు ఎగ్జాట్‌గా రామాయణం తీశారు. అయితే ఇందులో నా పేరు పాత్రకి రావణాసుర పేరు సరిగ్గా నప్పుతుంది.. అలా అని నేను రామాయంలోకి వెళ్లలేదు. అయితే రావణాసుర అనే పేరు పెట్టిన తర్వాత దానికి తగ్గట్టు కొన్ని డైలాగులు యాప్ట్ అయ్యాయి. కొన్ని వాడుకున్నాం తప్ప రామాయణంతో సంబంధం లేదు.

**రవితేజ పెర్ఫామెన్స్ గురించి?**
రవితేజగారి పెర్ఫామెన్‌స గురించి మనందరికీ తెలుసు..నా విజన్‌కు బెటర్‌గానే ఆయన పెర్ఫామెన్స్ చేస్తారు. ఇది కంప్లీట్ రవితేజగారి సినిమా.. పెర్ఫామెన్స్ వారీగా ఆయన సినిమాల్లో టాప్3లో ఉంటుంది

**మీరు ఎక్కువగా థ్రిల్లర్స్ చేయటానికి కారణం?**
నాకు క్రైమ్ జోనర్ మీద సినిమా రన్ చేయటం ఇష్టం.. నాకుహోల్డింగ్ పాయింట్ కావాలి.. తర్వాత ఏం జరుగుతుందని ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురుచూసేలా చేయటం నాకు బాగా ఇష్టం.

**పవన్‌కల్యాణ్‌తో సినిమా గురించి చెప్పండి?**
అది త్రివిక్రమ్‌గారి కథతో ఉంటుంది.. అయితే అది ఎపుడు ఏంటి అనేది త్వరలో తెలుస్తుంది.

## బేబీ సాంగ్‌పై ప్రశంసల జల్లు

మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్కేఎన్‌నిర్మాణంలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ ప్రధానపాత్రలో నటించిన చిత్రం బేబీ.. ఈచిత్రం నుంచి గతంలో విడుదల చేసిన ఫస్ట్‌లిరికల్ సాంగ్‌కు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. తాజాగా సెకండ్ రిలీజ్ సాంగ్‌ను విడుదలచేశారు.. విడుదలైన వెంటనే ఆడియెన్స్ నుంచి అద్భుతమైన స్పందన



వచ్చింది.. ఎఫ్‌హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో నాటి, నేటి సంగీత దర్శకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.. ఈసందర్భంగా ఈపాటను పాడిన ఆర్య దయాళ్ మాట్లాడుతూ, ఈ పాటను రికార్డింగ్ చేస్తున్నపుడు చాలా చాలెంజింగ్‌గా ఉంది.. పాటలో చాలా స్వరాలు ఉన్నాయి.. కార్యక్రమంలో సీనియర్ సంగీత దర్శకులు రాజ్‌కోటి, ఆర్పీపట్నాయక్, ఎంఎం శ్రీలేఖ, బీమ్స్ మార్కే రాబిన్, ప్రశాంత్ ఆర్ విహారి, చైతన్ భరద్వాజ్, కమ్రాన్‌తో పాటు పలువురు సంగీత దర్శకులు మాట్లాడారు. కార్యక్రమంలో దర్శకుడు మారుతి, చిత్ర దర్శకుడు సాయి రాకేష్, గీత రచయిత కళ్యాణ్‌చక్రవర్తి, సంగీత దర్శకుడు విజయ్, హీరోయిన్ వైష్ణవిచైతన్య, నిర్మాత ఎస్కేఎన్ తదితరులు మాట్లాడారు.

# వంటనూనె వాడకంలో జాగ్రత్తలు



సాధారణంగా అందరూ ఆరోగ్యకరమైన ఆహారం గురించే మాట్లాడతారు. కానీ, ఆరోగ్యకరంగా ఆహారం వండడం గురించి ఎక్కువగా మాట్లాడరు. ఈ క్రమంలో హెల్దీ కుకింగ్‌లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది నూనె వాడకం. సాధారణంగా మన వంటల్లో నూనె కొంచెం ఎక్కువగానే ఉంటుంది. మనకు తెలియకుండానే తీసుకునే ఈ ఆయిల్ వల్ల ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. ఈ క్రమంలో ఆయిల్ వాడకానికి సంబంధించి కొన్ని జాగ్రత్తలు పాటించక తప్పదు.

**నూనె నీళ్లలా వాడితే అంతే....** నూనెలేని వంటలు ఆరోగ్యానికి మంచివని తెలిసినా.. వంటకానికి మంచి రుచి కావాలంటే గిన్నెలో ఆయిల్ పడాల్సిందే. అయితే నూనెను ఎలా పడితే అలా నీళ్లలా వాడితే మాత్రం భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. మనం వినియోగించే అన్ని రకాల నూనెల్లోనూ ఎసెన్షియల్ ఫ్యాట్స్ ఉంటాయి. వీటిని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కొవ్వుల శాతం పెరిగిపోతుంది. ఇవి ధమనుల్లోని రక్త ప్రవాహానికి అడ్డుపడతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్, గుండెపోటు, బ్రెస్ట్, ఒవేరియన్ క్యాన్సర్, డయాబెటిస్, హైపర్‌టెన్షన్, ఊబకాయం, కీళ్ల నొప్పులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఈ క్రమంలో నూనె వాడకంలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే రుచికరమైన ఆహారంతో పాటు ఆరోగ్యమై సొంతమవుతుంది.



**నూనెను తగ్గిద్దామిలా....** ▸ వేపుళ్ల బదులు తాలింపు, బేకింగ్, గ్రిల్లింగ్, స్టీమింగ్‌కు ప్రాధాన్యమివ్వండి. దీంతో ఎ,డి,కె-విటమిన్లు శరీరానికి పుష్కలంగా అందుతాయి.

▸ ఫ్రైడ్ స్నాక్స్‌కి బదులు రోస్ట్ చేసిన, లేదా స్టీమ్ చేసిన స్నాక్స్‌ను తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది.

▸ నూనెలు కాస్త తక్కువగా వాడేవారు.. వంటలో పొరపాటున కాస్త ఎక్కువైతే తినడానికి ఇబ్బంది పడతారు. ఇలాంటప్పుడు నూనెను కొలత ప్రకారం వాడుకోవడమే అందుకు సరైన పరిష్కారం. ఇందులో భాగంగా డైరెక్ట్‌గా బాటిల్‌లో నుంచి నూనెను పోసే బదులు టీస్పూన్ లాంటి వాటితో ఆయిల్ వేయండి. అప్పుడు ఎంత నూనె వాడుతున్నారో మీకు తెలుస్తుంది.

▸ ఎల్లప్పుడూ ఒకే నూనెను కాకుండా కాంబినేషన్ ఆయిల్స్‌ను వాడితే మంచిది. సన్‌ఫ్లవర్, రైస్ బ్రాన్, నువ్వులు, వేరుశెనగ, కొబ్బరి నూనెల్లో ఉండే మోనోశ్యాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, పాలీ అన్‌శ్యాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ మన బాడీకి చాలా అవసరం. మన శరీరం వాటిని స్వయంగా తయారుచేసుకోలేదు. వంట నూనె ద్వారానే అవి శరీరానికి అందుతాయి. అందుకే వేరు వేరు నూనెల్ని కలిపి వాడుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయి. ▸ అప్పడాలంటే అందరికీ ఇష్టమే.కానీ ఇవి వేయించాలంటే చాలా నూనె కావాలి. దీని కారణంగా అందులో ఉండే ఆరోగ్య ప్రయోనాలన్నీ కూడా ఆవిరై పోతాయి. కాబట్టి అప్పడాలనిసన్నటి మంటపైన కాల్చుకుంటే ఆయిల్ వాడాల్సిన అవసరమే ఉండదు.

▸ నూనె వినియోగానికి సంబంధించి నెలకు ఎంత వాడుతున్నామో ఒక లెక్క వేసి చూసుకోండి. అప్పుడు మీకు కూడా ఒక అవగాహన వస్తుంది. దీన్ని బట్టి అవసరం అనుకుంటే ఈ టిప్స్ ద్వారా నూనె వాడకాన్ని తగ్గించవచ్చు. ▸ వేపుళ్లకి వాడిన నూనెని మళ్లీ వేయించడానికి ఉపయోగించకండి. ఇందువల్ల శరీరంలోని ట్యాక్సిన్స్ చేరే ప్రమాదం ఉంది.

**ఇవి కూడా పాటించండి...**

▸ వంట నూనెను ఎక్కువసేపు వేడి చేస్తే అందులో ఉండే విటమిన్లు శరీరానికి అందవు. అంతే కాదు.. ఏ నూనెనైనా నాలుగు సార్ల కంటే ఎక్కువ వేడి చేసి వాడకూడదు.

▸ ఎట్టి పరిస్థితుల్లోనూ ఇప్పటికే వాడిన నూనెతో తాజా నూనెను కలపకండి. ▸ నూనెను వేడి చేసినప్పుడు వాటి టెంపరేచర్ కూడా మారుతుంది. ఏ టెంపరేచర్ వద్ద నూనె పొగ రావడం మొదలు పెడుతుందో దానిని 'స్మోకింగ్ పాయింట్' అంటారు. దీనిపై కొంచెమైనా అవగాహన కలిగి ఉండాలి. ప్రత్యేకించి ఫ్రై చేయాల్సిన అవసరం వస్తే ఎక్కువ స్మోకింగ్ పాయింట్ ఉన్న నూనెను మాత్రమే వాడాలి. ▸ ఒకసారి వాడిన నూనెను మరోసారి వాడే ముందు పాత్రలో అడుగున ఉన్న ఆయిల్‌ను వదిలేస్తే మంచిది. లేదంటే వడకట్టుకుని వాడాలి.

▸ వంట నూనెపై సూర్యరశ్మి పడకుండా చూడాలి. నేరుగా ఎండ పడడం వల్ల నూనెలో కొన్ని రసాయనిక మార్పులు జరిగే అవకాశం ఉంది.

▸ వంట నూనె కొనే ముందు అందులో ఉన్న కొవ్వు శాతం చూసి మరీ కొనాలి. వంటకు వాడే నూనెలో 8 నుంచి 10 శాతం శ్యాచురేటెడ్ కొవ్వు ఉండాలి. అంతకన్నా ఎక్కువ ఉంటే ఆరోగ్యానికి ప్రమాదకరం. ❑

# కుంగుబాటు మాతృమూర్తుల కోసం..



బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత తల్లికెదురయ్యే ప్రతి అనుభవమూ, బాధ్యతా కొత్తదే. ఈ క్రమంలో ఎదురయ్యే ఒత్తిడిని నిర్లక్ష్యం చేస్తే క్రమేపీ అది కంగుబాటుగా మారుతుంది. ఈ పరిస్థితే 38 ఏళ్ల ప్రియాంక కపూర్‌కు ఎదురైంది. దీంట్లోంచి బయటపడిన ఆమె తనలా మరో తల్లి కాకూడదని భావించి అవగాహనా కార్య క్రమాలు నిర్వహిస్తున్నారామె. అంతేకాదు, ప్రసవానంతరం తిరిగి కెరియర్ ప్రారంభించేలా ప్రోత్సహిస్తున్నారు. పుట్టి పెరిగిందంతా ప్రియాంక ఢిల్లీలోనే. 2007లో పెళ్లైన తర్వాత అత్తింటివారుండే వడోదరకొచ్చారు. కొత్తప్రాంతం, వాతావరణంలో సెటిల్ అవడానికి మూడునాలుగేళ్లు పట్టింది. 2012లో పాపకు జన్మనిచ్చిన తర్వాత ప్రియాంకకు కొత్త బాధ్యతలు మొదలయ్యాయి. 'ప్రసవం తర్వాత పాపతోనే ఎక్కువ సమయం గడపాల్సి వచ్చేది. మనసులో ఏదో భయం. ఓ పట్టాన నిద్రపట్టేది కాదు. తిండిపై ఆసక్తి తగ్గి అలసట పెరిగింది. హార్మోన్లలో మార్పుతో బరువూ పెరిగిపోయా. ఎవరినీ కలవలేకపోవడం, బయటికి వెళ్లకపోవడంతో నాలో ఒత్తిడి మొదలయ్యింది. అకారణంగా కోపం, అంతలోనే దుఃఖం వచ్చేవి. నా సమస్యను ఎవరితోనూ చెప్పుకోలేకపోయేదాన్ని. ప్రసవం తర్వాత ఇటువంటి మార్పులు సహజమేనా అనిపించింది. మరింత తెలుసుకోవాలనే ఆసక్తితో దీని గురించి చదివినప్పుడు బాలింతగా నేను కుంగుబాటుకు గురయ్యానని అర్థమైంది. బయటపడటానికి ప్రయత్నించా. పాప నిద్రపోయాక నా కోసం కొంత సమయాన్ని కేటాయించుకొనేదాన్ని. నచ్చిన పుస్తకాలు చదవడం, పోషకాహారం తీసుకోవడం, చిన్నచిన్న వ్యాయామాలు చేయడం మొదలు పెట్టా. పాపను ప్లేస్కూల్‌లో వేసి, నాలాంటి తల్లులున్నారేమో తెలుసుకోవడానికి ఇరుగుపొరుగుని కలిసేదాన్ని. చాలామందిలో ఈ సమస్య కనిపించింది. కొందరు తామే స్థితిలో ఉన్నామో కూడా గుర్తించలేకపోవడం బాధనిపించింది. దాంతో వడోదర అంతా తిరిగి వందలాదిమంది తల్లులను కలుసుకుని ఓ సర్వే చేశా. తర్వాతే అందరికీ అవగాహన కలిగించాలనిపించింది' అంటారు ప్రియాంక.

**అమ్మలను చేర్చి....** 2018 'మామ్స్ ఆఫ్ వడోదర' పేరుతో 15 మంది సభ్యులతో ఫేస్‌బుక్ గ్రూపుని ప్రారంభించారు ప్రియాంక. 'తల్లులందరికీ ఇందులో సభ్యత్వం ఉంటుంది. అమ్మలెవరైనా సరే.. తాము ఎదుర్కొనే సవాళ్లు, వాటికి పరిష్కారాలు వంటివన్నీ ఇందులో చర్చించొచ్చు. వాటిని తెలుసుకున్నప్పుడు తమలాంటి సమస్య చాలామందికి ఉందనే భావన ఆ తల్లిని ఒంటరితనం, కుంగుబాటు వంటివాటి నుంచి బయటపడేస్తాయి. తల్లీబిడ్డకొచ్చే అనారోగ్యాలు. హెల్త్ చెకప్‌లు, ఫిట్‌నెస్ వంటి చర్చలు వారిని ఎన్నో కొత్త విషయాలు తెలుసుకునేలా చేస్తాయి. అంతేకాదు, సాహసక్రీడల్లాంటివి ఏర్పాటు చేసి అందులో మాతృమూర్తులు పాల్గొనేలా ప్రోత్సాహాన్ని అందిస్తున్నా. 'మ టైం' పేరుతో స్వయం ఉపాధి అవకాశాలపై సందేహాలూ, సూచనలు అందిస్తున్నా. ఈ బృందంలో వేలమంది తల్లులు సభ్యులుగా ఉన్నారు. ఇందులో అయిదువేలమందికిపైగా మహిళలు ప్రసవం తర్వాతవ్యాపారవేత్తలు, ఉద్యోగినులుగా మారారు. ❑



# ఇలా చేస్తే సమయం ఆదా ..

ప్రాజెక్టు డెడ్‌లైన్లు, ప్రజెంటేషన్ ఒత్తిడి ఇలాంటి వాటితో నిత్యం సతమత మవుతాం. వీటి మధ్య ఇంటికొచ్చాక వంట గురించి ఆలోచించేందుకు ఓపిక ఉండదు. ఇంత తీరిక లేకుండా ఉన్నా కొన్ని చిట్కాలు పాటించి ఇంటినీ, ఆఫీసుని చక్కగా మేనేజ్ చేయొచ్చంటున్నారు నిపుణులు.



వారంలో ఏం వండా అనుకుంటున్నారో దానికి తగ్గట్లు సామగ్రినంతా ఒకేసారి కొనుగోలు చెయ్యాలి. ఇలా ప్రణాళిక వేసుకోవడం వల్ల సమయం ఆదా అవుతుంది.

**ఎక్కువగా..** ఇడ్లీ, దోసె లాంటి వాటికి వారానికి సరిపడా పిండి సిద్ధం చేసి పెట్టుకుంటే సరి. అలా అయితే ఉదయాన్నే కంగారు లేకుండా టిఫిన్ చేయొచ్చు. సాయంత్రం వేళ పిల్లలు ఆకలి వేస్తుందన్నా తేలికగా స్నాక్స్ చేసి పెట్టొచ్చు.

**స్టాక్ ఉండేలా..** నూడుల్స్, మసాలా ఓట్స్, పోహా వంటి వాటిని డబ్బాల్లో ఉండేలా చూసుకోవాలి. ఆరోగ్యంగా ఉంచే కార్న్‌ఫ్లేక్స్, పండ్ల సలాడ్‌లు, డ్రైఫ్రూట్ షేక్‌లవంటి వాటిని ఉదయం అల్పాహారంగా ఎంచుకుంటే పని తేలిక అవుతుంది.

**టెక్నాలజీతో...** కొత్త సాంకేతికతతో ఎన్నో ఆవిష్కరణలు వస్తున్నాయి. వాటిని ఉపయోగించి తొందరగా పని ముగించేయొచ్చు. చాకుతో కూరగాయలు తరిగితే కొంత ఆలస్యమవచ్చు. బదులుగా చాపర్‌ని వాడితే పని సులువతుంది. ❑

# వేసవిలో.. స్టైల్‌గా..

ఎండలు మొదలయ్యాయి. వేసవికి తగ్గట్లు వార్డ్‌రోబ్‌లో ఏ దుస్తులుండాలో ఫ్యాషన్ నిపుణులు సూచిస్తున్నారిలా... ఆఫీస్ వేళల్లో రోజంతా ధరించినా సౌకర్యంగా ఉండాలి. సాయంకాలం స్నేహితులను కలవడానికీ, పెళ్లిళ్లు, పార్టీ లంటూ ఆయా సందర్భాల్లోనూ సౌకర్యాన్నిస్తూనే ఆకర్షణీయంగా కనిపించాలి. వార్డ్‌రోబ్ ఇలా ఉండేలా చూసుకోవాలి. ముందు చలికాలం ధరించిన ఊలు కోట్లు, సిల్కు దుస్తులు వంటివన్నీ పై అరకు పంపేయాలి. ఇక అవసరం లేవనే వాటిని ఓ అట్టపెట్టెలో సర్దితే సరి. పేదవారికిస్తే వాళ్లకి ఉపయోగపడుతాయి. వార్డ్‌రోబ్ ఖాళీ అవుతుంది. మనసుకీ తృప్తి.



వీటన్నింటినీ విడివిడిగా అలమరలో సర్దుకోవాలి. వారాంతాలకి తెలుపు, గులాబీ, నీలం వర్ణాల్లో కాటన్ టీ షర్టులు, వాటిపై వదులైన జాకెట్ ఉంటే. షాపింగ్, స్నేహితులను కలవడానికి అనువుగా ఉంటాయి. పార్టీ అయితే కాటన్ బ్లేజర్ ఆహా అనిపిస్తుంది. లేత, ముదురు వర్ణాల్లో నాలుగైదు కాటన్ బ్లేజర్లు, అయిదారు టీ షర్టులను కొని పెట్టుకోండి. టై డై బనియన్లు మరీ ప్రత్యేకం. స్టైల్‌గా కనిపించాలంటే టాంక్ టాప్స్ రెండు మూడు ఉండాల్సిందే. వదులుగా వేసవి వేడిని తట్టుకొంటూ హాయిగా అనిపిస్తాయి. ఇవి జీన్స్ లేదా స్కర్టుల పైనా బాగుంటాయి. మెరిసి.. మెత్తగా, మృదువైన లినెన్ చీరలు రోజంతా హాయి నిస్తాయి. లేత వర్ణాల్లో కొత్త ఆకర్షణనూ తెచ్చిపెడతాయి. అందరిలో మెరిసి పోవడం మీ వంతు అవుతుంది. బాందినీ కుర్తాలూ వేసవికి సరైన ఎంపికే! ఫ్యాన్సీగా కనిపించాలనుకున్నా మృదుత్వానికీ ప్రాధాన్యమివ్వాలి. అప్పుడే సౌకర్యంగా అనిపిస్తుంది. చివరగా స్కార్ఫ్‌లకీ చోటివ్వండి. అన్ని వర్ణాలవీ తెచ్చుకుంటే ఆయా దుస్తులకు తగినట్లు ధరించొచ్చు. ❑

జీన్స్‌కు విడిగా.. ఎండాకాలంతో పూల అందాలు వచ్చేసినట్లే. ఆర్గంజా, సాదా కాటన్ లేతవర్ణాలపై పూల డిజైన్ల ప్రింట్లున్న మాక్సీ డ్రెస్సులు సాయంకాలాలకు నప్పుతాయి. ఆఫీస్‌కి కాటన్ కుర్తీలు, సల్వార్, చూడీదార్, వదులైన పలాజోలు సౌకర్యంగా ఉంటాయి. వీటికి మ్యాచింగ్‌గా పెన్సిల్ లేదా కాటన్ జీన్స్, లినెన్ ప్యాంట్లు, లెగ్గింగ్స్ సరిపోతాయి.

# అరటికాయ కోఫ్తా కర్రీ

**కావాల్సినవి :**
అరటికాయలు-నాలుగు, అల్లంవెల్లుల్లి ముద్ద-రెండు చెంచాలు, సెనగపిండి-రెండు పెద్ద చెంచాలు, కొత్తిమీర-పావు కప్పు, ఎర్ర మిరప పొడి-రెండు చెంచాలు, ఉప్పు- తగినంత, నూనె-మూడు పెద్ద చెంచాలు, బిర్యానీ ఆకు-ఒకటి, తరిగిన ఉల్లిపాయ-ఒకటి (పెద్దది), పసుపు-అర చెంచా, తరిగిన టొమాటో-ఒకటి, గరంమసాలా-అరచెంచా.

**తయారీ :**
అరటి కాయలని ముక్కలుగా కోసి కుక్కర్‌లో ఒక కూత వచ్చేవరకు ఉడకబెట్టి, చల్లారిక తర్వాత ఒక్క తీసేసి, పూర్తిగా మెదపాలి. ఈ గుజ్జులో సెనగపిండి, తరిగిన కొత్తిమీర, అల్లంవెల్లుల్లి ముద్ద, కారం, ఉప్పు కలపాలి. ఈ మిశ్రమాన్ని పది, పన్నెండు ఉండలుగా చేసుకోవాలి. కడాయిలో సరిపడా నూనెవేసి వేడయ్యాక ఉండలుగా చేసిన కోఫ్తాలను మీడియం మంట మీద బంగారు రంగు వచ్చేవరకు వేయించుకుని పక్కకు పెట్టుకోవాలి. పెద్ద చెంచా నూనె వేడి చేసి, బిర్యానీ ఆకు, తరిగిన ఉల్లిపాయ ముక్కలను వేసి రెండు నిమిషాలు వేయించుకోవాలి. ఆ తర్వాత మిగిలిన అల్లం , వెల్లుల్లి ముద్ద వేసి, వేయించాలి. మిగిలిన కారం, పసుపు, టొమాటో ముక్కలను వేసి తక్కువ మంట మీద ఉడికించాలి. రెండు కప్పుల నీళ్లు, రుచికి సరిపడా ఉప్పు వేసి నూనె పైకి తేలే వరకు గ్రేవీని మరిగించాలి. ఆ తర్వాత మంటను తగ్గించి కోఫ్తాను వేయాలి. అయిదు నిమిషాలు చిన్న మంటపై ఉడికించుకోవాలి. అందులో గరం మసాలా వేసికొత్తిమీరతో అలంకరించి వేడి వేడిగా సర్వ్ చేయాలి. ❑



## చెలి చిట్కా

దానిమ్మ తొక్కల్ని ఎండబెట్టిపొడి చేసుకోవాలి. ఈ పొడికి నాలుగు చుక్కలునిమ్మరసం కలిపి ముఖం మీద ఉన్న మచ్చలపై రాయాలి. అరగంట తరువాత చల్లని నీళ్లతో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మచ్చలు తగ్గిపోతాయి. ❑

# త్వరగా మర్చిపోతున్నారా?

కొంత మంది పిల్లలు చదువు మీద శ్రద్ధ తీసుకుంటారు. కానీ రాత్రి చదివిన పాఠాలు మరునాడు అడిగితే గుర్తు లేదని అంటారు. పరీక్షల్లో కూడా సరిగా రాయలేకపోతారు. వారికి మతిమరుపు సమస్య ఉంటుందా? రాత్రి చదివిన విషయాలను మరునాడు అడిగితే మర్చిపోయానని చెబుతున్నారు. సాధారణంగా బాగా చదివే విద్యార్థులు చదువుకున్న విషయాలను గుర్తు పెట్టుకోవడానికి వారికంటూ కొన్ని ప్రత్యేక పద్ధతులను పాటిస్తుంటారు. కొంతమంది విషయాలను బట్టీ పడితే, ఇంకొంతమంది విషయాలను కోడ్ రూపంలో గుర్తు పెట్టుకుంటారు. మరికొంతమంది అసలు విషయాన్ని అర్థం చేసుకుంటారు. కానీ, చాలామంది విద్యార్థులు వారి ప్రతిభ గురించి వారికే తెలియక ఇబ్బంది పడుతుంటారు. కాబట్టి ఈ విషయంలో తల్లిదండ్రులుగా తల్లిదండ్రులు వారికి అవగాహన కల్పించాలి. దీనికంటే ముందుగా మీ పిల్లల ప్రతిభపై మీరు ఒక అంచనాకు రావాలి. మొదటగా ఎన్నిసార్లు చదివితే తిరిగి చూడకుండా, తప్పులు లేకుండా రాయగలుగుతున్నారో తెలుసుకోవాలి. ఆ తర్వాత తను నేర్చుకున్న విషయాలను అవతలి వారికి వివరించగలుగుతున్నారో అన్న విషయాన్ని కూడా తెలుసుకోండి. ఒకవేళ కొన్ని సబ్జెక్టుల్లో మాత్రమే ఇలా మర్చిపోతుంటే వాటిపై ఆసక్తి కలగడానికి బొమ్మల రూపంలో పాఠాలు చెప్పడం వంటివి చేయాలి. అలాగే ఏ పద్ధతిలో చెబితే తను విషయాలను ఎక్కువగా గుర్తు పెట్టుకుంటుందో ఆ పద్ధతిలో పాఠాలు చెప్పే ప్రయత్నం చేయాలి. ప్రతి ఒక్కరిలో స్వీయ నమ్మకం ఎంతో అవసరం. తనపై తనకు నమ్మకం కలిగేలా చేయండి. దీనివల్ల ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది ❑



# లక్ష్మీనారాయణులు

ఆధ్యాత్మికం

పాల సముద్రాన్ని మధించినప్పుడు తొలుత పుట్టిన హాలాహాలాన్ని శివుడు తన కంఠంలో ఉంచుకొని లోకాలను రక్షించాడు. అందుకే ఆయన్ని గరలకంఠడు అంటారు. గరళం పుట్టిన తరువాత కామధేనువు కల్పవృక్షం , ఉచ్ఛైశ్రవము, ఐరావతం, కైస్తుభం, లక్ష్మీదేవి ఇలా పదకొండు ఉద్భవించాయి లక్ష్మీదేవి చక్కదనాన్ని చూసి మునులు, దేవతలు దిగ్భ్రాంతులైనారు. మునులు అదేవిని శ్రీ సూక్తంలో సుత్తించారు. విష్ణువు తప్ప తక్కిన దేవతలంతా రెప్పవాల్చకుండా లక్ష్మీదేవిని చూడసాగారు. లక్ష్మీదేవి చేతిలో పూలమాల ధరించి ఉంది. ఆమె తగిన భర్తను వరించడానికి సిద్ధంగా ఉంది. దేవతలందరూ ఆమె తననే వరించాలని ఆశ పెట్టుకున్నారు. విష్ణువు మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా ఓ మూల నిల్చొని ఉన్నాడు. లక్ష్మీదేవి ఉత్తమ గుణాలున్న వారినే వరించాలని సంకల్పించుకుంది. అక్కడ ఉన్న దేవతలకు ఏదో ఒక లోపం కనిపిస్తూనే ఉంది. కొందరిలో గొప్ప తపశ్శక్తి ఉంది. కాని కోపాన్ని నిగ్రహించే శక్తి వారిలో కనబడలేదు. కొందరిలో గొప్ప జ్ఞానం ఉంది. కాని వారు ఏదో ఒక సమస్యలో చిక్కుకొని ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. కొందరిలో గొప్ప జ్ఞానం ఉంది. కాని వారు ఏదో ఒక సమస్యలో చిక్కుకొని ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. కొందరకి భక్తి ఉన్నదే కాని కరుణ ఏకోశాన కానరాలేదు. కొందరిలో త్యాగగుణం ఉంది. కాని త్యాగం చేయడానికి వారికి స్వాతంత్ర్యం లేదు. ఇలా ఆలోచించి సమస్త గుణాలకు నిలయమై ఉన్న విష్ణువు మెడలో పూలమాల వేసి ఆయనను వరించడంతో లక్ష్మీ నారాయణులయ్యారు.




- కాయల నాగేంద్ర

# అమ్మకి.. ఆరోగ్యంగా ..

కడుపుతో ఉన్నప్పుడు సాధారణంగానే నీరసంగా అనిపిస్తుంటుంది. దీనికి తోడు ఏవేవో రుచులు తినాలనిపిస్తుంది. ఆరోగ్యకరమైనవైనా కొన్ని సహించవు. అలాగని అశ్రద్ధ వహిస్తే ఆమెకే కాదు. కడుపులోని బిడ్డకీ పోషకాలు అందవు. మరెలా.. వీటిని ప్రయత్నించేయండి.

● తాజా పండ్లు కావాల్సిన పోషకాలను అందివ్వమే కాదు.. నీరసాన్నీ తరిమేయగలవు. అరటి, యాపిల్, ఆరెంజ్.. అన్నింటినీ కొద్దికొద్దిగా సలాడ్‌లా చేసుకొని తీసుకోండి. ఒకటే తింటున్నా మన్న భావన ఉండదు. కాసత్త మిరియాలపొడి కానీ తేనె కానీ జతచేస్తే అదనపు రుచి కూడా.

● పెరుగు నుంచి పోషకాలే కాదు క్యాల్షియం, ప్రోబయాటిక్స్ అందుతాయి. ఈ సమయంలో ఏర్పడే అజీర్తికీ చక్కని మందు, బెర్రీస్, మామిడి, స్ట్రాబెర్రీ ఇలా నచ్చినవి తెచ్చేసుకొని మిక్సీ పట్టుకొని తీసుకోండి. తాజాగానూ ఉంటుంది. అనారోగ్య సమస్య ఉండదు.



● కడుపుతో ఉన్నప్పుడు ప్రతి చిన్న వాసనా ఇట్టే తెలిసిపోతుంది. సగం ఆహారంపై విరక్తికి ఇదీ కారణమే! అయిష్టం కలుగుతోన్న జాబితాలో పాలు ఉన్నాయా? క్యాల్షియం అందాలంటే పాలు తీసుకోక తప్పదు. కాబట్టి, దానిలో తేనె, వేయించిన నట్స్ పొడి, పండ్లు.. ఇలా ఏవో ఒకటి కలుపుకొని తాగి చూడండి. రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం. ● టిఫిన్, ఆహారం.. అరగడానికి సమయం పడుతుంది. చిరుధాన్యాలతో చేసిన అటుకుల్లాంటివి దొరుకుతున్నాయి. వీటిని నేరుగానో, కాస్త నూనెలేకుండా వేయించో, పాలల్లో వేసుకొనో తింటే సరి. నట్స్, సీడ్స్, డ్రై ఫ్రూట్స్‌తో చేసిన ట్రయల్ మిక్స్‌లూ దొరుకుతున్నాయి. వీటిని పాలతో కలిపి తీసుకున్నా మంచిదే.

● ఈ సమయంలో కూరగాయలు, ఆకుకూరల్ని ఎక్కువగా తీసుకోవాలి. ఏదైనా ఒక ఆకుకూర, రెండు మూడు కూరగాయలు కలిపి సూప్‌లా చేసుకొని తీసుకున్నా సరే. పొట్ట బరువనిపించదు. విటమిన్లూ అందుతాయి. అరుగుదల సమస్యా ఉండదు. ❑

# అలా బౌలింగ్‌చేస్తే కెప్టెన్సీ వదిలేస్తా

## సిఎస్కే బౌలర్లకు ధోనీ హెచ్చరిక

**చెన్నై:** సుదీర్ఘ విరామం తర్వాత సొంతగ్రౌండ్‌లో బరిలోకి దిగిన సిఎస్కే బ్యాటర్లు చెలరేగి ఆడటంతోనే విజయం సాధించింది. భారీ స్కోరుచేసినా బౌలర్లు ఆకట్టుకోలేకపోవడంతో ఎల్‌ఎస్జీపై కేవలం 12 పరుగుల తేడాతో గెలిచి హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుంది. అయితే మ్యాచ్‌లో పేసర్ల తీరుపై కెప్టెన్‌ధోనీ అసంతృప్తి వ్యక్తంచేసాడు. తరచుగా ఎక్స్‌ట్రాలు ఇస్తుండటంపై బౌలర్లకు కెప్టెన్ సీరియస్ వార్నింగ్ ఇచ్చాడు. చేపాక్ వేదికగా లక్నోతో జరిగినమ్యాచ్‌లో బౌలర్లు ఏకంగా 13 వైడ్లు, మూడు నోబాల్స్ వేసారు. ఈ మూడు నోబాల్స్‌ను తుషార్‌పాండే వేసాడు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ రెండు మ్యాచ్‌లు ఆడిన చెన్నై 17 వైడ్లు, ఏడు నోబాల్స్ వేయడం గమనార్హం. బౌలర్లు వైడ్లు, నోబాల్స్ వేయడం ధోనీకి ఆగ్రహం రప్పించింది. మ్యాచ్ అనంతరం మహీ మాట్లాడుతూ బౌలర్లు సరిగ్గా బౌలింగ్‌చేయకపోతే తాను జట్టునుంచి బయటకు వెళ్తానని హెచ్చరించాడు. ఫాస్ట్‌బౌలింగ్‌లో మెరుగవ్వాలని పరిస్థితులకు అనుగుణంగా బౌలింగ్‌చేయాలని ప్రత్యర్థి బౌలర్లు ఏంచేస్తున్నారో గమనించడం ముఖ్యం అని ధోనీ చెప్పాడు. బౌలర్లు నోబాల్స్, లేదా ఎక్స్‌ట్రాలు వేయవద్దు. లేదంటే వాళ్ల కొత్తకెప్టెన్‌కింద ఆడాల్సి ఉంటుంది. ఇది నారెండో వార్నింగ్. ఆ తర్వాత నేను వైదొలుగుతాను. మేం అన్నిపరుగులుచేయడానికి పిచ్ బాగుంటమే కారణం అని ధోనీ తెలిపాడు. స్లో ఓవర్‌రేటింగ్‌కారణంగా కెప్టెన్‌పై ఓమ్యాచ్ నిషేధం పడే అవకాశం ఉండటంతో కొత్తకెప్టెన్‌కింద ఆడాల్సి ఉంటుంది జాగ్రత్త అని మిస్టర్‌కూల్ తన బ్యాటర్లను హెచ్చరించాడు.




# వాంఖడే స్టేడియంలో ఒక సీటుకు ధోనీపేరు

**ముంబయి:** సిఎస్కే కెప్టెన్ మహేంద్రసింగ్‌దోనీకి అరుదైన గౌరవం లభిస్తోంది. ముంబయి క్రికెట్ అసోసియేషన్ టీమిండియా మాజీ క్రికెటర్ అయిన ధోనీకి ఈ అపూర్వ గౌరవం ఇస్తోంది. 12 ఏళ్లక్రితం శ్రీలంకతోజరిగిన వన్డేప్రపంచకప్ ఫైనల్ స్మారకార్థం స్టాండ్స్‌లోని ఒక సీటుకు ధోనీ పేరుపెట్టాలనినిర్ణయించింది. 91 పరుగులు నాటౌట్‌గా నిలిచిన ధోనీ సిక్సర్‌తో విన్నింగ్‌షాట్‌కొట్టి 28 ఏళ్ల నిరీక్షణకు తెరదించాడు. శ్రీలంకతో ఫైనల్‌లో దోనీ కొట్టిన విన్నింగ్ షాట్ సిక్స్ స్టేడియంలో ఒకసీటుపై పడింది. ఆ సీటుకు ఇపుడు ధోనీపేరుపెట్టాలని ఎంసిఎ నిర్ణయించినట్లు ముంబయి క్రికెట్‌సంఘం అద్యక్షుడు అమోల్‌ఖేల్ వెల్లడించారు. వాంఖడే స్టేడియంలో కొన్ని స్టాండ్స్‌కు ఇప్పటికే సచిన్ గవాస్కర్, విజయ్ మర్చంట్‌లపేర్లు ఉన్నాయి. ప్రస్తుతం క్రికెట్‌చరిత్రలోనే తొలిసారి వినూత్నంగా సీటుకు ధోనీ పేరుపెడుతున్నారు.

# వెన్నునొప్పి బ్యాటర్‌కు సర్జరీ



**ముంబయి:** భారతక్రికెటర్ శ్రేయస్ అయ్యర్ సర్జరీకి మొగ్గుచూపించాడు. గత కొంతకాలంగా వెన్నునొప్పితో బాధపడుతున్న ఈ మిడిలార్డర్ బ్యాటర్ ఐసిసి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆడాలనే తలంపుతో సర్జరీకి దూరంగా ఉండాలని భావించాడు. కానీ ఫిట్‌నెస్ సాధించేక్రమంలో నొప్పి తీవ్రత పెరగడంతో శాశ్వత పరిష్కారంగా సర్జరీచేయించుకోవాలని ఆతడు నిర్ణయించుకున్నాడు. దాంతోకనీసం మూడునెలలు ఆటకి శ్రేయస్ అయ్యర్ దూరం కానున్నాడు. ఐపిఎల్ 2023కి దూరం అయిన అయ్యర్ సర్జరీ కారణంగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌కుసైతం దూరం అవుతోంది. ఈ ఏడాదిచివరిలో భారత్ వేదికగానే వన్డేప్రపంచకప్ 2023 జరుగుతుంది. అప్పటికి పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్‌సాధించాలనేది అయ్యర్ టార్గెట్‌గా కనిపిస్తోంది. ఇంగ్లండ్ వేదికగా జూన్ 7నుంచి 11వరకూ భారత్‌ఆస్ట్రేలియా మధ్య డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే గాయంతో జస్‌ప్రీత్‌బుమ్రా యాక్సిడెంట్‌కారణంగా రిషబ్‌పంత్ డబ్ల్యుటిసికి ఫైనల్‌కు దూరం అయిన సంగతి తెలిసిందే. ఐపిఎల్ గతసీజన్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్టుకు శ్రేయస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈసారి దూరం కావడంతో కెప్టెన్సీని నితీష్‌రాణాకు అప్పగించారు. ఇప్పటికే ఒక మ్యాచ్‌లో ఆడిన కోల్‌కత్తా టీమ్ ఏడు పరుగుల తేడాతో డక్వర్త్‌లూయిస్ పద్ధతిలో పంజాబ్‌కింగ్స్ చేతిలో ఓడిపోయింది. ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో అహ్మదాబాద్ వేదికగా కోల్‌కత్తా ఆడుతుంది.



# ఐపిఎల్ కామెంటేటర్‌కు కరోనా

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో వ్యాఖ్యాతగా ఉన్న భారత మాజీ క్రికెటర్ ఆకాశ్‌చోప్రా కరోనా బారినపడ్డాడు. హిందీ కామెంట్రీ ప్యానెల్‌లో ఉన్న ఆకాశ్ తనకు కరోనా పాజిటివ్ వచ్చినట్లు మంగళవారం వెల్లడించాడు. దాంతో కొన్ని రోజులు కామెంట్రీకి దూరంగా ఉంటున్నట్లు తెలిపాడు. ఐపిఎల్ హిందీ కామెంట్రీ ప్యానెల్‌లో జహీర్‌ఖాన్, సురేష్‌రైనా, వీరేంద్ర సెహ్వాగ్, అనిల్‌కుంబ్లే, రాబిన్ ఊతప్ప, ఆర్పీసింగ్; పార్థివ్‌పటేల్ తదితర భారత మాజీ క్రికెటర్లు ఉన్నారు. వీరు ఆకాశ్‌చోప్రాతోకలిసి ఐపిఎల్ మ్యాచ్‌లకు కామెంట్రీ చెపుతున్నారు. కరోనా స్వల్ప లక్షణాలుకనిపించడంతో టెస్టులుచేయించుకోగా పాజిటివ్ వచ్చినట్లు ఆకాశ్ వెల్లడించగానే ప్యానెల్‌లోని మాజీ క్రికెటర్లలో టెన్షన్ బయల్దేరింది. నేటిమ్యాచ్ ఢిల్లీ, గుజరాత్ జట్లమధ్యజరుగుతోంది. ఈమ్యాచ్‌లో కామెంటేటర్‌గా ఆకాశ్ వ్యవహరించాలి. కానీ కొన్నిరోజులపాటు ప్యానల్‌నుంచి ఆతడు తప్పుకున్నాడు.



# ఐపిఎల్‌లో ఆర్సీబీనుంచి రజత్‌పటీదార్ ఔట్

**బెంగళూరు:** ఐపిఎల్ 2023లో ఫీల్డింగ్‌చేస్తూ మోకాలి గాయంతో న్యూజిలాండ్‌కువెళ్లిపోయిన కేన్ విలియమ్సన్ తరహాలోనే ఇపుడు ఆర్సీబీ జట్టులో స్టార్‌ప్లేయర్‌రజత్‌పటీదార్ సీజన్‌నుంచి తప్పుకుంటున్నాడు. ఆర్సీబీ ఈ సమాచారం తన అధికారిక ట్విట్టర్‌లో వెల్లడించింది. కోలుకోడానికి కనీసం మరో రెండు నెలలసమయం పడుతుందని, అందువల్ల ఐపిఎల్‌నుంచి తప్పుకున్నట్లు వెల్లడించింది. కాలిమడమ గాయం కారణంగదా రజత్‌పటీదార్ ఐపిఎల్ 2023నుంచి తప్పుకున్నాడు. ఆతడు త్వరగా కోలుకోవాలనిమేం ఆకాంక్షిస్తున్నామని, గాయం నుంచి త్వరగా కోలుకునేందుకు ఆతడికి మేం సహకరిస్తామని, పటీదార్‌స్థానంలో ఎవరిని తీసుకోవాలన్నది కోచ్‌మేనేజ్‌మెంట్ ఇంకా నిర్ణయించలేదని ఆర్సీబీ ట్వీట్‌చేసింది. గత ఏడాది ఐపిఎల్‌లో రజత్ పటీదార్‌మెరిశాడు. తనకు వచ్చిన ప్రతి అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకున్నాడు. గత ఏడాదిజరిగిన ఎలిమినేటర్‌మ్యాచ్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌పై రికార్డుస్థాయిలో సెంచరీచేసాడు. 2022 ఐపిఎల్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన పటీదార్ 333 పరుగులుచేసాడు. ఈ ఏడాది దేశవాళీ టోర్నీలోనూ పటీదార్ మంచి ట్యాలెంట్‌చూపించాడు. సూపర్‌ఫామ్‌లో ఉన్న ఆతడు గాయంతో టోర్నీకి దూరం కావడం విచారకరం. ఆర్సీబీకి ఆసీస్‌స్టార్‌పేసర్ జోష్‌హేజిల్‌వుడ్‌కూడా గాయంతో ఇబ్బందిపడుతున్నాడు. ఆతడు ఆరంభ మ్యాచ్‌లకు దూరం అయ్యాడు.



# వెయిట్‌లిఫ్టర్ సంజితా చానుపై నిషేధం

**న్యూఢిల్లీ:** భారత వెయిట్ లిఫ్టర్, కామెన్వెల్త్‌గేమ్స్ చాంపియన్ సంజితా చానుకు ఎడిఎ షాక్ ఇచ్చింది డోపింగ్ టెస్టులో విఫలం కావడంతో ఆమెపై నాలుగేళ్లపాటు నిషేధం విధిస్తూ నిర్ణయం ప్రకటించింది. భారత వెయిట్‌లిఫ్టింగ్‌సమాఖ్య అధ్యక్షుడు సహదేవ్ యాదవ్‌ధృవీకరించారు. నాడా నిర్ణయంతో సంజితాకు భారీ షాక్ తగులుతోంది. జాతీయ క్రీడల్లో వెండిపతకం గెలిచిన ఆమెనుంచి మెడల్ వెనక్కి తీసుకుంటున్నారు. గత ఏడాదినిర్వహించిన డోపింగ్ టెస్టులో సంజిత పట్టుబడిన విషయం తెలిసిందే. ఆమెనుంచి సేకరించిన శాంపిల్స్‌లో నిషేధిత అనబాలిక్‌స్టెరాయిడ్ డ్రొస్టానోలోన్ మెటాబొలైట్ ఆనవాలు లభించింది. నేషనల్‌గేమ్స్ ఈ సందర్భంగా టెస్టునిర్వహించారు. 49 కిలోల విభాగంలో పోటీపడిన సంజిత రజతం గెలిచింది. ఇపుడు ఆమెను దోషిగా తేలుస్తూ నాడా నిషేధం విధించడంతో ఆమెపతకం వదులుకుంటున్నది. అంతేకాక నాలుగేళ్లపాటునిషేధం కూడా భరించాల్సి ఉంది. గ్లాస్గో కామన్వెల్త్ క్రీడలు 2014లో 48 కిలోల విభాగంలో సంజిత స్వర్ణం గెలిచింది. 2018లో గోల్డ్‌కోస్ట్‌గేమ్స్‌లో 53 కిలోల విభాగంలో ఛాంపియన్‌గా నిలిచింది. కాగా తనపై నిషేధం నేపథ్యంలోసంజితా చాను ఇంతవరకూ స్పందించలేదు.




95 యేళ్ల వృద్ధురాలే కానీ గొప్ప అథ్లెట్.. వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఇండోర్ చాంపియన్‌షిప్స్– 2023లో గోల్డ్ మెడల్ సాధించిన ఆమెకు న్యూఢిల్లీ విమానాశ్రయంలో మంగళవారం ఘనస్వాగతం పలికిన అభిమానులు

# జిడిపి అంచనాలకు ప్రపంచబ్యాంకు కత్తెర..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: ఏప్రిల్ 1** నుంచి ప్రారంభమైన నూతన ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థికం నెమ్మదిస్తుందని ప్రపంచ బ్యాంకు తాజా అంచనాల్లో ప్రకటించింది. అధిక ద్రవ్యోల్బణం కారణంగా డిమాండ్ తరుగుదల ఇందుకు ప్రధాన కారణంగా పేర్కొంది. ఈ క్రమంలో కొత్త యేడాది భారత ఆర్థిక వ్యవస్థలో వృద్ధి 6.3 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. ఇదే క్రమంలో ప్రస్తుత ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న ద్రవ్యోల్బణం 6.6శాతం నుంచి 5.2శాతానికి తగ్గుతుందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. అలాగే కరెంట్ ఖాతా లోటు 5.2శాతంగా ఉంటుందని వెల్లడించింది. ఆర్థిక సర్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 6.5శాతం వృద్ధిని అంచనా వేయగా, ఆర్‌బిఐ మాత్రం 2024కి వృద్ధి అంచనాలను 6.4శాతానికి పరిమితం చేసింది. ఇదే క్రమంలో ప్రముఖ రేటింగ్స్ సంస్థ క్రిసిల్ ప్రపంచ స్థూ ఆర్థిక వ్యవస్థలో ఉన్న సవాళ్ల వాతావరణం కారణంగా 2024 నూతన ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 6శాతంగా ఉండవచ్చని అంచనా వేసింది. తాజా ప్రకటనకు ముందు ప్రపంచ బ్యాంకు భారత జిడిపి వృద్ధిరేటు 6.6శాతంగా ఉంటుందని అంచనా వేసింది. అయితే మారుతున్న మైక్రో మ్యాక్రో ఎకనమిక్ కారణాల దృష్ట్యా దానికి 30 బేసిస్ పాయింట్ల మేర తగ్గింది. 6.3శాతానికి పరిమితం చేసింది. పెరుగుతున్న రుణ ఖర్చులు, నెమ్మదిగా ఆదాయ వృద్ధి వంటి కారణాలు ప్రైవేట్ వినియోగ వృద్ధిపై ప్రభావం చూపుతుందని ప్రపంచ బ్యాంకు తన రిపోర్టులో పేర్కొంది. కరోనా మహమ్మారి సంబంధిత ఆర్థిక సహాయ చర్యలను ఉపసంహరించుకున్నందున ప్రభుత్వ వినియోగం నెమ్మదిగా పెరుగుతోందని అంచనా వేసింది. మొత్తానికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు భారత ఆర్థికవ్యవస్థ నెమ్మదించడాన్ని చూడవచ్చని తాజా రిపోర్టులు చెబుతున్నాయి.




# టాప్ గేర్‌లో ఆటోమొబైల్ రిటైల్ సేల్స్

**బెంగళూరు, ఏప్రిల్ 4:** ఈ యేడాది మార్చి నెలలో దేశీయ వాహన పరిశ్రమలో వాహనాల రిటైల్ అమ్మకాలు 14 శాతం పెరిగి 20లక్షల యూనిట్లకు చేరుకున్నాయని డీలర్ల సమాఖ్య ఫాడా తెలిపింది. పండుగ డిమాండ్‌తో పాటు కొత్త ఉద్గార నిబంధనల అమలు నేపథ్యంలో కొనుగోళ్లు పుంజుకున్నాయి. ఫాడా గణాంకాల ప్రకారం, టూ–వీలర్లు 12శాతం, త్రీ–వీలర్లు 69 శాతం, ప్యాసింజర్ వాహనాలు 14శాతం, వాణిజ్య వాహనాలు 10శాతం పెరిగాయి. ట్రాక్టర్ అమ్మకాలు మాత్రమే 4శాతంతో సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేసింది. సమీక్షించిన నెలలో మొత్తం రిజిస్ట్రేషన్లు 2022లో 17,92,802 వాహనాలతో పోలిస్తే గత నెల 13.89శాతం పెరిగి 20,41,847 యూనిట్లకు చేరుకున్నాయి. గత నెల ట్రాక్టర్లు మినహా అన్ని విభాగాల్లో వాహనాల అమ్మకాలు రెండంకెల స్థాయిలో పెరిగాయి. ఈ యేడాది ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు కొనసాగడం, ఎలక్ట్రానిక్ పరికరాల కొరత, కొత్త ఉద్గార నిబంధనల కారణంగా పెరిగే ధరలు పరిణామాలమధ్య అమ్మకాలు సింగిల్ డిజిట్‌కి పరిమితం అయ్యే అవకాశాలు ఉన్నాయని ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా చెప్పారు. ఈ యేడాది వాతావరణ మార్పుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో అమ్మకాలు నెమ్మదించవచ్చని ఫాడా అభిప్రాయపడింది. ఇప్పటికే మార్చిలో పడిన అకాల వర్షాలు, వడగళ్ల వాన వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వాహన విక్రయాలు ప్రతికూలప్రభావాన్ని ఎదుర్కొన్నాయని మనీష్ రాజ్ పేర్కొన్నారు.



# పెట్రో ఉత్పత్తులపై విండ్ ఫాల్ టాక్స్ రద్దు

**ముంబై, ఏప్రిల్ 4:** చమురు ఉత్పత్తి దేశాలు ఆకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయంతో ఉత్పత్తిపై విధిస్తున్న విండ్‌ఫాల్ టాక్స్‌ను తొలగించింది. దీనికి ముందు టన్నుకు రూ.3,500 చొప్పున చమురుపై పన్నును కేంద్రం వసూలు చేసింది. డీజిల్‌పై విండ్‌ఫాల్ పన్నును లీటరుకు గతంలో ఉన్న ఒక రూపాయి నుంచి 50 పైసలకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. పెట్రోలియం, ఎటిఎఫ్‌పై విండ్‌ఫాల్ పన్నును పూర్తిగా తొలగిస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. చమురు కంపెనీలు ఊహించని విధంగా భారీ లాభాలను ఆర్జించినప్పుడు విండ్‌ఫాల్ పన్నును కేంద్రప్రభుత్వం విధిస్తుంది. జులైలో కంపెనీలకు అధిక లాభాలు వస్తున్న తరుణంలో ఈ పన్నును విధించింది. బ్రెంట్ క్రూడాయిల్ ధరలను అనుకరిస్తూ జులై 2022లో ముడి చమురుపై విండ్‌ఫాల్ పన్నులు టన్నుకు 23,250రూపాయలుగా అప్పట్లో కేంద్ర ప్రభుత్వం వసూలు చేసింది. ఆ తర్వాత మార్చి 21, 2023న దానిని టన్నుకు రూ.3,500కి తగ్గించింది. అయితే తాజాగా ఒపెక్ దేశాల కూటమి ఉత్పత్తిని తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో సోమవారం చమురు ధర దాదాపు 6శాతం పెరిగి బ్యారెల్‌కు 84.58 డాలర్లకు చేరుకుంది. గత సంవత్సరం రెండవ అర్థభాగంలో భారత్ బ్యారెల్ చమురును 73.74 డాలర్ల శ్రేణిలో కొనుగోలు చేసింది. ప్రస్తుతం నిపుణుల అంచనా ప్రకారం రానున్న కాలంలో చమురు బ్యారెల్ ధర 100 డాలర్లకు చేరుకుంటుందని తెలుస్తోంది. ఇప్పటికే ద్రవ్యోల్బణం మొండిగా కొనసాగుతున్న తరుణంలో పెరుగుతున్న చమురు ధరలు పరిస్థితులను మరింత క్లిష్టతరంగా మారతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# ఆపిల్ దారిలోనే వాల్‌మార్ట్

**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** ప్రపంచంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన యుఎస్ సంస్థలు ఒకదాని తర్వాత మరొకటి ఉద్యోగుల తొలగింపులను ప్రకటిస్తున్నాయి. నెలలు గడిచేకొద్దీ ఈ లిస్టులో కొత్త వారి పేర్లు వచ్చి చేరుతున్నాయి కానీ పరిస్థితుల్లో మాత్రం ఎలాంటి మార్పులు రావడం లేదు. ఈ క్రమంలో మాంద్యం ముప్పు మధ్య ఆపిల్, వాల్‌మార్ట్ తాజా తొలగింపులపై కీలక ప్రకటన చేశాయి. అమెరికాకు చెందిన ఇ–కామర్స్ దిగ్గజం వాల్‌మార్ట్ తమ కేంద్రాలలో పనిచేస్తున్న 2వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించాలని ప్లాన్ చేస్తోంది. ఆన్‌లైన్ కస్టమర్ల అవసరాలకు మెరుగైన సేవలందించేందుకు కంపెనీ తన కార్యకలాపాలను సర్దుబాటు చేయాలని యోచిస్తోందని పేర్కొంది. టెక్సాస్‌లోని ఫోర్ట్ వర్త్‌లో వెయ్యి మంది ఉద్యోగులను, పెన్సిల్వేనియాలో 600 మందిని, ఫ్లోరిడాలో 400 మందిని, న్యూజెర్సీలో దాదాపు 200 మంది ఉద్యోగులను వాల్‌మార్ట్ తొలగించనున్నట్లు తెలుస్తోంది. కంపెనీ గత నెల రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ త్వరలో పెద్ద తొలగింపులను చూడబోతున్నట్లు వెల్లడించింది. అయితే తొలగింపుల వల్ల ప్రభావితమైన ఉద్యోగులకు సంస్థలో ఇతర పాత్రలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని కంపెనీ నొక్కి చెప్పింది. జనవరితో ముగిసిన నాలుగో త్రైమాసికంలో కంపెనీ అంతర్జాతీయ వ్యాపార నిర్వహణ ఆదాయం ఏకంగా 72శాతం తగ్గి 300 మిలియన్ డాలర్లకు పడిపోవడంతో కంపెనీ దిద్దుబాటు చర్యలను ప్రారంభించింది. గ్లోబల్ అనిశ్చిత పరిస్థితుల కారణంగా ఐఫోన్ తయారీదారు ఆపిల్ కూడా తన వర్క్‌ఫోర్స్‌ను తగ్గించుకోవడానికి సన్నాహాలు ప్రారంభించింది. కంపెనీ తన కార్పొరేట్ రిటైల్ టీమ్‌లలోని కొన్ని స్థానాల నుంచి ఉద్యోగులను తొలగించబోతున్నట్లు తాజాగా వెల్లడైంది. అయితే వాస్తవంగా కంపెనీలో ఎంత మంది ఉద్యోగులను తొలగించారనే వివరాలు స్పష్టంగా వెల్లడికాలేదు. ఆపిల్ తాజా చర్యలను తొలగింపుల కంటే క్రమబద్ధీకరించే ప్రయత్నంగా చూస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా స్టోర్ల నిర్వహణను మెరుగుపరచడానికి రూపొందించబడ్డాయని కంపెనీ చెబుతోంది.




## వాణిజ్యం

# ఐపిఒకు మ్యాన్‌కైండ్ ఫార్మా!

**ముంబై, ఏప్రిల్ 4:** అమ్మకాలపరంగా దేశంలో నాలుగవ అతిపెద్ద ఔషధ సంస్థ. 2022 ఆర్థిక సంవత్సరానికి అమ్మకాల పరిమాణంలో రెండవ అతిపెద్దదిగా రికార్డు సృష్టించింది. తాజాగా కంపెనీ ఈ నెలలో తన ఐపిఒను మార్కెట్లోకి తీసుకొస్తోందని సమాచారం ఉన్నట్లు కూడా తెలిపింది. ఈ క్రమంలో కంపెనీ దాదాపు రూ.4,200 కోట్ల నుంచి రూ.4,700 కోట్లను ఐపిఒ ద్వారా సమీకరించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ ప్లాన్ ఆచరణలోకి వచ్చినట్లయితే 2020లో గ్లాండ్ ఫార్మా చేపట్టిన రూ.6,480 కోట్ల ఐపిఒ తర్వాత ఈ విభాగంలో అతిపెద్దదిగా నిలవనుంది. ఢిల్లీకి చెందిన ఫార్మా మేజర్ గతంలో సెప్టెంబర్ 2022లో సెబీకి తన ఐపిఒకు సంబంధించిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ పేపర్లను దాఖలు చేసింది. ప్రస్తుతం మ్యాన్‌కైండ్ ఫార్మా ప్రైవేట్ ఈక్విటీ సంస్థ క్రిస్ కేపిటల్, కేపిటల్ ఇంటర్నేషనల్ మద్దతుతో కొనసాగుతోంది. కంపెనీకి చెందిన మ్యాన్‌ఫోర్స్ కండోమ్‌లు, ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్ ప్రీగా న్యూస్ ఎమర్జెన్సీ కాంట్రాసెప్టివ్ బ్రాండ్ అన్‌వాంటెడ్–72 మార్కెట్లో చాలా పాపులర్ అయ్యాయి. పైగా మ్యాన్‌ఫోర్స్ అత్యధికంగా అమ్ముడైన కండోమ్ బ్రాండ్‌గా నిలిచింది. ప్రస్తుతం కంపెనీ వేగంగా వృద్ధి చెందుతోంది. అయితే ఐపిఒ వార్తలపై ఇప్పటి వరకు కంపెనీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మ్యాన్‌కైండ్ ఫార్మాను రమేష్ జునేజా స్థాపించారు. సంస్థ 1995లో ఫుల్లీ ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ కంపెనీగా అవతరించింది. కంపెనీ దీర్ఘకాలిక, తీవ్రమైన చికిత్సా రంగాల్లో మెడికల్ ఫార్ములేషన్లను అభివృద్ధి, తయారీ, మార్కెటింగ్ చేయడంలో వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఇదే క్రమంలో కన్స్యూమర్ హెల్త్‌కేర్ ఉత్పత్తులను కూడా మార్కెట్లోకి తీసుకొచ్చింది. 2022 ఆర్థిక సంవత్సరం లెక్కల ప్రకారం కంపెనీ మొత్తం ఆదాయంలో దాదాపు 97.60 శాతం దేశీయ మార్కెట్ల నుంచి వస్తోంది.




# మహావీర్ జయంతికి మార్కెట్లు క్లోజ్

**ముంబై, ఏప్రిల్ 4:** ఏప్రిల్ 4న దేశీయ స్టాక్ మార్కెట్లకు మహావీర్ జయంతి సందర్భంగా సెలవు ప్రకటించడం జరిగింది. ఈ క్రమంలో బాంబే స్టాక్ ఎక్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్‌లు మూతపడ్డాయి. అయితే దేశంలోని ప్రముఖ కమోడిటీ ఎక్ఛేంజ్ ఎంసిఎక్స్ కూడా మొదటి ట్రేడ్ సెషన్ కోసం మూసివేయబడింది. కానీ సాయంత్రం 5 గంటలకు రెండవ సెషన్ కోసం తెరవబడింది. వారాంతపు సెలవును పరిగణలోకి తీసుకుంటే 2023 సంవత్సరంలో దేశీయ స్టాక్ మార్కెట్లు 12 రోజుల పాటు సెలవులను కలిగి ఉన్నాయి. ఈ క్రమంలో ఏప్రిల్ నెలలోని సెలవులను గమనించినట్లయితే బిఎస్ఇ వెబ్‌సైట్ ప్రకారం ఏప్రిల్ 4న మహావీర్ జయంతి, ఏప్రిల్ 7న గుడ్‌ఫ్రైడే, ఏప్రిల్ 14న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రేడింగ్ నిలిపివేయబడుతుంది. ఇవి కాకుండా వారాంతపు సెలవుల్లో కూడా మార్కెట్లు అందుబాటులో ఉండవని ఇన్వెస్టర్లు గమనించాలి. ఈ వారం స్టాక్ మార్కెట్లు చాలా ఓలటాలిటీని ఎదుర్కొ నున్నాయి. సోమవారం మార్కెట్లు ప్రారంభానికి ముందుగానే ఒపెక్ దేశాలు తమ క్రూడాయిల్ ఉత్పత్తిని తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో ఆ ఒత్తిడి కనిపించింది. ఇప్పటికే ఉన్న ద్రవ్యోల్బణం ఒత్తిళ్లు, వడ్డీరేట్ల పెంపు వల్ల కొనసాగుతున్న ఆందోళనలకు ఈ నిర్ణం ఆజ్యం పోసింది. దీనికి తోడు రిజర్వ్ బ్యాంకు ఎంపిసి సమావేశాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వడ్డీరేట్ల పెంపు ప్రకటర ఉంటుందా? లే ఈసారికి రేట్ల పెంపును సభ్యులు వాయిదా వేస్తారా అనే ప్రకటన కోసం మార్కెట్లు ఎదురుచూస్తున్నాయి. ఈ క్రమంలో ఇన్వెస్టర్లకు ఈ వారం పెట్టుబడులు ప్రయాణం కొంత ఆందోళనకరంగానే ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.